




# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com








సంపుటి : 19 | సంచిక : 52 వెల : 4 మంగళవారం 04 ఫిబ్రవరి 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12


# నేడు అసెంబ్లీ ప్రత్యేక సమావేశం

## ఎస్సీవర్గీకరణ, బిసి రిజర్వేషన్లపై చర్చ

**ఉదయం కేబినెట్ భేటీలో బిసి నివేదికకు ఆమోదం**

**హైదరాబాద్,ఫిబ్రవరి 3:**ఎస్సీ వర్గీకరణ, బిసి కులగణపై మంగళవారం జరిగే అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు. ఇందుకోసం మంగళవారం అసెంబ్లీ ఒకరోజు సమావేశం కాబోతున్నది. సుప్రీం తీర్పునకు అనుగుణంగా చర్చించి ఎస్సీ వర్గీకరణపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ ప్రత్యేక సమావేశానికి రావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విపక్ష నేత కెసిఆర్‌కు సూచించారు. ఆయన వస్తారా లేదా అన్నది అనుమానంగానే ఉంది. ఇకపోతే బిసి కమిషన్ నివేదికను ఉదయం జరిగే కేబినేట్ సమావేశంలో చర్చించి ఆమోదిస్తారు. అనంతరం అసెంబ్లీలో చర్చకు పెడతారని అంటున్నారు. ఎస్సీ వర్గీకరణపై క్యాబినెట్ సబ్ కమిటీ ఛైర్మన్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో సమావేశం జరిగింది. క్యాబినెట్ సబ్ కమిటీకి, ఏకసభ్య కమిషన్



విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అఖ్తర్ మధ్య కీలక భేటీ కొనసాగింది. ఈ మీటింగ్ లో ఉత్తమ్ కుమార్ తో పాటు కమిటీ వైస్ ఛైర్మన్ దామోదర్ రాజనర్సింహ, మంత్రి పొన్నం ప్రభాకర్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్యాబినెట్ సబ్ కమిటీకి ఎస్సీ వర్గీకరణ నివేదికను ఏక సభ్య కమిషన్ అందజేసింది. ఆగస్టు 1వ తేదీ, 2024న సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది.అయితే, తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అమలు చేసేందుకు అధ్యయనం కోసం రాష్ట్ర సర్కార్ 2024 అక్టోబర్ 11న హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అఖ్తర్‌ను ఏకసభ్య కమిషన్‌గా నియమించింది. రెండు నెలల్లో అధ్యయనం చేసి తుది నివేదికను కేబినెట్ సబ్ కమిటీకి ఇవ్వాలని సూచించింది. దీంతో అధ్యయనం పూర్తి చేసిన కమిషన్ ఈరోజు సబ్ కమిటీకి రిపోర్టును అందజేసింది. కేబినెట్ సబ్ కమిటీ తిరిగి మరోసారి సమావేశం అయ్యింది. సచివాలయంలో చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన భేటీలో మళ్లీ సమావేశం అయ్యారు. కాగా, మంగళవారం జరిగే ప్రత్యేక అసెంబ్లీ సమావేశంలో తెలంగాణ సర్కార్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో అనేది వేచి చూడాల్సిందే. ఈ సమావేశాల్లోనే బిసి రిజర్వేషన్లు, కులగణనపై సుదీర్ఘ చర్చ జరుపబోతున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

# ప్రతి ఒక్కరికీ అందుబాటులో విద్య

## మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



**సిద్దిపేట,ఫిబ్రవరి3:** తెలంగాణలో విద్యా వ్యవస్థపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయంయ తీసుకుంది. ప్రభుత్వ పక్షాన విద్యవ్యవస్థను మెరుగుప రచడానికి ప్రతి ఒక్కరికీ విద్యా అందటానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆదర్శ ఇంది రమ్మ పాఠశాలలు, నూతన నియామకాలు మౌలిక సదుపాయాలు అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. వసంత పంచమినీ పురస్కరించుకొని సోమవారం వర్గల్ మండల కేంద్రంలోనీ శ్రీ విద్య సరస్వతి అమ్మవారిని మంత్రి పొన్నం ప్రభాకర్, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... తెలంగాణలో ప్రతి ఒక్క బిడ్డ ఉన్నత విద్యావంతుడై తెలంగాణ అభివృద్ధితో పాటుగా దేశంలో కూడా అన్ని రంగాల్లో ముందు ఉండాలని అమ్మవారి కటాక్షం ఉండాలని కోరుకున్నానని చెప్పారు. తల్లిదండ్రులు మీరు ఒక పూట శ్రమపడ్డ పిల్లలను చదివించడానికి శ్రద్ధ వహించాలని అన్నారు. ఏ ఆస్తి అన్న ఎప్పుడైనా పోవచ్చు కాని విద్యాకు సంభందించిన ఆస్తి ఎప్పుడు పోదని చెప్పుకొచ్చారు. తెలంగాణలో అటు బాసర ఇటు వర్గల్ సరస్వతి అమ్మవారి ఆలయాలు మన ప్రాంతంలో ఉన్నాయని చెప్పారు. ప్రభుత్వం తరఫున దేవాలయాల అభివృద్ధికి కానీ దేవాలయాలకు సంబంధించిన విద్యాలయాలకు అభివృద్ధికి సంభందించిన విషయంలో అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

# 30 ఏళ్లుగా శాంతియుత ఉద్యమం చేశాం

## ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ



**హైదరాబాద్,ఫిబ్రవరి 3:** తమ ఉద్యమంలో గత 30 ఏళ్లలో ఎన్నో ఆందో ళనలు, సభలు నిర్వహించామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. ఎక్కడా అవాం ఛనీయ ఘటనలకు చోటివ్వకుండా తమ ఉద్యమం సాగిందన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడి యా సమావేశంలో ఆయన మాట్లా డారు. చెప్పుల తయారీ, డప్పు వాయిద్యం తమకు వారసత్వంగా వచ్చాయన్నారు. తమ మూలాలు కాపాడుకునేందుకు త్వరలో సాంస్కృతిక కార్యక్రమం చేపడతామని చెప్పారు. 'ఎమ్మార్పీఎస్ ఉద్యమం 1994లో మొదలుపెట్టాం. 1996 మార్చిలో మొట్టమొదటి బహిరంగసభ నిర్వహించాం. ఉద్యమ విస్తరణ కోసం మొదటి రెండేళ్లు పనిచేశాం. వర్గీకరణ కోసం హైదరాబాద్‌లో ఎన్నో ఆందోళనలు, సభలు నిర్వహించాం.లక్షలమందిని సమీకరించినా ఎప్పుడూ సమస్య రాలేదు. ఎమ్మార్పీఎస్ ఎప్పుడూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించలేదు. అలా చేస్తే ఇన్నేళ్లు ఉద్యమం నిలబడేది కాదు. అస్తిత్వం కోసమే మా సాంస్కృతిక ప్రదర్శన. దీనికి అనుమతిస్తే శాంతిభద్రతల సమస్య వస్తుందనడం అన్యాయం. ఆరు అంశాలు చూపుతూ అనుమతి నిరాకరిస్తూ నోటీసులు ఇచ్చారు. దానికి వివరణ ఇస్తూ మరో వినతిపత్రం ఇస్తాం. గాంధేయ మార్గంలోనే ప్రయాణం కొనసాగిస్తాం. లక్ష డప్పులు, వేయి గొంతుకల కార్యక్రమానికి సీఎం అనుమతి ఇవ్వాలి. ఫిబ్రవరి 7న కార్యక్రమం అనుమతికి మరోసారి వినతిపత్రం ఇస్తాం.

### రాష్ట్రపతి ముర్ముపై అనుచిత వ్యాఖ్యలు

### సోనియాకు సభాహక్కుల

# ఉల్లంఘన నోటీసు



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 3:** కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీపై భాజ పా ఎంపీలు సభా హక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చారు. పార్లమెంటు బడ్జెట్ సమా వేశాల ప్రారంభోపన్యాసం సంద ర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేసిన ప్రసంగాన్ని ఉద్దేశిస్తూ అభ్యంతరకర పదాలు వాడారని ఆరోపించారు. సోనియా చేసిన వ్యాఖ్యలు రాష్ట్రపతి గౌరవానికి భంగం వాటిల్లేవేనని అందులో పేర్కొన్నారు.'సోనియా గాంధీ వాడిన పదాలు రాష్ట్రపతి స్థాయి, గౌరవాన్ని కించపరిచే విధంగా ఉన్నాయి.

# కృత్రిమ మేధలో రాణించేలా ఎఐ వర్సిటీ

## ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

**హైదరాబాద్,ఫిబ్రవరి 3:** తెలంగాణ యువతను 'కృత్రిమ మేధ'లో నిపుణులుగా తీర్దిదిద్దాలనే సంకల్పంతో ఏఐ సిటీలో ఏఐ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయిం చినట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. 200 ఎకరాల్లో అత్య ంత ప్రతిష్ఠాత్మకంగా ఏఐ సిటీని నిర్మించ బోతు న్నట్లు వెల్లడించారు. రాబోయే రోజుల్లో ఏఐ అంటే తెలంగాణ.. హైదరాబాద్ గుర్తుకు వచ్చేలా దాన్ని తీర్చి దిద్దుతా మన్నారు. ఈ వర్సిటీ నిర్వహణలో సంబంధిత పరిశ్రమలు, నిపుణులను భాగస్వామ్యం చేస్తామ న్నారు. ఎమ ర్జింగ్ టెక్నాలజీస్‌లో పెట్టుబడులు పెట్టాలనుకునే పారిశ్రావి ుకవేత్తలను ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా ప్రోత్సహి స్తామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక సేవలు అందిస్తోన్న డిపాజిటరీ ట్రస్ట్, క్లియరింగ్



కార్పొరేషన్(డీటీసీసీ) నూతన కార్యాలయాన్ని శ్రీధర్‌బాబు ప్రారంభించారు. డీటీసీసీ.. భారత్‌లో తన రెండో కార్యాలయాన్ని హైదరాబా ద్‌లో ప్రారంభించినందుకు శ్రీధర్ బాబు సంతోషం వ్యక్తం చేశారు. ఇక్కడ సుమారు 500 మందికి కొత్తగా ఉద్యోగావకాశాలు రానున్నాయని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో 2వేల మందికి ఉద్యోగాలు లభించనున్నాయని చెప్పారు. వీటిలో అధిక శాతం తెలంగాణ యువతకు ఇవ్వాలని కోరగా అందుకు యాజమాన్యం అంగీకరించినట్లు శ్రీధర్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. 'యువత వినూ త్నంగా ఆలోచించాలి. నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలి. ఆ దిశగా కృషి చేసే వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది. హైదరాబాద్ అనగానే అందరికీ కేవలం సాఫ్ట్‌వేర్ కంపెనీలే గుర్తుకొస్తాయి. కానీ.. ఇక్కడ అన్ని రంగాలకు చెందిన కంపెనీ లున్నాయి. 100 నుంచి 120 కంపెనీలు హైదరాబాద్ నుంచే ప్రపంచ వ్యా ప్తంగా ఆర్థిక సేవలందిస్తున్నాయి. అన్ని రకాల పరిశ్రమలను స్థాపించేందుకు అనువైన వాతావరణం తెలంగాణలో ఉంది.

# బిజెపి జిల్లాల అధ్యక్షుల నియామకం

## ఏడుగురు రెడ్డీలకు చాన్స్

**15 మంది బీసీలకు అవకాశం**

**వైశ్యులు ఇద్దరు, కమ్మ ఒకరు**

**ఎస్సీలు ఇద్దరు, ఎస్టీలు నిల్**

**ఒకే ఒక్క మహిళకు దక్కిన చాన్స్**



**హైదరాబాద్,ఫిబ్రవరి 3:** బీజేపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు వేగంగా అడుగులు పడుతున్నాయి. ఇందులో భాగంగా 27 జిల్లాల అధ్యక్షుల ఎంపిక పూర్తయింది. మిగతా ఆరు జిల్లాల అధ్యక్షుల ఎన్నిక త్వరలోనే జరగనుంది. ఈ జిల్లాల్లో పోటీ తీవ్రంగా ఉండటంతో పెండింగ్ లో పెట్టినట్టు సమాచారం. 27 జిల్లాలకు గాను రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు ఏడుగురు ఉన్నారు. అలాగే వైశ్యులు ఇద్దరు, కమ్మ సామాజిక వర్గానికి చెందిన ఒకరు ఉన్నారు. మొత్తంగా 10 మంది ఓసీలకు జిల్లా అధ్యక్ష పదవులు దక్కాయి. 15 మంది బీసీలకు ఈ సారి అవకాశం లభించింది. వీరిలో మున్నూరు కాపులు ఆరుగురు, గౌడ కులస్తులు నలుగురు, ఇతర బీసీలు ఐదుగురు ఉన్నారు. ఇద్దరు ఎస్సీలకు బీజేపీ డిస్టిక్ట్ ప్రెసిడెంట్ పోస్టులు ఎస్టీలకు అవకాశం.

# దూకుడు పెంచిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్

## పనామా కాలువను స్వాధీనంచేసుకుంటామని ప్రకటన

**కీలక పరిణామాలు ఉంటాయిన హెచ్చరికలు**



**వాషింగ్టన్,ఫిబ్రవరి3:** బాధ్యతలు చేపట్టకముందు నుంచే పొరుగుదేశాలపై హెచ్చరికలతో కయ్యానికి కాలు దువ్విన అమెరికా నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఇప్పుడు అన్నంత పనీ చేసేలాగే కన్పిస్తున్నారు. ఇప్పటికే కెనడా, మెక్సికో, చైనాలపై సుంకాలతో విరుచుకుపడిన ఆయన.. తాజాగా 'పనామా కాలువ'పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కాలువను తిరిగి స్వాధీనం చేసుకుంటామని ఎప్పటినుంచో హెచ్చరిస్తున్న ట్రంప్ త్వరలోనే ఇందుకు సంబంధించి కీలక పరిణామాలు ఉంటాయన్నారు. బలవంతపు చర్యలు ఉండొచ్చనే సంకేతాలివ్వడం గమనార్హం. 'పనామా కాలువను చైనా పరోక్షంగా నిర్వహిస్తోంది. మేం దాన్ని చైనాకు ఇవ్వలేదు. కానీ, ఒప్పందాన్ని పనామా ఉల్లంఘిస్తోంది. అందుకే కాలువను తిరిగి తీసుకోవాలనుకుంటున్నాం. లేదా త్వరలోనే దీనికి సంబంధించి శక్తిమంతమైన చర్య ఉండబోతోంది' అని ట్రంప్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. అయితే, దీనికి బలగాల అవసరం ఉండకపోవచ్చని అన్నారు. ఇదిలాఉండగా.. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో ఆదివారం పనామా అధ్యక్షుడు జోస్‌రౌల్ ములినోతో భేటీ అయిన సంగతి తెలిసిందే. 'పనామా కాలువ విషయంలో చైనా జోక్యాన్ని, నియంత్రణను అడ్డుకోవాలి. లేదంటే వాషింగ్టన్ తగిన చర్యలు తీసుకుంటుంది' అని ములినోతో అగ్రరాజ్య విదేశాంగ మంత్రి గట్టిగా చెప్పారు. ఈ భేటీ అనంతరం పనామా అధ్యక్షుడు మాట్లాడుతూ.. 'అమెరికా దురాక్రమణకు మేం భయపడబోం' అని తెలిపారు. చర్చలు జరిపేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు.

# మధ్య తరగతి ప్రజల డ్రీమ్ బడ్జెట్

## పేదలు, మధ్యతరగతితో పాటు ఉద్యోగులకు మేలు

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వివరణ**


**న్యూఢిల్లీ,ఫిబ్రవరి2:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్.. మధ్య తరగతి ప్రజల డ్రీమ్ బడ్జెట్ అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర బడ్జెట్ ద్వారా తెలంగాణకు జరిగే లబ్ధిని వివరించారు. 'ఈ బడ్జెట్ ఎంతో ప్రత్యేకమైంది. పేదరిక నిర్మూలన, మౌలిక వసతుల కల్పనకు కేంద్రం ప్రాధాన్యం ఇచ్చింది. పేదలు, మధ్యతరగతి ప్రజలు, ఉద్యోగులకు ఎంతో మేలు చేసేదిగా ఉంది. రూ.12లక్షల వరకు ఆదాయపన్ను మినహాయింపు ఇచ్చి.. మోదీ సర్కార్ ఎంతో



గొప్ప నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం ఆదాయం కోల్పోతున్నప్పటికీ ప్రజల శ్రేయస్సు కోసం ఈ నిర్ణయం తీసుకున్నారు. వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా వేసిన మొదటి అడుగు ఇది. కొవిడ్, ఆ తర్వాత యుద్ధాల కారణంగా చాలా దేశాల్లో ఆర్థిక వ్యవస్థలు ఒడిదొడుకులు ఎదుర్కొంటున్నాయి. తెలంగాణకు ఎమిచ్చారని డిబేట్‌లలో కొందరు అంటున్నారు. కేంద్రం అమలు చేసే అన్ని పథకాల్లో తెలంగాణ కూడా భాగస్వామిగా ఉంటుంది. వచ్చే ఐదేళ్లలో ఎంఎస్ఎంఈలకు బడ్జెట్లో రూ.1.50లక్షల కోట్లు కేటాయించారు. ఇందులో తెలంగాణకు కూడా లబ్ధి చేకూరుతుంది. రాష్ట్రంలో 10లక్షలకు పైగా ఎంఎస్ఎం ఈలు ఉన్నాయి. దేశ వ్యాప్తంగా 27 రంగాల్లో స్టార్టప్ కంపెనీలు ఉన్నాయి. వీటి కోసం రూ.10వేల కోట్లతో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. దీని ద్వారా తెలంగాణలో ఉన్న స్టార్టప్ కంపెనీలకు లబ్ధి చేకూరుతుంది. 50 ఏళ్ల వరకు వడ్డీ రహిత రుణాలతో తెలంగాణకు కూడా లబ్ధి కలుగుతుంది.

### డిప్యూటి సిఎం భట్టితో బిసి

# కమిషన్ సభ్యుల భేటీ



**హైదరాబాద్,ఫిబ్రవరి3:** డిప్యూటీ సిఎం, ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టి విక్ర మార్కతో బీసీ కమిషన్ సమావేశం అయ్యి ంది. ఉమ్మ డి జిల్లాల పలు కు లాల పేరు మార్పు అభ్యంతరాలు తదితర అంశాలపై చర్చించారు. రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్ , బీసీ కమిషన్ సభ్యులు మహాత్మా జ్యోతి భాపూలే ప్రజా భవన్ లో మల్లు భట్టి విక్ర మార్క తో భేటీ అయ్యారు. ఇప్పటికే బీసీ కమిషన్ 10 ఉమ్మడి జిల్లాల పర్యటన తరువాత వచ్చిన విజ్ఞప్తుల మేరకు కొన్ని కులాల పేర్ల మార్పులు, అభ్యంతరాలు స్వీకరించిన వచ్చిన అన్ని అంశాలను వివరించారు.

# సుంకాలపై కొరడా ఝుళిపిస్తున్న ట్రంప్

## ట్రంప్ చర్యలతో వచ్చే నష్టమేమీ లేదు

**ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ భరోసా**



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి3:** సుంకాలపై అమెనికా అధ్యక్షుడు ట్రంప్ కొరడా ఝుళిపి స్తున్నారు. ట్రంప్ చర్యలతో వచ్చే నష్టమేమీ లేదని, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ భరో సాగా ఉన్నారు. ముందునుంచి హెచ్చరి స్తున్నట్టుగానే.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మెక్సికో, కెనడా, చైనా పైనా సుంకాల కొరడా ఝుళిపించారు. అలాగే ఇప్పటికే పలుమార్లు భారత్‌ను టారిఫ్ కింగ్ అని విమర్శించిన సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో భారత్ ఆందోళన చెందుతుందా..? అని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ కు ప్రశ్న ఎదురైంది. దీనికి ఆమె బదులిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. 'దీనిపై ఎలాంటి ఆందోళన చెందడం లేదు. భారత్ తయారీ కేంద్రంగా ఉండాలని మేం కోరుకుంటున్నాం. మా సేవల రంగంలో బలంగా ఉన్నాం. సాఫ్ట్‌వేర్, ఏఐ, స్టెమ్ ఆధారిత పరిశోధనల పరంగా భారత్ స్వదేశీ సామర్థ్యం కలిగిఉంది. మన బలాలేంటో మనకు తెలుసు. సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యం ఉంది. భారత్‌లో అందుబాటులో లేని కొన్ని ఉత్పత్తులను మనం దిగుమతి చేసుకోవాలి. అలాంటి వాటిపై అధిక సుంకం విధించి, భారత్‌లోకి రాకుండా ఆపడం వల్ల ఏ ప్రయోజనం లేదు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ప్రతిభ వున్న క్రీడాకారులను ప్రోత్సహిస్తాము

## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా





**వరంగల్ :** క్రీడల్లో ప్రతిభ కనబరిచిన పోలీస్ క్రీడాకారులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తామని వరంగల్ పోలీస్ కమిషనర్ పోలీస్ క్రీడాకారులకు సూచించారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో రెండు రోజుల క్రితం ముగిసిన రాష్ట్ర స్థాయి పోలీస్ స్పోర్ట్స్ అండ్ మీట్‌లో ప్రతిభ కనబరిచి పతకాలను సాధించిన పోలీస్ క్రీడాకారులను వరంగల్ పోలీస్ కమిషనర్ సోమవారం అభినందించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఏర్పాటు చేసిన అభినందన సభకు వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరయి పతకాలను సాధించిన పోలీస్ క్రీడాకారులను పోలీస్ వ్యక్తిగతంగా కలిసి వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్యేశిస్తూ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ముందుగా రాష్ట్ర స్థాయిలో చక్కటి ప్రతిభ కనబరిచినందుకు ముందుగా క్రీడాకారులకు అభినందనలు తెలుపుతూ పూర్తి స్థాయిలో క్రీడలకు సమయాన్ని కేటాయించే పోలీస్ అధికారులకు పూర్తి స్థాయి సహాయ సహకారాలను అందజేయడం జరుగుతుందని. ముఖ్యంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారిపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని. రాబోవు జాతీయ స్థాయిలో ఇదే రీతిలో ప్రతిభ కబరుస్తారని సిపి ఆశభావాన్ని వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమములో అదనపు డిసిపి రవి, ఏసిపిలు నాగయ్య,పార్థసారధి, సురేంద్ర, మధుసూధన్,అనంతయ్య, ఆర్. చంద్రశేఖర్,శ్రీనివాస్,శ్రీధర్ పాల్గోన్నారు.

## డిజిటల్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ (డీట్) వెబ్‌సైట్‌లో నమోదు చేసుకునేలా కృషి



**వరంగల్, 3 ఫిబ్రవరి 2025.** జిల్లాలోని నిరుద్యోగులు, ప్రస్తుతం చదువుతున్న ఐటీఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ప్రొఫెషనల్ విద్యార్థులకు డిజిటల్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ (డీట్) వెబ్‌సైట్‌లో నమోదు చేసుకునేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టరేట్ విసి సమావేశ మందిరంలో సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధ్యక్షతన డిట్ పై జిల్లా స్థాయి కమిటీ సమన్వయ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిజిటల్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ (డీట్) వెబ్‌సైట్‌లో ప్రస్తుతం చదువుతున్న ఐటీఐ పాలిటెక్నిక్, డిగ్రీ విద్యార్థులకు కావలసిన ఇంటర్న్షిప్, డిగ్రీ పూర్తయిన విద్యార్థులకు కావలసిన అప్పరేంటిషిప్ ల సమాచారంతో పాటు యువతకు ప్రైవేటు రంగంలో నిరంతర ఉద్యోగ కల్పనకు తోడ్పడుతుందని అన్నారు. నిరుద్యోగులకు, కంపెనీలకు మధ్య వారధిలా ఉండేలా డిజిటల్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ (డీట్) వెబ్‌సైట్‌ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని అన్నారు. కంపెనీల్లోని ఉద్యోగ అవకాశాలు, అప్రెంటీస్‌షిప్, ఇంటర్న్‌షిప్‌ల వివరాలు దీనిలో అందుబాటులో ఉంటాయని,మనుఫ్యాక్చరింగ్, ఐటి, ఫార్మా, అగ్రికల్చర్, మొదలగు రంగాలకు సంబంధించిన ప్రైవేట్ సంస్థల యజమానులు (ఉద్యోగదారులు) నమోదు చేసుకుని నిరుద్యోగులు, డిగ్రీ చివరి ఏడాది చదువుతున్న వారు ఈ పోర్టల్‌లో పేర్లు నమోదు చేసుకుంటే, కంపెనీలే నేరుగా ఎంపిక చేస్తాయని, ఇందులో నమోదైన అభ్యర్థులకు కంపెనీలు తమ అవసరాలకు తగ్గట్టుగా ఉపాధి అవకాశాలు కల్పిస్తాయని అన్నారు. అభ్యర్థులకు కంపెనీలే నేరుగా మెసేజ్‌లు, ఈ-మెయిల్స్ పంపడంతోపాటు కాల్‌చేసి పిలుస్తాయి. ఇందులో తమ ప్రమేయం ఏమీ ఉండదని కంపెనీలే డైరెక్ట్‌గా అభ్యర్థులతో మాట్లాడతాయని కలెక్టర్ తెలిపారు.
ఈ డిట్ సెబ్సైట్ ను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకొని నమోదు చేసుకుని నైపుణ్యత ఆధారంగా ఉద్యోగ సమాచారాన్ని పొందేలాసంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోరారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, జిల్లా పరిశ్రమల అధికారి సాల్మాన్ రాజు, డిఆర్డిఓ కౌసల్యాదేవి, జిల్లా ఉపాధి కల్పనాధికారి మల్లయ్య, జిల్లా యువజన క్రీడల అధికారి సత్యవాణి, యంగ్ వన్ ఇండియా ప్రతినిధి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కేంద్రం బడ్జెట్ కేటాయింపులో తెలంగాణకు మొండి చేయి చూపించిందంటూ నిరసనకు దిగిన కాంగ్రెస్ శ్రేణులు..



**వరంగల్:** వరంగల్ పోచమ్మ మైదానం కూడలిలో ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య ఆధ్వర్యంలో నిరసన చేపట్టిన కాంగ్రెస్ శ్రేణులు..కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు..తెలంగాణ రాష్ట్రాన్ని కేంద్రం చిన్నచూపు చూసి బడ్జెట్ కేటాయింపు విషయంలో తీవ్ర అన్యాయం చేసిందని నిరసన కార్యక్రమంలో మండిపడ్డ ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య..తెలంగాణ ప్రజలు అన్ని గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో కేంద్రానికి తగిన బుద్ధి చెప్తారని అన్న బసవరాజు సారయ్య..

## నేటి నుంచి 1 గ్రాడ్యుయేట్, 2 టీచర్ ఎమ్మెల్సీ స్థానాలకు నామినేషన్ల స్వీకారం

**హైదరాబాద్,ఫిబ్రవరి 3:** నామినేషన్ల స్వీకారానికి ఈ నెల 10 చివరి తేదీ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లను స్వీకరించనున్న అధికారులుఈ నెల 11వ తేదీన నామినేషన్ల పరిశీలన, 13న ఉపసంహరణకు గడువురేపు ప్రత్యేక అసెంబ్లీ సందర్భంగా నామినేషన్ దాఖలు చేయనున్న ప్రధాన పార్టీల అభ్యర్థులు

# ఆర్ట్స్ కాలేజీలో బీసీ రాజకీయ యుద్ధభేరి సభలో తీన్మార్ మల్లన్న కామెంట్స్

**హనుమకొండ జిల్లా:** బీసీల లెక్క చెప్పడానికి 90 ఏళ్ళు పట్టింది... వాళ్ళ లెక్క తేల్చడానికి 4 ఏళ్ళ చాలురాష్ట్ర ప్రభుత్వ లెక్కల ప్రకారం బీసీలు 2 కోట్లమంది వున్నారు...ఏడాదికి బీసీల ద్వారా లక్షా ఇరవై వేల సంపద వస్తుందిరాష్ట్రంలో రెడ్ల సంఖ్య,వెలమల సంఖ్య ఎంతో చెప్పాలి60 మంది ఎమ్మెల్యేలు వాళ్ళు ఉండి బీసీలకు ఏం చేస్తారునిన్నటిదాక ఒక లెక్క...ఇలాల్టి నుండి ఇక లెక్క...నేను ఖడ్గం పట్టుకొని ఉన్నమర్యాదగా బీసీల కుర్చీ ఖాళీ చేయాలి...మావాళ్ళు కుర్చీ ఎక్కడానికి రెడీ గా ఉన్నారుమా సొమ్ము తింటూ మమ్మల్నే ఉచ్చ తాగుమని అవమానిస్తారారెడ్లు,వెలమలు అసలు తెలంగాణ వాళ్లే కాదుఒకప్పటి తహసీల్దార్ ఆఫీసులే ఇప్పటి ఘడీలు..ఈ సభ ద్వారా రెడ్లకు, వెలమలకు విడాకులే. ...మీ సోపతి ఇక చాలుమాకు మీ ఓట్లు వద్దు మీకు దమ్ముంటే బీసీల ఓట్లు వద్దని చెప్పండితల్లి పాలు తాగిన బీసీ బిడ్డ ఎవరైనా బీసీ కే ఓటు వేయాలి...బీ ఫామ్ లకు బీసీలకు జరుగుతున్న యుద్ధం ఇది...రెడ్లకు దమ్ముంటే ఈ ఎన్నికల్లో గెలవాలి...తెలంగాణ కు మేమే ఓనర్లం...ఇన్ని రోజులు కౌలుకు ఇచ్చాంతెలంగాణ కు చివరి ఓసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే...2028లో బీసీ వ్యక్తే ముఖ్యమంత్రి అవుతాడు రిజర్వేషన్ రద్దు చేస్తారా...మీ ప్రభుత్వాన్ని రద్దు చేయాలా... తెలంగాణ రాష్ట్ర జాతిపిత గా ప్రొఫెసర్ జయశంకర్ సార్ గా మేము గుర్తిస్తున్నాం...

# ఘోర రోడ్డు ప్రమాదం

**వరంగల్:**నర్సంపేట – వరంగల్ రహదారిపై హరిహర హోటల్ ముందు ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో బైక్ పై రోడ్డు క్రాస్ చేస్తున్న భార్యభర్తలను నర్సంపేట వైపు నుండి వరంగల్ సైడ్ వెళుతున్న లారీ వేగంగా ఢీకొనడంతో భార్యాభర్తలకు తీవ్ర గాయాల య్యాయి.క్షతగాత్రులను ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలోనే భర్త చనిపోవడం జరిగింది.

# పోలీసుల అదుపులో మహిళ అఘోరి?

**రాజన్న జిల్లా ఫిబ్రవరి 03** వేములవాడ రాజన్న ఆలయంలోని దర్గాను కూల్చివేస్తామన్న అఘోరి, తన శపథం నెరవేర్చుకో వడంలో విఫలమైంది, ఆలయం వైపు బయలుదేరిన అఘోరిని, తంగళ్ళపల్లి మండలం జిల్లెల గ్రామ శివారులో ఈరోజు సాయంత్రం పోలీసులు ఆపివేశారు. తను కారులో నుంచి దిగకపోవడంతో పోలీసులు మహిళా అఘోరి వాహనాన్ని టోయింగ్ వ్యాన్ తో బంధించి హైదరాబాద్ రూట్లో పోలీసులు తరలించారు. దర్గాను కూల్చి వేస్తానని అఘోరి ముందే చెప్పారు. దాంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. వేములవాడ పట్టణానికి నలువైపులా పోలీసులు మోహరించారు.పోలీసులకు తలనొప్పిగా మారిన మహిళా అఘోరీ వ్యవహారం, రోజురోజుకు మితిమీరి పోతుంది, రోజు ఏదో ఒక ఊరికి వెళ్లడం స్థానికులతో గొడవ పడడం గ్రామస్తుల తో వాగ్వాదం పెట్టుకోవడం...రచ్చ రచ్చ చేయడంతో అఘోరి పై చర్యలు తీసుకోవాలని స్థానికులు పోలీసులను కోరుతున్నారు.

# బస్సు సీటు కోసం బస్టాండ్ లో జుట్టు పట్టుకొని కొట్టుకున్న మహిళలు

**భూపాలపల్లి జిల్లా: ఫిబ్రవరి 03** సాధరణంగా కొందరు మహిళలు గొడవకు దిగారంటే వారిని విడిపించడం చాలా కష్టం. మధ్యలోకి వెళ్లి విడిపించే ప్రయత్నం చేసిన వారి పని ఖతం అనే చెప్పాలి. అంతలా గొడవ పడతారు. ఆ గొడవ మాటల వరకు అయితే ఓకే కానీ.. చేతుల వరకు వెళ్లిందంటే అంతా సంగతి. నడిరోడ్డు అయినా పట్టించుకోరు. జుట్టు పట్టుకుని కొట్టుకుంటారు.
జుట్టు పట్టుకుని పోట్టు పోట్టు కొట్టుకున్నతాజా సంఘటన భూపాల పల్లి జిల్లా కాళేశ్వరం బస్టాం డులో చోటు ఈరోజు మధ్యాహ్నం చేసుకుంది, కాలేశ్వరం బస్టాండ్ లో బస్సు కోసం వేచి చూడగా అర్ధ గంట తర్వాత ఒకే ఒక్క బస్సు రావడంతో సీటు కోసం ఒకరినొకరు దూషించుకుంటూ తీవ్రంగా దాడి చేసుకున్నారు. జుట్టు పట్టుకొని మరీ కొట్టుకున్నారు.
వసంత పంచమి కావడంతో భక్తులకు సరిపడా బస్సు లేకపోవడంతో తరచూ ఇలాంటి సంఘటన చోటు చేసుకుంటున్నయని, మహిళ ప్రయాణికులు వాపోతున్నారు.

## దేవి సహిత గణపతి దేవాలయం విగ్రహా శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి వర్యులు ఎమ్మెల్సీ



**దామెర :** దామర మండలం పులకుర్తి పొలిమేరలో బాలమానసా దేవి సహిత గణపతి దేవాలయం విగ్రహా శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి వర్యులు ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య గారు, పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి గారు మరియు టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య గారు,25 డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు శిరీష శ్రీమన్ మాజీ కార్పొరేటర్ తత్తర్ లక్ష్మణ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు గోరింటల్ రాజు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గన్నోజు శ్రీనివాసాచారి,తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర గవర్నర్ , ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు వీ హబ్ సందర్శన...



**మంథని /హైదరాబాద్, చేరాల రవీందర్ నేత, ఫిబ్రవరి 03(న్యూస్ 9):** మహిళా పారిశ్రామికవేత్తల సాధికారత కోసం తెలంగాణ ప్రభుత్వం స్థాపించిన ప్రాముఖ్యమైన సంస్థ వీ హబ్ ను (వుమెన్ ఎంట్రప్రెన్యూర్స్ హబ్) , తెలంగాణ గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ , ఐటీ, ఎలక్ట్రానిక్స్ %డ% కమ్యూనికేషన్స్, పరిశ్రమ వాణిజ్య శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు సందర్శించారు. మహిళా పారిశ్రామికవేత్తల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదనాన్ని ఈ సందర్శన సూచిస్తుంది.



మహిళా పారిశ్రామికవేత్తల అభివృద్ధిని ప్రోత్సహించే సమగ్ర వ్యవస్థను రూపొందించేందుకు తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న కృషికి ఇది మరో మైలురాయి. పట్టణాలు మరియు గ్రామీణ ప్రాంతాల్లోని మహిళా వ్యాపారవేత్తల ఆర్థిక మరియు సామాజిక అభివృద్ధికి వీ హబ్ కీలక పాత్ర పోషిస్తోంది. అవసరమైన వనరులను అందించడంతో పాటు, మహిళలందరికీ వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకునే సమగ్ర అవకాశాలను అందించేందుకు ఈ సంస్థ కృషి చేస్తోంది.
గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతు...మహిళా సాధికారత సమాజ అభివృద్ధికి చాలా ముఖ్యమైనదని పేర్కొన్నారు. “మహిళా సాధికారత లేకుండా స్థిరమైన భవిష్యత్తును ఊహించలేము. సమాన అవకాశాలు కల్పించేందుకు, మహిళలకు సుస్థిర భవిష్యత్తును అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉంది. మహిళా పారిశ్రామికవేత్తలు రాష్ట్ర ఆర్థిక ప్రగతికి ప్రాముఖ్యమైన భాగస్వాములు” అని గవర్నర్ అన్నారు.
**ఐటీ, పరిశ్రమ %డ% వాణిజ్య శాఖ :** మంత్రి డి. శ్రీధర్ బాబు మాట్లాడుతు...ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన మహిళల సాధికారత కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. “మహిళా పారిశ్రామికవేత్తల అభివృద్ధిలో తెలంగాణ ముందంజలో ఉంది. మహిళా శక్తి, మహాలక్ష్మి పథకాలు, స్కిల్ యూనివర్సిటీ ద్వారా మహిళలకు అవసరమైన నైపుణ్యాలను అందించేందుకు, వారి ఆలోచనలను విజయవంతమైన వ్యాపారాలుగా మార్చుకునేందుకు మేము కృషి చేస్తున్నాము. టియర్-2 మరియు టియర్-3 నగరాల నుండి వచ్చిన మహిళలకు మరింత ప్రోత్సాహం అందించడం మా ప్రాధాన్యత” అని ఆయన అన్నారు.
వీ హబ్ సీఈఓ శ్రీమతి సీతా పల్లచోల్లా మాట్లాడుతు...భారతదేశంలో మహిళాల కోసం రాష్ట్ర ప్రభుత్వం స్థాపించిన మొట్టమొదటి సంస్థగా, మేము మా బాధ్యతను చాలా ప్రాముఖ్యంగా చూస్తాము. పట్టణ ప్రాంతాల్లోనే కాదు, తెలంగాణలోని మారుమూల గ్రామీణ ప్రాంతాల వరకు మా సేవలు అందాల్సిందే. ఇది మా బాధ్యత మాత్రమే కాకుండా, మా కట్టుబాటు” అని పేర్కొన్నారు.
మహిళల వ్యాపార అభివృద్ధికి అవసరమైన వనరులు అందించడంతో పాటు, సమాజంలో విస్తృత స్థాయిలో మార్పును తీసుకురావడమే వీ హబ్ యొక్క ప్రధాన లక్ష్యం. మహిళలు ఆర్థిక వ్యవస్థలో ముఖ్యమైన భాగస్వాములు కావడం ద్వారా, రాష్ట్ర జీడీపీ పెరిగే అవకాశాలు మెరుగవుతాయి.
మహిళా పారిశ్రామికవేత్తలు తమ ఆవిష్కరణలను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో, వీ హబ్ లో ఇన్క్యుబేషన్ మద్దతు పొందిన మహిళా పారిశ్రామికవేత్తలు గవర్నర్ మరియు ఐటీ, పరిశ్రమ వాణిజ్య శాఖ మంత్రికి తమ వినూత్న ఉత్పత్తులు, ఆలోచనలను ప్రదర్శించారు. టెక్ స్టార్టప్‌ల నుండి హ్యాండిక్రాఫ్ట్స్ వరకు విభిన్న రంగాల వ్యాపారాలను వీరు ప్రదర్శించారు. ఇందులో రాష్ట్రంలోని మంథని లాంటి సుదూరప్రాంతాల నుండి వచ్చిన మహిళా పారిశ్రామికవేత్తలు సైతం పాల్గోనటం వీ హబ్ యొక్క పట్టుదల ప్రభావాన్ని ప్రతిబింబిస్తోంది. గవర్నర్ మరియు మంత్రి మహిళా పారిశ్రామికవేత్తలతో పరస్పర చర్చలు జరిపి, వారి వ్యాపారాభివృద్ధికి అవసరమైన మద్దతు అందించేందుకు కట్టుబడి ఉన్నామని హామీ ఇచ్చారు. వీ హబ్ మహిళా పారిశ్రామికవేత్తలకు మెంటార్షిప్, క్రెడిట్ లింకేజీ సహాయంతో పాటు మార్కెట్ అనుసంధానం, టెక్నాలజీ వనరులను అందించేందుకు నిరంతరం కృషి చేస్తుంది. ఈ సందర్శన రాష్ట్రంలో మహిళా పారిశ్రామికవేత్తల ప్రోత్సాహానికి ప్రభుత్వం ఎంత ప్రాముఖ్యత ఇస్తుందో తెలియజేస్తుంది అని తెలిపారు.

## తెలంగాణ బిసి బహుజనసంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా

# చెవ్వ మొగిలి యాదవ్ నియామకం





**వరంగల్:** తెలంగాణ బిసి బహుజనసంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గా సంగేమ్ మండలం మొద్రాయికి చెందిన చెవ్వ మొగిలి యాదవ్ గారిని నియమించడం జరిగిందని రాష్ట్ర అధ్యక్షులు ప్రతాపగిరి విజయ్ కుమార్ తెలియచేసినారు తమ కుల సంఘంలో మరియు బిసి కుల సంఘాలలో ఉన్న కులాలకు అతీతంగా చైతన్య పరుస్తూ వారి హక్కుల సాధన కొరకు తన వంతు కృషి చేస్తున్న గారిని గుర్తిస్తూ ఈ పదవిలో అవకాశం కల్పించడం జరిగిందని తెలియచేస్తున్నాము అనంతరం చెవ్వ మొగిలి యాదవ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో రాష్ట్ర పదవి ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ప్రతాపగిరి విజయ్ కుమార్ గారికి,, తెలంగాణ కుమ్మరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆకారపు మోహన్ గారికి , తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్ గారికి,తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లపు సమ్మయ్యగారికి,తెలంగాణ రజక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నూతనకంటి ఆనందం గారికి తెలంగాణ విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్రోజు బిక్షపతి గారికి ,తెలంగాణ అరెకటిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గజభింకార్ అశోక్ గారికి, తెలంగాణ మేదరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జోర్రీగల శ్రీనివాస్ గారికి, తెలంగాణ నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాసమళ్ళ బాలకృష్ణ గారికి,తెలంగాణ సంచార జాతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు తిపిరిశెట్టి శ్రీనివాస్ గారికి,తెలంగాణ గంగిరెద్దుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జిడ్డి కనకయ్య గారికి, తెలంగాణ పూసల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఖమ్మంపాటి వెంకటేశ్వర్లు గారికి, దాసరి సంఘం అధ్యక్షులు కాజిపేట వెంకటరామ్ నర్సయ్య గారికి, యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకల కేదారి యాదవ్ గారికి, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బయ్యస్వామి గారికి,లీగల్ అడ్వైజర్ ప్రతాపగిరి బిక్షపతి గారికి,గంగపుత్ర సంఘం నాయకులు బర్కం రాంమోహన్ గారికి,బండి మహేందర్ గౌడ్ గారికి,కటకం విజయకుమార్ గారికి,చింత నాగరాజు గారికి, ఏనుగుతల యాదగిరి గారికి, ప్రతాపగిరి గోవర్ధన్ గారికి, ,ఆడుపా మహేష్ గారికి, గోగికార్ క్రాంతికుమార్ గారికి, బేతి రాజు గారికి,కర్రు రాజేందర్ గారికి,అల్లెపు శ్యామ్ కుమార్ గారికి,వాసూరి ఎల్లం గారికి,మునికుంట్ల ఐలయ్య గారికి,బొంత కాంతం గారికి,బక్కతట్ల రాజు యాదవ్ గారికి,బొమ్మిడి సత్యనారాయణ గారికి, కృతజ్ఞతలు తెలిపారు..

# శ్రీ సరస్వతి శిశు మందిలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

## ప్రధాన ఆచార్యులు నాంపల్లి సంధ్య





**మంథని, చేరాలరవీందర్ నేత, ఫిబ్రవరి 03 (న్యూస్ 9):** మంథని పట్టణంలోని వాగుగడ్డ సమీపంలో ఉన్న శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో వసంత పంచమి శ్రీ సరస్వతి దేవి పుట్టినరోజు ను పురస్కరించుకొని చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ వారు చిన్నారులకు నోట్ పుస్తకాలు పెన్నులు మరియు దాతలు ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించి పలకలు,, ప్లేట్, పెన్సిల్స్ పంపిణీ చేసినారు దాతలకు ధన్యవాదములు తెలిపారు. సనాతన ధర్మం హిందూ సంస్కృతి సాంప్రదాయ లను శ్రీ సరస్వతి శిశు మందిరాలు సంరక్షిస్తున్నాయని అందులో భాగమే ఈ కార్యక్రమం అని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల అధ్యక్షులు బెజ్జాల హరికిరణ్, కార్యదర్శి సురేందర్, ప్రధానాచార్యులు నాంపల్లి సంధ్య తెలియజేసినారు.అధిక సంఖ్యలో పుర ప్రముఖులు చిన్నారుల యొక్క తల్లిదండ్రులు బంధుమిత్రులు హాజరై శ్రీ సరస్వతి మాత కు పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో కొత్త శ్రీనివాస్ గుప్తా, గర్రెపల్లి వెంకటేశ్వర్లు, వైభవ్ షాప్ ప్రొపరేటర్, మెడగోని రాజమౌళి గౌడ్,పాఠశాల లోని టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షులుగా ఎస్టీ లంబాడీలకు ఇవ్వాలి

## గిరిజన సంఘాల నాయకులు



**ఇందూర్ వార్త భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతి నిధి** తెలంగాణ రాష్ట్రం లో సుమారు 40 నియోజకవర్గ లో గిరిజనులు అత్యాధికంగా ఉన్నారని.రాష్ట్రంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గా ఈ రోజు ప్రకటన చూస్తే బాధగా ఉందని కనీసం గిరిజనులకు ఒక జిల్లా లో అవకాశం ఇవ్వక పోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు.బీ ఆర్ ఎస్ పార్టీ నుండి,కాంగ్రెస్ పార్టీ నుండి ఎస్టీ కమ్యూనిటీ కి ఇచ్చినారని, భద్రాద్రిజిల్లాలో బీజేపీ పార్టీలో సుమారు 30 సంవత్సరాల నుండి పార్టీని నమ్ముకొని ఉన్నా వారు ఉన్నారని ఆ విషయం పార్టీ పెద్దలకు తెలుసా అని గిరిజన జిల్లా అయినా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పార్టీ 'సభాత్వం లు, క్రియాశీలక సభ్యులు ఎస్టీ లంబాడీలు ఉన్నారన్న విషయం మరచిపోవద్దనీ,, అశ్వారావుపేట నియోజకవర్గలో కూడా 5 మండలాల్లో గిరిజనులు ఉన్నా కూడా ఒక్క మండల అధ్యక్షులు ఇవ్వలేదని,అర్హతలు లేని వాళ్లకు మండల అధ్యక్షులు ఇచ్చిన విషయం అర్థం చేసుకోవాలని పార్టీ పెద్దలు తెలుసుకోవాలని,జిల్లా అధ్యక్షులు ఎస్టీ లంబాడీలకు ఇవ్వాలని లేకపోతె బీజేపీ పార్టీ గిరిజనులకు వ్యతిరేకమనే సంకేతం ఇచ్చినట్లు అవుతుంది, ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చింది అంటే మా గిరిజనుల ఓటుతోనేనన్న విషయం గుర్తు చేస్తున్నామని. లంబాడీ సోదరుడికి ఇస్తే నరేంద్ర మోడీ నాయకత్వం లో బీజేపీ పార్టీ బాలోపేతం అవుతుందని తెలియజేస్తూ,కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజల్లో తీసుకోని వెళ్లే నాయకులను ప్రధాన్యత ఇవ్వాలన్నారు.గత జిల్లా అధ్య క్షులు పార్టీ ని ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో విఫలమైనరని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నామని, బీజేపీ పార్టీ లంబాడీ సోదరుడికి జిల్లా అధ్యాక్షులు ఇవ్వాలని గిరిజన లంబాడీల పక్షాన బీజేపీ రాష్ట్ర పెద్దలకు కోరుతున్న గిరిజన సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు గూగులోత్ బద్రు నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు బానోత్ శ్రీనివాస్ నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర విద్యార్థి విభాగం, రాష్ట్ర నాయకులు అంగోత్ నగేష్, యువసేన జిల్లా అధ్యక్షుడు బానోత్ ప్రతాప్ పాల్వంచ మండల యువసేన అధ్యక్షుడు విద్యాసాగర్, లక్ష్మీదేవి మండల అధ్యక్షుడు గణేష్ బీమా నాయక్ రాజు వీరేందర్ తదితరులు పాల్గొన్నారు...

# సిల్వర్ గోల్డ్ మెడల్ సాధించిన రాజమౌళిని అభినందించిన గోదావరిఖని 1 టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి



**3 ఫిబ్రవరి న్యూస్ 9 గోదావరిఖని న్యూస్** తెలంగాణ రాష్ట్ర స్థాయిలో జరిగిన పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్ జూన్ 3 కరీంనగర్ 20 25 స్టేట్ లెవెల్ ఈత పోటీల్లో 200 మీటర్ల స్విమ్మింగ్ సిల్వర్ మెడల్ తో పాటు 100 మీటర్ల స్విమ్మింగ్ పోటీలో గోదావరిఖని ఒకటో పట్టణ సీఐ అసిస్టెంట్ రైటర్ రాజమౌళి నీ సిల్వర్ మెడల్ సిల్వర్ మెడల్ తో పాటు గోల్డ్ మెడల్ తో సాధించి రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ అండ్ గేమ్ లో పోలీస్ శాఖ నిర్వహించడం ఇందులో రాష్ట్రస్థాయి లోని అన్ని జోనులకు సంబంధించిన క్రీడాకారులు పాల్గొన్నారు సిల్వర్ అండ్ గోల్డ్ మెడల్ సాధించిన %జూ% రాజమౌళి ని గోదావరిఖని వన్ టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి అభినందనలు తెలిపినారు



# కొత్తగా శ్రీ జోగేశ్వరి జువెల్లరీ షాప్ ను నూతనంగా ప్రారంభించడం జరిగింది ప్రొప్రైటర్ దినకర్ కదం

**3 బిఫిబ్రవరి న్యూస్ నైన్ గోదావరిఖని రిపోర్టర్** గోదావరిఖనిలో లక్ష్మీ నగర్ లో ఈరోజు నూతన జువెలరీ షాపును ప్రారంభించడం జరిగింది ప్రజల పెళ్లికి సంబంధించిన జ్యువెలర్స్ వస్తువులు బంగారం వెండి ప్రజల అవసరాల కొరకు ఇచ్చట అన్ని వస్తువులు దొరకబడునని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఉందని ప్రజల సద్వినియోపరుచుకోవాలని కోరారు

# ఏఐ యూనివర్సిటీతో పెరగనున్న తెలంగాణా ప్రతిష్ట

## ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



**మంథని/హైదరాబాద్,చేరాలరవీందర్ నేత, ఫిబ్రవరి 03(న్యూస్ 9):**తెలంగాణ యువతను కృత్రిమ మేథ (ఏఐ)లో నిపుణులుగా తీర్చి దిద్దాలనే సంకల్పంతో ఏఐ సిటీలో ఏఐ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. సోమవారం హైటెక్ సిటీలో ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సేవలు అందిస్తున్న డిపాజిటరీ ట్రస్ట్, క్లియరింగ్ కార్పోరేషన్ (డీటీసీసీ) నూతన కార్యాలయాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. "ఎమర్జింగ్ టెక్నాలజీస్ లో పెట్టుబడులు పెట్టాలనుకునే పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా ప్రోత్సహిస్తాం. 200 ఎకరాల్లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఏటీ సిటీని నిర్మించబోతున్నాం. అక్కడే ఏఐ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. ఈ యూనివర్సిటీ నిర్వహణలో సంబంధిత పరిశ్రమలు, నిపుణులను భాగస్వామ్యం చేస్తాం. రాబోయే రోజుల్లో ఏఐ అంటే తెలంగాణా హైదరాబాద్ గుర్తుకు వచ్చేలా దాన్ని తీర్చి దిద్దుతాం" అని పేర్కొన్నారు. రోజురోజుకీ టెక్నాలజీ కొత్త పుంతలు తొక్కుతోంది. అదే సమయంలో కొత్త కొత్త సవాళ్లు ఎదురవుతున్నాయి. యువత కొత్తగా ఆలోచించి వీటికి పరిష్కారాలను
నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలి. ఆ దిశగా కృషి చేసే వారికి ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా అండగా ఉంటాం అని హామీ ఇచ్చారు. "హైదరాబాద్ అనగానే అందరికీ కేవలం సాఫ్ట్ వేర్ కంపెనీలే గుర్తుకొస్తాయి. కానీ ఇక్కడ అన్ని రంగాలకు చెందిన కంపెనీలున్నాయి. 100 నుంచి 120 కంపెనీలు ఇక్కడి నుంచే ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక సేవలందిస్తున్నాయి.అన్ని రకాల పరిశ్రమలను స్థాపించేందుకు అనువైన వాతావరణం తెలంగాణలో ఉంది. ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలకు అన్ని రకాలుగా అండగా ఉంటాం. మీకు కావాల్సిన నైపుణ్యమున్న మానవ వనరులను మేం అందిస్తాం. నిశ్చింతంగా ఇక్కడ పెట్టుబడులు పెట్టండి" అని కోరారు. డీటీసీసీ భారత్ లో తన రెండో కార్యాలయాన్ని హైదరాబాద్ లో
ప్రారంభించినందుకు సంతోషంగా ఉంది. ఇక్కడ సుమారు 500 మందికి కొత్తగా ఉపాధి దొరకబోతోంది. రాబోయే రోజుల్లో 2వేల మందికి ఉద్యోగాలు లభిస్తాయి. వీటిలో అధిక శాతం తెలంగాణ యువతకు ఇవ్వాలని కోరగా అందుకు యాజమాన్యం అంగీకరించింది.
అందుకు వారికి ధన్యవాదాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో డీటీసీసీ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ రెనీ లారోకే మోరీస్, చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ లిన్ బిషప్ తదితరులు పాల్గొన్నారు.

# మంథని లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రతుల దగ్ధం

## సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్



**మంథని ఫిబ్రవరి 03(న్యూస్ 9):** మంథని పట్టణంలో సోమవారం అంబేద్కర్ ప్రధాన చౌరస్తాలో సిపిఎం పార్టీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రతుల దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ... ఫిబ్రవరి ఒకటో తేదీన కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రంలోని వ్యవసాయ రంగానికి కార్మికులకు అట్టడుగు వర్గ దళిత జాతులకు విద్యార్థి లోకానికి తీరని నష్టం జరిగే విధంగా బడ్జెట్ ప్రవేశపెట్టిందని ఈ బడ్జెట్ పూర్తిగా ప్రజావ్యతిరేక బడ్జెట్ అని సిపిఎం, ప్రజా సంఘాలైన వ్యవసాయ కార్మిక సంఘం ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ,కెవిపిఎస్,హమాలీ కార్మిక సంఘ%శీ% సిఐటియు నాయకులు పేర్కొన్నారు. దేశం లోని ప్రజలు 67% ప్రజలు వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తుంటే రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని దేశంలోని రైతాంగం మొత్తం ఢిల్లీ కేంద్రంగా ఉద్యమాలు చేసినా కూడా మోడీ ప్రభుత్వానికి చీమకుట్టినట్లైనా లేదని వ్యవసాయ రంగానికి పూర్తిగా మొండి చెయ్యి చూపించి వ్యవసాయ సబ్సిడీలను పూర్తిగా ఎత్తి వేసే దిశగా అదేవిధంగా ఆహార భద్రత కు సంబంధించి అతి తక్కువ బడ్జెట్ కేటాయించారని ఎరువుల సబ్సిడీని కూడా బడ్జెట్లో తగ్గించారని సంవత్సరానికి 12 లక్షల రూపాయలకి ఇన్కమ్ టాక్స్ ఎత్తివేయడం వల్ల సామాన్య పేద వర్గాలకు ఒరిగేదేమీ లేదని కేవలం ఉన్నత వర్గాలకే ఈ బడ్జెట్ కేటాయించిందని కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించకుండా రాష్ట్ర కార్మిక మరియు రైతుల కు తీరని అన్యాయం చేశారని అదేవిధంగా విద్యా ఉద్యోగ ఉపాధి రంగాలకు దళితుల అభ్యున్నతి కొరకు ఈ బడ్జెట్ లో అతి తక్కువ కేటాయించడం ఆ వర్గాలకు అన్యాయం చేసినట్టేనని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్,డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గొర్రెఇంకల సురేష్, కుల వివక్ష పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు మంథని లింగయ్య,దళిత నాయకులు బూడిద తిరుపతి, సిఐటియు నాయకులు హమాలీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ హైస్కూల్లో వసంత పంచమి వేడుకలు

## ప్రిన్సిపాల్ సిహెచ్. ప్రదీప్ రెడ్డి



**మంథని,చేరాలరవీందర్, ఫిబ్రవరి 03 (న్యూస్ 9):**మంథని పట్టణంలోని కాకతీయ హైస్కూల్లో సోమవారం వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని సరస్వతి మాత పూజ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంకు వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన తల్లిదండ్రులు వారి యొక్క పిల్లలకు అక్షరాభ్యాసం చేయించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్. ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ... చదువుల తల్లి అయిన సరస్వతి మాత కటాక్షం పిల్లల అందరి పైన ఉండాలి అని కోరుకుంటూ తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు రవి కిరణ్ రెడ్డి,శ్రావణ్ రెడ్డి, స్రవంతి, పావని, ఉపాధ్యయులు, పోషకులు, విద్యార్థిని,విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కొమురం భీమ్ పోరాటం దేశానికే స్ఫూర్తి...

## మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్..



**మంథని/ములుగు, చేరాలరవీందర్ నేత,ఫిబ్రవరి 03(న్యూస్ 9):**ములుగు జిల్లా కన్నాయిగూడెం మండల కేంద్రంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గిరిజనుల ఆరాధ్య దైవం కొమురం భీం విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి, యువ నాయకుడు జక్కు రాకేష్ తో కలిసి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లడుతూ...ఆదివాసీ హక్కుల కోసం జల్ జంగల్ జమీన్ అనే నినాదంతో కొమురంభీం పోరాటం చేశారని ఆయన గుర్తు చేశారు. తమ దేవుడిని ప్రతి రోజు చూడాలనే తపన, ఆలోచనతో గిరిజనులు కన్నాయి గూడెంలో కొమురంభీం విగ్రహం ఆవిష్కరణకు శ్రీకారం చుట్టడం గొప్ప విషయమన్నారు. గొప్ప యోధుడిగా కీర్తిఘడించిన కొమురంభీం పేరు లేకుండా తెలంగాణ ఉద్యమం ముందుకు నడువలేదని అన్నారు. ఆనాడు అనేక జాతులను, మనుషులుగా చూడలేని పరిస్థితుల్లో జాతులు, మనుషులు, వారి హక్కుల కోసం బ్రిటిష్ వాళ్లతో కొమరం భీమ్ చేసిన పోరాటం దేశానికి స్ఫూర్తిగా నిలిచిందని ఆయన అన్నారు.కొమురంభీం, చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి, అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అనుసరించి కేసీఆర్ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా సిద్ధించారని ఆయన గుర్తు చేశారు. కొమురంభీం ఉద్యమ స్ఫూర్తిని ఏనాడు మరిచిపోలేనిదని, ఆయన స్ఫూర్తి మనకు భవిష్యత్ తరాలకు ముందుచూపుగా నిలుస్తుందని, దశ దిశా నిర్దేశం చేస్తుందన్నారు. మహనీయుడి విగ్రహావిష్కరణలో పాల్గొనడం తన అదృష్టమని ఆయన అన్నారు.

# అతిపెద్ద దాసాఆంజనేయ విగ్రహ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసిన- ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ దంపతులు



**రామగుండం రూరల్ ఫిబ్రవరి 03 పెద్దపల్లి జిల్లా** పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం రామగుండం పట్టణంలోని బి పవర్ హౌస్ ప్రాంతంలోని గుట్ట పైన వసంత పంచమి సందర్భంగా 108 అడుగుల దాస అంజన్న స్వామి విగ్రహాన్ని ఎనిమిది కోట్ల రూపాయలతో ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ తెలిపారు.ఈ సందర్భంగా అతిపెద్ద దాసాఆంజనేయ విగ్రహ నిర్మాణం పనులకు ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సతీమణి మానాలి ఠాకూర్ తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మాట్లాడుతు ఈ ప్రాంతం లో 1800 సంవత్సరాల క్రితం నాటి పురాతన ఆంజనేయ స్వామి విగ్రహం బయల్పడిందనీ ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ అన్నారు.దేశంలోనే అతిపెద్ద దాసాంజనేయ స్వామి విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం తమ అదృష్టం గా భావిస్తున్నామని,రాముడు నడిచిన నేలగా గుర్తింపు పొందిన రామగుండం ప్రాంతంలో దేశంలోనే అతిపెద్ద దాసాంజనేయ విగ్రహ నిర్మాణ0 ఏర్పాటు కావడం రామగుండం ప్రజల అదృష్టమని వారు అన్నారు.రామగుండం ప్రాంతంలో ఇప్పటికే రాముని గుండాల పేరిట ఆధ్యాత్మిక కేంద్రం ఉండగా, ఇటీవల 1800 సంవత్సరాల క్రితం నాటి పురాతన ఆంజనేయస్వామి విగ్రహం బయల్పడడం జరిగిందనీ,ఈ క్రమంలో అ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ ప్రాంతంలో 108 అడుగుల దాసాంజనేయ స్వామి విగ్రహాన్ని నిర్మించటతో పాటు పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసి చూపిస్తామని ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ,వివిధ విభాగాలఅధ్యక్షులు ,భక్తులు ,ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# తమకు, తమ భూమికి రక్షణ కల్పించాలంటూ ఆవేదన

## దౌర్జన్యం చేసారంటూ ఫిర్యాదు

రావులపాలెం మండలం లక్ష్మి పోలవరం రెవెన్యూ పరిధిలో రావులపాడు గ్రామంలో ఉన్న తమ భూమిలోకి కొందరు వ్యక్తులు అక్రమంగా ప్రవేశించి దౌర్జన్యం చేసారని రావులపాలెం గ్రామానికి చెందిన మల్లిడి సత్తిరెడ్డి ఆరోపించారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రావులపాడు గ్రామంలో సర్వే నెం. 185-49-1 లో తమకు 83.5 సెంట్ల భూమి ఉందని, దానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ దస్తావేజులు, అన్ని రెవెన్యూ రికార్డులు 1964 నుంచి తమ పేరుతోనే ఉన్నాయని, భూమి కూడా తమ స్వాధీనంలోనే ఉండేదన్నారు. అయితే 2022లో అప్పటి వైసీపీ ప్రభుత్వ అండదండలతో తమకు సరిహద్దు దారుడు, వైసీపీ నాయకుడు అయిన ఒక వ్యక్తి పోర్జరీ సంతకాలతో నకిలీ పత్రాలు సృష్టించి వాటి ద్వారా రెవెన్యూ రికార్డులు మార్చి తమ భూమిని ఆక్రమించే ప్రయత్నం చేసారన్నారు. దీనిపై తహశీల్దార్ కార్యాలయంలోను, పోలీసు స్టేషన్లోనూ ఫిర్యాదు చేయగా వైసీపీ నాయకుల సహకారంతో తమకు న్యాయం జరగకుండా చేసారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తాము అప్పటి నుంచి పెండింగ్ లో ఉన్న ఫిర్యాదులు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయగా తమ దస్తావేజులు, రెవెన్యూ రికార్డులు పరిశీలించి సరైనవి అని, అలాగే వారు చూపించినవి నకిలీ పత్రాలు అని గుర్తించి తిరిగి తమ పేరున రెవెన్యూ రికార్డులు సరిచేయడం జరిగిందన్నారు. దీంతో ఈ భూమిని ఏదోవిధంగా కాజెయ్యాలని సదరు వ్యక్తి జనవరి 18వ తేదీన తనపై దౌర్జన్యం చేసి భూమిని



ఆక్రమించుకోవాలని ప్రయత్నం చేయగా అడ్డుకుని అతనిపై జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేసానన్నారు. దీనిపై పోలీసులు విచారణ జరిపి తన భూమికి రక్షణ కల్పించారన్నారు. అయితే సదరు భూమిలో జనవరి 31వ తేదీన తమ భూమిని తప్పుడు పత్రాలతో కాజేయాలని చూస్తున్న వ్యక్తి తో పాటు వైసిపికి చెందిన నాయకుడు అతని అనుచరులు దౌర్జన్యంగా ప్రవేశించి, అడ్డు వచ్చిన వారందరిని నెట్టి వేసి దౌర్జన్యం చేసారన్నారు. సదరు భూమి చుట్టూ వేసుకున్న బౌండరీ క్లాత్ చింపి, స్తంభాలు పాడు చేసి, భీభత్సం సృష్టించి నన్ను భయ భ్రాంతులకు గురి చేసారని దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసానన్నారు. దీనిపై ప్రభుత్వం, అధికారులు చర్యలు తీసుకుని వారినుండి తనకు, తన కుటుంబానికి రక్షణ కల్పించాలని, తన భూమిని కాపాడాలని ఆ ప్రకటనలో కోరారు.

# మంచినీటి పేరుతో కాలుష్యనీటి సరఫరా

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి3:** దేశం మొత్తం మీద పైపుల ద్వారా వచ్చే నీళ్లు ఎందుకు తాగడానికి పనికి రావడం లేదు. కాఉలుష్యం వల్ల అడపాదడపా అనేక ఘటనలు చోటుచేసుకుంటున్నారు. మంచినీటి కాలుష్యం వల్ల ప్రజల ప్రాణాల మీదకు వస్తున్నాయి. అయినా తాత్కాలిక చర్యలే తప్ప శాశ్వత చర్యలకు కేంద్ర, రాష్ట్రాలు ఉపక్రమించడం లేదు. ఇది అన్ని రాష్ట్రాలు ఎదుర్కొంటున్న సమస్య. ఎన్ఎస్ఎస్ఓ డేటా ప్రకారం దేశంలో దాదాపు 95 శాతం కుటుంబాలు తాగునీటి సరఫరాకు అనుసంధానంగా ఉంటున్నాయి. పైపుల నీళ్లు, గొట్టపుబావులు, రక్షితబావులు, ప్యాకేజీ నీళ్లు, ఈ విధంగా అందుతున్నాయి. అయితే ఈ విధంగా సరఫరా అవుతున్న నీళ్లన్నీ సురక్షితం అని ఎవరూ నమ్మకంగా చెప్పలేకపోతున్నారు. ప్యాకేజీ డ్రింకింగ్ వాటర్ సైతం సురక్షితంకాదని పరిశోధనలుచెబుతున్నాయి. ప్రపంచస్థాయి నీటి నాణ్యత సూచికలో మొత్తం 122 దేశాల్లో భారత్ 120వ స్థానంలో ఉందని నీతిఆయోగ్ 2018 లో వెలువరించిన తన 'కాంపోజిట్ వాటర్ మేనేజిమెంట్ ఇండెక్స్' లో వెల్లడించింది. దాదాపు 70శాతం నీళ్లు కాలుష్యపూరితంగా ప్రకటించింది. ప్రతి రోజూ నదులు, ఇతర నీటి వనరుల్లో 40 మిలియన్ లీటర్ల వ్యర్థ జలాలు కలుస్తున్నాయని అంచనా. చాలా స్వల్పస్థాయిలోనే నీటి ప్రక్షాళన జరుగుతోంది. ఆ నీరు కూడా పైపుల ద్వారా ప్రవహించి చివరకు కలుషితమవుతున్నాయి. దీనికి కారణం పాతపైపులు, మురికినీరు పారే సూయెజ్ లైన్ల అనుసరించి ఈ పైపు నీళ్లు పారుతుండడం కలుషితం కావడానికి దారితీస్తున్నాయి. ప్రతిరోజూ కొన్ని గంటల వరకే పైపుల ద్వారా నీరు సరఫరా అవుతుండగా, పైపులు లీకై చాలావరకు నీళ్లుమట్టిలో కలిసిపోతుండటం పరిపాటిగా జరుగుతోంది. ప్రపంచ వ్యాప్తంగా 1.7 బిలియన్ మంది మలమూత్రాలమయమైన నీటినే తాగునీటిగా వినియోగిస్తున్నారని 2022 లో ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. నీటిసరఫరా చెప్పుకోతగినంతగా మెరుగుపడినప్పటికీ, గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా సరఫరాలో లోటు కనిపిస్తోంది. హర్ ఘర్ జల్ అన్న నినాదం మేరకు కూడా ఇంటింటికీ మంచినీటి సరఫరా పూర్తిస్థాయిలో అందడం లేదు. ఈ నేపథ్యంలో ఆయా ప్రభుత్వాలు,పార్టీలు మంచినీటి సమస్యను తమ రాజకీయ ప్రయోజనాలకోసం వాడుకుంటున్నాయి.

# రెచ్చిపోయిన తీన్మార్ మల్లన్న.. బీసీ యుద్ధభేరిలో వివాదాస్పద వ్యాఖ్యలు!



**హైదరాబాద్:** కాంగ్రెస్ తరపున ఎమ్మెల్సీగా ఎన్నికైన తీన్మార్ మల్లన్న ఎప్పటికప్పుడు వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తుంటారని విమర్శలు వినిపిస్తున్నాయి. బీసీ ఉద్యమ నేతగా ఎదగాలనే తన ఆకాంక్షను నెరవేర్చుకోడానికి ఓసీ సామాజిక వర్గాలపై వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం ఆయనకు పరిపాటుగా మారిందని పలువురు నేతలు ఆరోపిస్తున్నారు. ఇక తాజాగా బీసీ యుద్ధభేరిలో కూడా తీన్మార్ మల్లన్న పరుష పదజాలం వాడారు. రాయడానికి వీలు లేని భాష ప్రయోగించారు. జనాభాలో 50 శాతం ఉన్న బీసీలే తెలంగాణకు అసలైన ఓనర్లని వ్యాఖ్యానించారు.బీసీల నుంచి ఏడాదికి లక్షా 20 వేల కోట్ల రూపాయల ఎకానమీ సంపాదిస్తున్న ప్రభుత్వం వారి సంక్షేమానికి కేవలం 9 వేల కోట్లు మాత్రమే కేటాయిస్తోందని విమర్శించారు. పిరికెడు మందిలేని వారు 60 మంది ఎమ్మెల్యేలుగా ఉన్నారు. ఇకపై అలా ఉండొద్దు.. నిన్నటిదాకా ఒక లెక్క ఇప్పటి నుంచి మరోలెక్క. రెడ్లు, వెలమలు అసలు తెలంగాణ వారే కాదంటూ ఆరోపించారు. ఇకపై రెడ్డి, వెలమలకు మాకు విడాకులే.. దానికి ఈ సభే వేదిక. బీసీలకు మీ ఓట్లు వద్దు అంటూ ప్రకటించారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని, బీఆర్ఎస్ పార్టీని కొనేసే శక్తి బీసీలకు ఉందని వ్యాఖ్యానించారు.బీసీ యుద్ధభేరిలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సామాజిక వర్గాల మధ్య చిచ్చు రేపేలా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయని ఓసీ సామాజికవర్గం నేతలు మండిపడుతున్నారు. బీసీ నేతగా ఎదగాలంటే కష్టపడి పనిచేయాలని, వారికి సేవ చేసి ఉన్నత స్థానానికి రావాలని, కానీ, రెచ్చగొట్టడం ద్వారా ఎలాంటి ప్రయోజనం ఉండదని ఆయా సామాజికవర్గ నేతలు సూచిస్తున్నారు. గతంలో కూడా తీన్మార్ మల్లన్న ఇలాంటి వ్యాఖ్యలే చేశారని అంతా గుర్తు చేస్తున్నారు.

# కాఫీ చేదు నిజం ఇదే.. తేల్చేసిన సైంటిస్టులు



**హైదరాబాద్ :**కాఫీ చేదుగా ఉంటుందా? కానే కాదు.. కమ్మగా ఉంటుందని కొందరంటారు. అబ్బే.. కాఫీ చేదుగా ఉంటుంది బ్రో అని మరికొందరు అంటారు. ఇంతకూ కాఫీ చేదుగా ఎందుకు ఉంటుంది? అన్న రహస్యాన్ని బట్టబయలు చేశారు జర్మనీ శాస్త్రవేత్తలు. కాఫీ తాగే వ్యక్తి జన్యు లక్షణాల ఆధారంగానే చేదు ఫీలింగ్ ఉంటుందన్నారు. కొద్దికాలంగా తాము చేస్తున్న పరిశోధనలకు తాజాగా వారు పలు విషయాల్ని గుర్తించారు.తమ రీసెర్చ్ లో భాగంగా కాఫీయా అరబికా మొక్క నుంచి సేకరించిన గింజలను రోస్ట్ చేశారు. వాటిని పొడిగా మార్చి.. కాఫీని తయారు చేశారు. కాఫీలోని కేఫీన్ చాలా చేదుగా ఉంటుందన్న విసయం తెలిసిందే. దీన్ని తొలగించిన కాఫీ కూడా చేదుగా ఉంటోంది. దీంతో రోస్టెడ్ కాఫీలో చేదుకు ఇతర పదార్థాలు కారణంగా గుర్తించారు. ఇందులో మొజాంబియోసైడ్ కూడా ఉంది. కెఫీన్ తో పోలిస్తే ఇది పది రెట్లు ఎక్కువ చేదుగా ఉంటుంది.మనిషి శరీరంలో చేదుకు సంబంధించిన టీఏటస్2ఆర్43, టీఏఎస్2ఆర్46 అనే రెండు రకాల గ్రాహకాలను క్రియాశీలం చేస్తుంది. అయితే.. కాఫీ గింజలను వేగించేటప్పుడు మొజాంబియోసైడ్ తీవ్రత గణనీయంగా తగ్గుతున్నట్లుగా గుర్తించారు. కాఫీ చేదుగా ఉండటానికి అదో కారణంగా గుర్తించారు.రోస్టింగ్ కారణంగా మొజాంబియోసైడ్ కు సంబంధించిన ఇతరత్రా పదార్థాలు ఇంకేమైనా ఉత్పత్తి అవుతున్నాయా? అన్నది తేలాల్సి ఉంది. కాఫీ గింజల్ని వేయించే క్రమంలో మొజాంబియోసైడ్ క్షీణించి.. ఏడు విభిన్న ఉత్పత్తులుగా రూపాంతం చెందుతున్నట్లుగా గుర్తించారు. రోస్టింగ్ ఉష్ణోగ్రత.. ఎంతసేపు రోస్ట్ చేశారన్న దానికి అనుగుణంగా వీటి పరిమాణం ఉంటోందని తేల్చారు.కాఫీగా తయారైన తర్వాత వీటి గాఢత తగ్గుతున్నట్లుగా శాస్త్రవేత్తలు గుర్తించారు. మొజాంబియోసైడ్.. దాని రోస్టింగ్ ఉత్పత్తులకు సంబంధించి ఒక కాంబినేషన్ కలిగిన కాఫీ తాగిన పదకొండు మంది వాలంటీర్లలో ఎనిమిది మంది మాత్రమే చేదు రుచిని అనుభవించారు. జన్యుపరమైన అంశాలు ఈ రుచి భావనను ప్రభావితం చేస్తున్నట్లుగా తేల్చారు. మొత్తంగా జన్యుపరమైన అంశాలు కాఫీ

# తెలంగాణ బీజేపీలో పదవుల కోలాహలం.. ఒకేసారి 27 జిల్లాలకు అధ్యక్షులు



**హైదరాబాద్ :**తెలంగాణలోని 33 జిల్లాలకు గాను ఒకేసారి ఏకంగా 27 జిల్లాలకు అధ్యక్షులను ప్రకటించింది బీజేపీ. మరొక్క ఆరు జిల్లాలకు చీఫ్ ల నియామకాన్ని ఆపింది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు తాము గెలిచేస్తున్నట్లు హడావుడి చేసిన బీజేపీ చివరి నిమిషంలో రాష్ట్ర అధ్యక్షుడిని మార్చి చేజేతులా చెడగొట్టుకుంది. అయితే, ఆ వెంటనే జరిగిన లోక్ సభ ఎన్నికల్లో 8 స్థానాలను గెలుచుకుని తన సత్తా చాటింది. కాగా, మరోసారి ఇప్పుడు అధ్యక్షుడి నియామకం చేపట్టాల్సి ఉంది. ఈ క్రమంలో ముందుగా జిల్లాల అధ్యక్షులను నియమించింది.

తెలంగాణలోని 33 జిల్లాలకు గాను ఒకేసారి ఏకంగా 27 జిల్లాలకు అధ్యక్షులను ప్రకటించింది బీజేపీ. మరొక్క ఆరు జిల్లాలకు చీఫ్ ల నియామకాన్ని ఆపింది. ఈ లెక్కన సంస్థాగతంగా కాషాయ పార్టీ గట్టి చర్యలు తీసుకుంటోందని తెలుస్తోంది.సోమవారం విడుదల చేసిన జాబితా ప్రకారం జనగామ జిల్లాకు సౌడ రమేశ్, వరంగల్ కు గంట రవి, హనుమకొండకు సంతోష్‌రెడ్డి, భూపాలపల్లికి నిశిధర్‌రెడ్డి, నల్లగొండకు నాగం వర్షిత్ రెడ్డి, నిజామాబాద్ కు దినేష్ కులాచారి, వనపర్తికి నారాయణ, హైదరాబాద్ సెంట్రల్ కు దీపక్‌రెడ్డి, మేడ్చల్ రూరల్ కు శ్రీనివాస్, ఆసిఫాబాద్ కు శ్రీశైలం ముదిరాజ్, కామారెడ్డికి నీలం చిన్నరాజులు, ములుగు కు బలరాం, మహబూబ్‌నగర్ కు శ్రీనివాస్‌రెడ్డి, జగిత్యాల కు యాదగిరిబాబు, మంచిర్యాల కు వెంకటేశ్వర్లు గౌడ్, పెద్దపల్లికి సంజీవరెడ్డి, ఆదిలాబాద్ కు బ్రహ్మానందరెడ్డిలను జిల్లా బీజేపీ అధ్యక్షులుగా నియమించారు.పెండింగ్ లోవి ఏవి..?బీజేపీ అధ్యక్షుల జాబితాను పరిశీలిస్తే ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు అధ్యక్షులను ప్రకటించలేదు. యాదాద్రి భువనగిరి సహా మరికొన్ని జిల్లాలకూ చీఫ్ లు ఎవరో తేల్చలేదు. బహుశా స్థానిక నాయకత్వం నుంచి తీవ్ర పోటీ, వర్గ విభేదాలు ఇతర కారణాలు ఉండొచ్చు. ఇక మిగిలింది రాష్ట్ర అధ్యక్షుడి నియామకమే.. మరి అది ఎంత త్వరగా జరుగుతుందో చూడాలి.

# ఆసుపత్రిలో చేరిన కర్ణాటక సీఎం.. అధికారిక కార్యక్రమాలన్నీ రద్దు!



**కర్ణాటక :**కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అనారోగ్యానికి గురయ్యారు. దీంతో ఆయన మణిపాల్ ఆసుపత్రిలో చేరారు. దీంతో.. ఆయన అధికారిక కార్యక్రమాలన్నీ రద్దు అయ్యాయి. ఇంతకూ సిద్ధరామయ్య ఆరోగ్యానికి వచ్చిన సమస్యేంటి? ఆసుపత్రిలో ఎందుకు చేరారు? అన్న ప్రశ్నలకు సమాధానాల్ని చూస్తే.. గతంలో ఆయన ఎడమ మోకాలికి సర్జరీ జరిగింది. ఇప్పుడది తిరగబెట్టింది. దీంతో.. ఆయన ఇంట్లోనే వైద్య పరీక్షల్ని నిర్వహించారు.కొద్ది రోజులుగా ఎడమ కాలు నొప్పి పెడుతుండగా.. తాజాగా అది తీవ్రంగా కావటంతో వైద్యుల సూచన మేరకు సిద్ధరామయ్య బెంగళూరులోని మణిపూర్ ఆసుపత్రిలో చేరారు. ఆయన్ను రెండు రోజుల పాటు విశ్రాంతి తీసుకోవాలని సూచన చేశారు. దీంతో.. ఆదివారం నాడు తన అధికారిక కార్యక్రమాలన్నింటిని రద్దు చేసుకున్నారు. ఈ విషయాల్ని ముఖ్యమంత్రి కార్యాలయం ఒక అధికారిక ప్రకటనలో తెలియజేసింది.మోకాలికి వైద్యులు స్కానింగ్ చేసినట్లుగా పేర్కొంటూ.. 'లిగ్మెంట్ సర్జరీ మీద ఒత్తిడి కారణంగా తీవ్రమైన నొప్పి పెడుతోంది. ఇతర ఆరోగ్య సమస్యలు ఏమీ లేవు. రెండు రోజులు విశ్రాంతి తీసుకుంటే సరిపోతుంది' అంటూ వైద్యులు సూచన చేశారని.. దీంతో.. ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లుగా పేర్కొన్నారు. సిద్ధరామయ్య త్వరగా కోలుకొని..పాల్గొనాలని ఆశిద్దాం.

# ముద్రగడ ఇంటిపై దాడి డ్రామా : ఎంపీ సానా సతీశ్ మాస్ రియాక్షన్



**అమరావతి :**వైసీపీ నేత ముద్రగడ పద్మనాభరెడ్డి ఇంటిపై దాడి రాజకీయ రగడగా మారుతోంది. ఆదివారం వేకువ జామున ఓ వ్యక్తి మద్యం మత్తులో ట్రాక్టర్ తో ముద్రగడ ఇంటి ప్రహరీని ధ్వంసం చేయడంతోపాటు, ఆయన వాహనాన్ని ఢీకొట్టిన విషయం తెలిసిందే. ఈ దాడిని వైసీపీ తీవ్రంగా ఖండించింది. అధికార పార్టీ అరాచకాలకు ఇది నిదర్శనమని ఆరోపించింది. అయితే వైసీపీ విమర్శలపై స్పందించిన అధికార కూటమి ఘాటు సమాధానమిచ్చింది. టీడీపీ తరపున ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు సానా సతీశ్, జనసేన నుంచి ముద్రగడ కుమార్తె క్రాంతి స్పందించారు. ఈ ఇద్దరూ వేర్వేరుగా మీడియాతో మాట్లాడుతూ ముద్రగడ ఇంటిపై దాడిని ఓ డ్రామాగా అభివర్ణించారు.ముద్రగడ ఇంటిపై ఆకతాయి దాడిని రాజకీయం చేయడం నీచమని ఎంపీ సానా సతీశ్ వ్యాఖ్యానించారు. దాడి చేసిన వ్యక్తి గతంలో ముద్రగడ ఇంటిలో పనిచేశారని, వ్యక్తిగత లావాదేవీల వల్లే గొడవ చేసి ఉంటాడని ఎంపీ అనుమానం వ్యక్తంచేశారు. మద్యం మత్తులో ఉన్న ఆకతాయి ఏదో చేస్తే, దాన్ని పట్టుకుని వైసీపీ రాజకీయం చేయడం చూసి జనం నవ్వుకుంటున్నారని అన్నారు. వైసీపీ ఆడిస్తున్న ఇలాంటి డ్రామాలను ప్రజలు నమ్మరని వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో చిత్తుగా ఓడిన వైసీపీ.. ఇంకా పాతాళంలోకి పడిపోతున్నామనే ఆందోళనతో ఇలాంటి డ్రామాలకు దిగుతోందని విమర్శించారు.మరోవైపు ఇదే విషయమై స్పందించిన జనసేన నాయకురాలు, ముద్రగడ కుమార్తె క్రాంతి.. తన తండ్రి ఇంటిపై జరిగిన దాడి తనను బాధపెట్టిందన్నారు. దాడి చేసిన వ్యక్తికి జనసేనకు ఎలాంటి సంబంధం లేదన్నారు. నిందితుడు జైజనసేన అన్నంత మాత్రాన జనసేన కార్యకర్త అయిపోడనే విషయాన్ని గుర్తించాలని కోరారు. ఇలాంటి చర్యలను జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమర్థించరని తెలిపారు. సోషల్ మీడియాలో మాట్లాడిన వ్యక్తికి మతిస్థిమితం సరిగా లేనట్లుందని, ఎవరో చేసిన పనిని జనసేనకు ఆపాదించడం తగదని క్రాంతి అభిప్రాయపడ్డారు.కాగా, ముద్రగడ పద్మనాభరెడ్డి ఇంటిపై జరిగిన దాడిపై పోలీసులు విచారణ ప్రారంభించారు. నిందితుడు గన్నిశెట్టి గంగాధర్ ను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. ముద్రగడ ఇంటి కాంపౌండ్ వాల్ ధ్వంసానికి కారణాలు ఏంటని అడిగి తెలుసుకుంటున్నారు. నిందితుడు కావాలనే ఈ దశ్చర్యకు కోణంలో ఆరా తీస్తున్నారు.

# 'చైనా పనామా'.. ట్రంప్ తదుపరి పని అదే..



**చైనా :**మెక్సికో, కెనడా, చైనాలపై సుంకాల విధింపు అయిపోయింది..జన్మత: అమెరికా పౌరసత్వం రద్దయింది.. ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి వైదొలగడం పూర్తయింది.. ఇక అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేతిలో మిగిలిన పని 'పనామా' కాల్వ. ఈ మేరకు ఆయన కార్యరంగంలోకి దిగారు. అంతేకాదు.. పనామా కాల్వను చైనా పరోక్షంగా నిర్వహిస్తోందని ఆరోపించారు. ఒప్పందాన్ని పనామా ఉల్లంఘిస్తోందని మండిపడ్డారు. అందుకే కాల్వను తిరిగి తీసుకోవాలని అనుకుంటున్నట్లు చెప్పాడు. బలగాల అవసరం లేకుండా త్వరలోనే శక్తిమంతమైన చర్య ఉంటుందని హెచ్చరించారు.టంప్ ఎన్నికల ప్రచార సమయం నుంచే ఇరుగు పొరుగైన కెనడా, మెక్సికోలను హెచ్చరిస్తున్న సంగతి తెలిసిందే. సుంకాలు విధిస్తానని గట్టిగా హెచ్చరించారు. ఇక అధికారంలోకి వచ్చాక అదే పని చేస్తున్నారు. శనివారం కెనడా, మెక్సికో, చైనాపై సుంకాలు వేసేశారు. మిగిలింది 'పనామా కాల్వ'.అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో ఆదివారం పనామా అధ్యక్షుడు జోస్‌రౌల్ ములినోతో భేటీ అయ్యారు. పనామాపై చైనా జోక్యాన్ని, నియంత్రణను అడ్డుకోకుంటే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అయితే, 'అమెరికా దురాక్రమణకు మేం భయపడం' అని పనామా అధ్యక్షుడు తెలిపారు. చర్చలకు సిద్ధమని ప్రకటించారు. అయితే, ట్రంప్ హెచ్చరికలతో కాస్త వెనక్కు తగ్గినట్లున్నారు. చైనా బెల్ట్ అండ్ రోడ్ ప్రాజెక్ట్ నుంచి వైదొలుగుతామని ప్రకటించారు. చైనాతో ఈ ఒప్పందాన్ని 2017లో చేసుకున్నారు. ఇకపై పునరుద్ధరించబోమని వెల్లడించారు.కాగా, పనామా కాల్వను నిర్మించింది అమెరికానే. అందుకే అంతంగా పట్టుబడుతోంది. 1914లో కట్టింది. పనామా దేశంతో జరిగిన ఒప్పందం మేరకు 1999 డిసెంబరులో పనామాకు ఇచ్చేసింది. కానీ, తమ దేశ వాణిజ్య, నౌకా దళం నుంచి పనామా భారీగా ఫీజులు వసూలు చేస్తోందని.. వీటిని తగ్గించాలని ట్రంప్ కోరుతున్నారు. లేకుంటే పనామా కాలువను తిరిగి వెనక్కి తీసుకుంటామని హెచ్చరించారు. ఇది వివాదం రాజేసింది.

# రంజుగా మున్సిపల్ రాజకీయం.. హిందూపురం టీడీపీ వశం




**నెల్లూరు :**ఏపీలో స్థానిక సంస్థల్లో వైసీపీకి ఎదురుదెబ్బ తగిలింది. రాష్ట్రంలోని పలు మున్సిపాలిటీల్లో చైర్మన్, డిప్యూటీ చైర్మన్, డిప్యూటీ మేయర్ పదవులకు జరిగిన ఉప ఎన్నికల్లో అధికార టీడీపీ బలపరిచిన అభ్యర్థులు ఎన్నికయ్యారు. ఆయా మున్సిపాలిటీల్లో సాంకేతికంగా వైసీపీకే బలం ఉన్నా, ఆ పార్టీ ప్రతినిధులు ఫిరాయింపులతో టీడీపీ అభ్యర్థులు ఎన్నికయ్యారు. హిందూపురం మున్సిపాలిటీ చైర్మనుతోపాటు, నెల్లూరు, ఏలూరు కార్పొరేషన్లలో డిప్యూటీ మేయర్లుగా టీడీపీ నేతలు విజయం సాధించారు.రాష్ట్రంలో పది కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో డిప్యూటీ మేయర్ల, చైర్మన్లు, వైస్ చైర్మన్లకు సోమవారం ఈసీ ఉప ఎన్నికలు నిర్వహించింది. ప్రస్తుతం వైసీపీ నేతలు ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ పదవులకు రాజీనామాలు చేయడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. అయితే రాష్ట్రంలో మారిన రాజకీయ పరిణామాలతో ఖాళీ అయిన స్థానాల్లో టీడీపీ అభ్యర్థులు పాగా వేస్తున్నారు. అయితే కొన్నిచోట్ల ఉద్రిక్తతలు చోటుచేసుకోవడంతో ఎన్నికలను మంగళవారానికి వాయిదా వేశారు. ప్రధానంగా తిరుపతిలో డిప్యూటీ మేయర్ ఎన్నిక సందర్భంగా టీడీపీ, వైసీపీ నేతలు, కార్యకర్తల మధ్య వాగ్యుద్ధం చోటుచేసుకుంది. పరిస్థితులు అదుపులో లేకపోవడంతో ఎన్నికను వాయిదా వేశారు. అదేవిధంగా నందిగామ మున్సిపల్ చైర్మన్ విషయంలో టీడీపీలో ఏకాభిప్రాయం కుదరకపోవడంతో రేపటికి వాయిదా పడింది.ప్రధానంగా హిందూపురం మున్సిపాలిటీ టీడీపీ వశమైంది. ఎమ్మెల్యే బాలక్రిష్ణ బలపరిచిన రమేశ్ 23 ఓట్లతో చైర్మన్ గా ఎన్నికయ్యారు. ఈ మున్సిపాలిటీలో 38 వార్డులకు 30 చోట్ల వైసీపీ అభ్యర్థులే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయితే చైర్మన్ ఉప ఎన్నికలో వైసీపీ బలపరిచిన అభ్యర్థికి కేవలం 14 ఓట్లే వచ్చాయి. 15 మంది వైసీపీ కౌన్సిలర్లు పార్టీకి హ్యాండిచ్చి టీడీపీ అభ్యర్థికి ఓటేశారు. అదేవిధంగా ఏలూరు, నెల్లూరు కార్పొరేషన్లలలో టీడీపీ అభ్యర్థులే డిప్యూటీ మేయర్లుగా ఎన్నికయ్యారు. నెల్లూరులో టీడీపీ అభ్యర్థి తహసీన్ డిప్యూటీ మేయరుగా ఎన్నికయ్యారు. ఆమెకు 41 ఓట్లు రాగా, వైసీపీ అభ్యర్థికి కేవలం 12 ఓట్లు మాత్రమే వచ్చాయి. అదేవిధంగా ఏలూరులో రెండు డిప్యూటీ మేయర్ పదవులను టీడీపీ కైవసం చేసుకుంది. ఈ కార్పొరేషన్ లో కూడా వైసీపీకి సంపూర్ణ ఆధిక్యం ఉన్నా, మారిన రాజకీయ పరిణామాలతో టీడీపీ వశమైంది. ఇప్పటికే కార్పొరేషన్ చైర్మన్ టీడీపీలో చేరగా, ప్రస్తుతం ఖాళీగా ఉన్న రెండు డిప్యూటీ మేయర్లను టీడీపీ నేతలే గెలుచుకున్నారు.అదేవిధంగా ఏలూరు జిల్లాలోని నూజివీడు మున్సిపల్ వైస్ చైర్మన్ పదవినీ టీడీపీ గెలుచుకుంది. ఈ మున్సిపాలిటీలో 10 మంది వైసీపీ కౌన్సిలర్లు టీడీపీకి మద్దతు ఇవ్వడంతో ఆ పార్టీ అభ్యర్థి వైస్ చైర్మన్ గా ఎన్నికయ్యారు. మంత్రి పార్థసారథి ప్రాతినిధ్యం వహిస్తున్న నూజివీడు నియోజకవర్గంలో జరిగిన ఎన్నికను మంత్రి స్వయంగా పర్యవేక్షించారు. దీంతో వైసీపీకి ఓటమి తప్పలేదు.

మరోవైపు ఎన్నికలు సందర్భంగా టీడీపీ, జనసేన నేతలు అరాచకాలు సృష్టిస్తున్నారని ఆరోపిస్తూ వైసీపీ నేతలు విజయవాడలో ఈసీకి ఫిర్యాదు చేశారు. తిరుపతిలో డిప్యూటీ మేయర్ ఎన్నిక సందర్భంగా వైసీపీ కౌన్సిలర్లపై దౌర్జన్యం చేస్తున్నారని ఆరోపిస్తూ వైసీపీ నేతలు దేవినేని అవినాశ్, మల్లాది విష్ణు, మేయర్ భాగ్యలక్ష్మి ఈసీకి ఫిర్యాదు చేశారు.

# తెలంగాణా పట్ల వివక్ష కమలానికి మంచిదేనా



**హైదరాబాద్ :**ఈసారి రాజకీయ బలం దక్షిణాదినే పెంచుకోవాలని బీజేపీ వ్యూహంగా ఉంది అన్నది తెలిసిందే. ఉత్తరాదిన బెజేపీ బలం సంతృప్త స్థాయిని దాటేసింది. అక్కడ పీక్స్ లో బీజేపీ గ్రాఫ్ పెంచుకుంది. ఇక దాని నుంచి క్షీణత కూడా 2024 ఎన్నికల్లో మొదలైంది. అందుకే మూడవసారి కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రావడానికి సరిపడా సీట్లు దక్కలేదు. ఆ సమయంలో దక్షిణాది మాత్రమే ఆదుకుంది.

తెలంగాణాలో ఏకంగా సగానికి సగం ఎనిమిది ఎంపీ సీట్లను బీజేపీ గెలుచుకుంది. ఏపీలో మూడు ఎంపీ సీట్లు కలిపితే పదకొండు నంబర్ గా మారి కేంద్రంలో బీజేపీ అధికారానికి బాగా కొమ్ము కాశాయి. అలాంటిది ఏపీ విషయంలో ఎంతో కొంత విదిలిస్తున్నా తెలంగాణాకు వచ్చేసరికి కేంద్ర ప్రభుత్వం వివక్ష ప్రదర్శిస్తోందని అంటున్నారు. కాంగ్రెస్ బీఆర్ఎస్ ఇదే అంశం మీద బీజేపీని టార్గెట్ చేస్తున్నాయి. తెలంగాణాకు ఐఐఎం అన్నది లేదు, బయ్యారంలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేయాలన్న ఊసే లేదు, హైదరాబాద్ లో మెట్రో రైలు విస్తరణ గురించిన మాట కూడా లేదు అని అంటున్నారు. అలాగే, తెలంగాణా రాష్ట్రానికి సంబంధించి ఒక్క పథకం కానీ ప్రాజెక్ట్ కానీ ప్రకటించకపోవడమేంటి అన్న చర్చ సాగుతోంది.ఒక కేబినెట్ మంత్రి ఒక సహాయ మంత్రి తెలంగాణా నుంచి కేంద్రంలో ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇపుడు ఆ ఇద్దరు కేంద్ర మంత్రులూ విపక్షాలకు టార్గెట్ అవుతున్నారు. ఎనిమిది మంది ఎంపీలు ఉండి ఏమి సాధించారు అని ప్రత్యర్థి పార్టీలు బీజేపీని ఘాటుగా విమర్శిస్తున్నాయి. ఇంకో వైపు చూస్తే బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత ఈ వివక్ష ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న ప్రభుత్వాల మీద చూపిస్తోంది అని కూడా అంటున్నారు.ఇది బీజేపీకి తగదని కూడా అంటున్నారు బీజేపీ తెలంగాణాలో అధికారంలోకి రావాలని అనుకున్నా తమకు మొత్తం 17 ఎంపీ సీట్లలో సగం ఇచ్చారని ప్రజల పట్ల అభిమానం ఉన్నా ఈ విధంగా చేయదని అంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అక్కడ ఉంటే ఉండొచ్చు కానీ అక్కడ నాలుగు కోట్ల మంది ప్రజలు ఉన్నారని ఎందుకు గుర్తు చేసుకోరని కూడా ప్రశ్నలు వస్తున్నాయి.కేంద్రం పెద్దన్నగా ఉండి అన్ని రాష్ట్రాలకు సరిసమానంగా అభివృద్ధికి సరిపడా నిధులు సమకూర్చాల్సి ఉంటుందని అంటున్నారు. అలాంటిది ఒకరి పట్ల అభిమానం మరొకరి పట్ల వివక్ష చూపించడం తగదు కాక తగదని అంటున్నారు. ఈ విధంగా అయితే తెలంగాణాలో కమల రాజకీయానికే ఇబ్బంది అవుతుదని అంటున్నారు. ఎంపీ ఎన్నికల్లో బీజేపీని ప్రజలు గెలిపించడానికి కారణం కేంద్రంలో మరోసారి బీజేపీ వస్తే అభివృద్ధి తన రాష్ట్రానికి జరుగుతుందనే అని అంటున్నారు.

తొలి ఏడాదే ఆ నమ్మకాన్ని వమ్ము చేసేలా కేంద్ర బడ్జెట్ ని చూస్తే అర్థం అవుతోందని అంటున్నారు. ఇక కేంద్ర బడ్జెట్ లో తెలంగాణాకు జరిగిన అన్యాయం పట్ల నిరసనగా కాంగ్రెస్ ఆందోళనా కార్యక్రమాలను చేపడుతోంది.

# టీ.కాంగ్రెస్ లో ఏం జరుగుతోంది? అధికారం అచ్చిరావడంలేదా?

**హైదరాబాద్ :** ఎన్నో పోరాటాల తర్వాత.. అనూహ్య రీతిలో తెలంగాణలో అధికారాన్ని కైవసం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ.. ఆ అధికారాన్ని నిలబెట్టుకోవడంలో అయోమయాన్ని ఎదుర్కొంటాందా? అన్న ప్రశ్న తలెత్తుతోంది. ఎన్నికల హామీలను నెరవేర్చడానికి సీఎం రేవంత్ రెడ్డి విశేషంగా కృషి చేస్తున్నా, పార్టీ నేతలు ఆయనతో కలిసిరావడం లేదన్న విమర్శలే ఎక్కువగా వినిపిస్తున్నాయి. తన కంటే సీనియర్లను మంత్రులు తీసుకున్న సీఎం రేవంత్ రెడ్డి.. వారికి ఎక్కువ గౌరవం ఇవ్వడం కూడా ప్రభుత్వంపై అదుపు లేకుండా చేస్తోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పాలనా అనుభవం లేకపోయినా, ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటా బయటా యుద్ధం చేయాల్సిన పరిస్థితులే ప్రస్తుతం కనిపిస్తున్నాయంటున్నారు. త్వరలో తెలంగాణ బీజేపీకి కొత్త చీఫ్.. తెరపైకి కొత్త పేర్లు.. పదవులు 2023 ఎన్నికల్లో ఏ అంచనాలు లేని కాంగ్రెస్ ను విజయతీరాలకు చేర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. అధికారం చేపట్టాక పార్టీ నేతలపై మెతక వైఖరి అవలంబించడంతో పరిస్థితి కట్టుతప్పుతోందని పరిశీలకులు హెచ్చరిస్తున్నారు. ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. తన ఎన్నికల హామీలను నెరవేర్చడానికి ఆపసోపాలు పడుతోంది. ఇందుకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితులే కారణమన్న వాదన వినిపిస్తోంది. అయినప్పటికీ ఎక్కడాలేని శక్తిని కూడగట్టుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. ప్రమాణ స్వీకారం చేసిన రెండు రోజులకే ఉచిత బస్సు ప్రయాణం వాగ్దానాన్ని అమలు చేశారు. ఆరోగ్యశ్రీ పరిమితిని పెంచారు. అదేవిధంగా రైతు రుణ మాఫీ చేశారు.



రైతు బంధు, వ్యవసాయ కూలీలకు ఆర్థిక సాయం వంటి ఎన్నో హామీలను నెరవేర్చడంతోపాటు పదేళ్లుగా పంపిణీ చేయని రేషన్ కార్డులను ఇస్తున్నారు. అధికారంలోకి వచ్చిన 13 నెలల్లోనే ఎన్నో కార్యక్రమాలు చేసిన పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో 13 నెలల పాలనను పోల్చి సొంత క్యాడరే డ్యామేజ్ చేస్తోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. గద్దర్- అవార్డులపై ప్రీతిపాత్రుడు పవన్ కల్యాణ్ స్పందించి ఉంటే? గత నెలలో దావోస్ పర్యటనను విజయవంతంగా ముగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రానికి భారీ పెట్టుబడులు తీసుకువచ్చారు. అదేవిధంగా ఫోర్త్ సిటీ కాన్సెప్ట్ తోపాటు, మూసీ ప్రక్షాళన, స్కిల్ యూనివర్సిటీ వంటి చెప్పుకోదగ్గ కార్యక్రమాలు చేస్తున్నారు. కానీ, ఈ పథకాలు, ప్రణాళికలపై కాంగ్రెస్ పార్టీ నుంచి తగిన ప్రచారం లభించడం లేదు. ఎక్కడ ప్రజలు ఈ పథకాలను అర్థం చేసుకుని ఆదరిస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమను లెక్క చేయరో అన్న ఆందోళనే ఆ పార్టీలో ఎక్కువ మందిని వెంటాడుతోందని, ముఖ్యమంత్రిని తమ చెప్పుచేతుల్లో పెట్టుకోడానికి కాంగ్రెస్ మార్క్ పాలిటిక్స్ ప్లే చేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. రెచ్చిపోయిన తీన్మార్ మల్లన్న.. బీసీ యుద్ధబేరిలో వివాదాస్పద వ్యాఖ్యలు! వాస్తవానికి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రేవంత్ రెడ్డి తొలిసారి అధికార హోదా అనుభవిస్తున్నారు. జడ్పీటీసీగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన రేవంత్ రెడ్డి 17 ఏళ్ల తక్కువ సమయంలోనే సీఎం స్థాయికి ఎదిగారు. ఆయన విజయ ప్రస్థానాన్ని అంగీకరించలేని కొందరు కాంగ్రెస్ నేతలు.. తమ ఇగోతో ప్రభుత్వానికి నష్టం చేకూర్చేలా ప్రవర్తిస్తున్నారని అంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా సీనియర్లుగా వారికి మితిమీరిన గౌరవం ఇవ్వడం వల్ల పరిస్థితులు అదుపు తప్పుతున్నాయనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ అధికార కార్యక్రమంలో మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చేసిన కామెంట్స్ ప్రతిపక్షానికి అస్త్రం అవ్వగా, తాజాగా పది మంది ఎమ్మెల్యేలు ప్రత్యేకంగా భేటీ అయ్యారనే సమాచారం పెను భూకంపాన్ని తీసుకువచ్చి నట్లైంది. కేఎల్ యూనివర్సిటీ కేసు : సీబీఐ రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు! ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రజల పట్ల సీరియస్ గా వ్యవహరిస్తున్నారు. హైడ్రా పేరిట హైదరాబాద్ లో ఆక్రమణలను తొలగి ంచేస్తున్నారు. ఇదే సమయంలో ప్రతిపక్ష నేతల ఆక్రమణలు, రాజకీయాల నుంచి రిటైరైన కాంగ్రెస్ నేతలు అనుభవంలో ఉన్న భవనాలను పునా దులతో సహా పెకిలించేస్తున్నారు. కానీ, సొంత పార్టీ నేతలను అదుపు చేయడంలో విఫలమవుతున్నారనే విమర్శలు ఎదుర్కొం టున్నారు. ఈ పరిస్థితిపై అధిష్టానం కూడా జోక్యం చేసుకున్నా, కొందరు లేదని టాక్ వినిపిస్తోంది.

# పుణ్యక్షేత్రంలో వసంత పంచమి
## వేడుకలు పులకించిన భక్త జనం

**బాసర నిర్మల్ జిల్లా :** బాసర పుణ్యక్షేత్రంలో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. రెండు రోజు ఉత్సవాలు సందర్భంగా సోమవారం జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పట్టు వస్త్రాలు సమర్పించారు. చదువుల తల్లీ అనుగ్రహం కోసం పిల్లలతో అక్షరభ్యాస పూజలు చేయించారు. బాసర పుణ్యక్షేత్రంలో వసంత పంచమి శోభ సంతరించుకోవడంతో భక్తజనం పులకించింది. తెలంగాణలోని వివిధ ప్రాంతాల తోపాటు ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర, ఛత్తీసగఢ్ రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.పట్టు వస్త్రాలు సమర్పించిన కలెక్టర్ వసంత పంచమి ఉత్సవాల్లో భాగంగా చదువుల తల్లీ సరస్వతికి నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలు తీసుకొచ్చారు. ఆలయం వద్ద ఆమెకు ఆర్డీఓ కోమల్ రెడ్డి, ఆలయ చైర్మన్ శరత్ పాటక్, ఆలయ అధికారులు, అర్చకులు



పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ మర్యాదాలతో మంగళవాయిద్యాలతో కలెక్టర్ అభిలాషను ఆలయం లోపలకు తీసుకు వెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున తీసుకు వచ్చిన పట్టు వస్త్రాలను అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా జ్ఞానప్రసూనాంబ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.వేడుకగా అక్షరాశ్రీకాంంఅమ్మవారి జన్మదినం సందర్భంగా అక్షర శ్రీకార పూజలు వేడుకగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు భారీగా తరలివచ్చారు. తెల్లవారు జాము నుండే క్యూ లైన్ లో భక్తులు, చిన్నారులు బారులు తీరారు. మూడు గంటలకు ఆలయ సన్నిధిలో ప్రత్యేక అక్షరాభ్యాస పూజలను అర్చకులు ప్రారంభించారు. అక్షరాభ్యాస పూజలకు రెండు గంటల సమయం పట్టింది.మేథా దక్షిణమూర్తి హెూమంఅ మ్మవారి సన్నిధిలో ఉదయం ఏడు గంటలకు అర్చకులు, వేద పండితులు చండి హెూమం, మేథా దక్షిణామూర్తి హెూమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. వస ంత పంచమి సందర్భంగా వివిధ ప్రాంతల నుండి భారీగా వాహనాల్లో తరలివచ్చిన భక్తుల రద్దీ తో ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్ప డ్డాయి. దీంతో క్రమబద్ధీకరించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు నామినేషన్లు షురూ ఎపి తెలంగాణలోని ఆరు స్థానాలకు ఎన్నికలు

**అమరావతి :** ఏపీ, తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైంది.. నేటి నుంచి నామినేషన్ దాఖలు ప్రాక్రియ ప్రారంభమైంది.. రెండు తెలుగు రాష్ట్రాల్లో మూడు చొప్పున ఎమ్మెల్సీ స్థానాల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఈ నెల 10 తేది వరకు నామినేషన్లు స్వీకరిస్తారు.. ఫిబ్రవరి ఫిబ్రవరి 27న పోలింగ్ ఉంటుంది. మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది.తెలంగాణలో మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ ఉపాధ్యాయ నియోజక వర్గానికి ఎన్నికలు నిర్వహించనున్నారు. అదే స్థానంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు కూడా జరగనున్నాయి. వీటితో పాటు వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గానికి కూడా ఎన్నికలు నిర్వహించనున్నారు.అటు ఏపీలో ఉమ్మడి ఉభయ గోదావరి, కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజ కవర్గాలకు ఎన్నికలు జరగనున్నాయి. అలాగే శ్రీకాకుళం-విజయనగరం-విశాఖపట్నం ఉపాధ్యాయ నియోజక వర్గానికి ఎన్నికలు నిర్వహించేందుకు ఈసీ షెడ్యూల్ విడుదల చేసింది.గెలుపే ధ్యేయంగా కాంగ్రెస్తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ రెండు స్థానాలను గెలుచుకోవాలని పట్టుదలతో ఉంది.. మరో స్థానం మిత్ర పక్షానికి ఇచ్చే అలోచనలో ఉంది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా ఉన్న జీవన్ రెడ్డి ఈ సారి పోటీ చేయనని ప్రకటించారు. తమ పేర్లు పరిశీలించాలని ఆశావాహులు అధిష్టానం చుట్టు ప్రదక్షిణలు చేస్తున్నారు. ఇక కరీంనగర్ జిల్లాకు చెందిన విద్యా సంస్థల ఛైర్మన్ నరేందర్ రెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ కోసం రెండు నెలలు ముందే ప్రచారం




మొదలు పెట్టారు. నాలుగు ఉమ్మడి జిల్లాల్లో ఫ్లెక్సీలు హోర్డింగ్ లతో అభ్యర్థిగా ప్రచారం మొదలు పెట్టారు. అతడి అభ్యర్థిత్వాన్ని కాంగ్రెస్ పార్టీ అధికారికంగా ఇప్పటికే ఖరారు చేసింది.బలమైన అభ్యర్థులతో బిజెపిబీజేపీ ఓ అడుగు ముందుకేసి.. పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటించి పోటీలో ముందు వరుసలో నిలిచింది. పట్ట భద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువుకు చెందిన అంజిరెడ్డిని, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పెద్ద పల్లి జిల్లా బంధం పల్లికి చెందిన మల్క కొమురయ్య తమ అభ్యర్థులుగా కాషాయ పార్టీ ప్రకటించింది. బీజేపీ తన అభ్యర్థులను ప్రకటించి బరిలో దించడంతో ఎమ్మెల్సీ ఎన్నికల వేడి మొదలైంది. ఈ నియోజ కవర్గం పరిధిలో బీజేపీకి నలుగురు ఎంపీలు, ఏడుగులు ఎమ్మెల్యేలు ఉండటం తమకు కలిసొస్తుందని భావిస్తున్నారు. బీజేపీ అభ్యర్థులు అప్పుడే ప్రచార పర్వానికి సైతం తెరలే పారు..ఊగిసలాటలో బిఆర్ఎస్ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో పోటీ చేసే విషయంలో బిఆర్ ఎస్ ఎటు తేల్చుకోలేకపోతున్నది.. అభ్యర్థుల ఎంపికపై ఇంత వరకు ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు.. అయినప్పటికీ కరీంనగర్ జిల్లాకు చెందిన డాక్టర్ బీఎన్ రావు బీఆర్ఎస్ తరపున బరిలో దిగేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారు.

ఉమ్మడి జిల్లాల్లో భారీ హోర్డింగ్ లు ఏర్పాటు చేశారు. బీఆర్ ఎస్ అభ్యర్థిగా ప్రచారం చేసుకు ంటున్నారు. ఆర్మూర్ కు బీఆర్ఎస్ నేత రాజారాం యాదవ్ సైతం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బీఆర్ఎస్ టికెట్టు కోసం గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు..

ఎపిలో టిడిపి జోరుఎపిలో అధికారంలో ఉన్న టిడిపి కూటమి ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్
విడుదలైన వెంటనే రెండు గ్రాడ్యుయేట్ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల అభ్యర్థిగా పి. రాజశేఖర్ ,కృష్ణా, గుంటూరు జిల్లాలో అభ్యర్థిగా ఆలపాటి రాజాను ఎంపిక చేసింది. ఇక శ్రీకాకుళం-విజయనగరం-విశాఖపట్నం జిల్లాల ఉపాధ్యాయ స్థానానికి అభ్యర్థిని ఎంపిక చేయవలసి ఉంది.. ఇక వైసిపి ఇప్పటి వరకు తమ అభ్యర్థులను ప్రకటించలేదు..

## అమెరికన్లను వణికించిన మరో విమాన ప్రమాదం




**అమెరికా :** ఒకటి తర్వాత మరొకటి అన్న చందంగా అగ్రరాజ్యం అమెరికాలో వరుస విమాన ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. గడిచిన మూడు రోజుల్లో రెండు భారీ విమాన ప్రమాదాలు చోటు చేసుకోవటం.. మరణాలు చోటు చేసుకోవటం తెలిసిందే. తాజాగా మరో విమానం ప్రమాదం చోటు చేసుకుంది. లక్కీగా ఎవరికి ఏమీ కాకపోవటంతో అందరూ గట్టిగా ఊపిరి పీల్చుకున్న పరిస్థితి. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. అసలేం జరిగిందంటే..అమెరికాలోని హ్యూస్టన్ నుంచి న్యూయార్క్ కు వెళ్లే యునైటెడ్ ఎయిర్ లైన్స్ విమానం ప్రమాదానికి గురైంది. అమెరికా కాలమానం ప్రకారం ఆదివారం సాయంత్రం.. (భారత కాలమానం ప్రకారం సోమవారం తెల్లవారుజామున) జార్జిబుష్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఒక విమానం టేకాఫ్ అవుతోంది. దాని రెక్కల్లో ఒకదానిలో మంటలు చెలరేగాయి.దీంతో స్పందించిన విమానాశ్రయ సిబ్బంది.. విమానాన్ని ఆపేసి ప్రయాణికుల్ని విమానం నుంచి దింపేశారు. ఈ క్రమంలో ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి గాయాలుకాలేదని హ్యూస్టన్ ఫైర్ డిపార్ట్ మెంట్ వెల్లడించింది. అయితే.. ఈ ప్రమాద సమయంలో విమాన ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. దీనికి సంబంధించిన వీడియోలు వైరల్ గా మారాయి.

# ప్రపంచ కుబేరుడి చేతికి పెద్దన్న గల్లాపెట్టె తాళం చెవి

**అమెరికా :** మీకెంతో సన్నిహితుడు ఉంటాడు. అతనితో మీకున్న అనుబంధం పెద్దదనే అనుకుందాం. ఆ మాత్రానికే మీ బ్యాంకు ఖాతాల సమాచారాన్ని ఇవ్వటమే కాదు.. ఖర్చు చేసే ప్రతి రూపాయి లెక్క చూసే యాక్సిస్ ఇస్తారా? ఎంత తోపు ఫ్రెండ్ అయినా ఇందుకు ససేమిరా అంటారు. వ్యక్తిగతంగానే ఇలాంటి పరిస్థితి ఉంటే.. ఒక దేశానికి సంబంధించిన చెల్లింపుల వ్యవహారాలన్నింటిని ఒకరి చేతిలో పెట్టటంలో అర్థమేమైనా ఉందా? అన్నది ప్రశ్న. ఇప్పుడు అలాంటి నిర్ణయాన్నే తీసుకుంది ట్రంప్ సర్కారు. సంచలనంగా మారిన ఈ వ్యవహారాన్ని ప్రముఖ మీడియా సంస్థ న్యూయార్క్ టైమ్స్ తన తాజా కథనంలో వెల్లడించింది.అమెరికా ప్రభుత్వ ఖజానా నుంచి జరిగే ప్రతి నగదు చెల్లింపుపై సమీక్ష జరిపే అధికారాన్ని ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ కు దఖల పరుస్తూ నిర్ణయం తీసుకున్నట్లుగా పేర్కొన్నారు. మస్క్ టీంకు ట్రెజరీ పేమెంట్ సిస్టమ్స్ పై యాక్సెస్ చేసే సదుపాయాన్ని కలుగజేయటంపై ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నిర్ణయంతో ఏ మంత్రిత్వ శాఖ అయినా చెల్లించే ప్రతి మొత్తం మస్క్ టీంకు తెలియనుంది. అంతేకాదు.. ప్రభుత్వ పథకాల లబ్ధిదారులకు ఎంతెంత మొత్తాల్ని అమెరికా ప్రభుత్వ ఖజానా నుంచి



చెల్లింపుల వివరాలు ఎప్పటికప్పుడు తెలియజేస్తూ ఉంటారు.ఇలా ప్రభుత్వ చెల్లింపుల విధానానికి సంబంధించిన డేటా మస్క్ చేతికి అందేలా ఎందుకు చేస్తారు? అని ప్రశ్నిస్తున్నారు. అత్యంత రహస్యమైన ప్రభ్వు చెల్లింపుల విధాన డేటా మొత్తం మస్క్ టీం చేతిలో ఉంచటం సరికాదని.. ప్రభుత్వ పథకాలకు సంబంధించిన చెల్లింపులను ఈ టీం కావాలనుకుంటే తొక్కి పెట్టే వీలుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది.రాజకీయ దురుద్దేశంతో చెల్లింపుల విషయంలో అనవసర జోక్యం దేశ ఆర్థిక పరిస్థితి మీద ప్రభావం చూపుతుందన్న ఆందోళనను వ్యక్తం చేస్తూ దేశ ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ కు రాన్ వైడెన్ అనే సెనేటర్ లేఖ రాశారు. ఈ సందర్భంగా మరో అంశం తెర మీదకు వచ్చింది. అమెరికా ఆర్థిక శాఖ తాత్కాలిక ఉప మంత్రిగా పని చేసిన ప్రభుత్వ అధికారి డేవిడ్ లెబ్ రిక్ రాజీనామా వెనుక కూడా.. మస్క్ టీంకు యాక్సిస్ ఇవ్వాలన్న ఒత్తిడి కారణంగానే .. ఆయన రాజీనామా చేసి ఉంటారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ట్రంప్ సర్కారు తీరుపై ఆందోళన వ్యక్తమవుతోంది.

# అస్తిత్వం కోసమే సాంస్కృతిక ప్రదర్శన
## అనుమతి నిరాకరణపై మంద కినుక



**హైదరాబాద్ :** అస్తిత్వం కోసమే తమ సాంస్కృతిక ప్రదర్శన అని, దీనికి అనుమతిస్తే శాంతి భద్రతల సమస్య వస్తుందనడం అన్యాయమని ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. సోమవారం హైదరాబాద్లో ఆయన మీడియాతో మాట్లాడారు. 30 ఏళ్లలో ఎన్నో ఆందోళనలు, సభలు నిర్వహించామని, ఎక్కడ శాంతిభద్రత సమస్య రాలేదని చెప్పారు. చెప్పుల తయారీ, డప్పు వాయిద్యం తమకు వారసత్వంగా వచ్చాయన్నారు. తమ మూలాలు కాపాడుకునేందుకు త్వరలో సాంస్కృతిక కార్యక్రమం చేపడతామన్నారు.ఎప్పుడూ శాంతిభద్రతల సమస్య రాలేదుఎమ్మార్పీఎస్ ఉద్యమం 1994లో మొదలుపెట్టామని, 1996 మార్చిలో మొట్టమొదటి బహిరంగసభనిర్వహించామని మందకృష్ణ మాదిగ తెలిపారు. ఉద్యమ విస్తరణ కోసం మొదటి రెండేళ్లు పనిచేశామని, వర్గీకరణ కోసం హైదరాబాద్లో ఎన్నో ఆందోళనలు, సభలు నిర్వహించామని గుర్తు చేశారు. లక్షల మందిని సమీకరించినా ఎప్పుడూ సమస్య రాలేదని, ఎమ్మార్పీఎస్ ఎప్పుడూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించలేదని స్పష్టం చేశారు. అలా చేస్తే ఇన్నేళ్లు ఉద్యమం నిలబడేది కాదన్నారు. అస్తిత్వం కోసమే తమ సాంస్కృతిక ప్రదర్శన అని, దీనికి అనుమతిస్తే శాంతిభద్రతల సమస్య వస్తుందనడం అన్యాయమన్నారు. ఆరు అంశాలు చూపుతూ అనుమతి నిరాకరిస్తూ నోటీసులు ఇచ్చారన్నారు.

దానికి వివరణ ఇస్తూ మరో వినతిపత్రం ఇస్తామని, గాంధేయ మార్గంలోనే ప్రయాణం కొనసాగిస్తాం. లక్ష డప్పులు, వేయి గొంతుకల కార్యక్రమానికి సీఎం అనుమతి ఇవ్వాలి. ఫిబ్రవరి 7న కార్యక్రమం అనుమతికి మరోసారి వినతిపత్రం ఇస్తామని, గిన్నిస్ బుక్లో చోటు దక్కేలా కార్యక్రమం ఉండబోతోందని మందకృష్ణ మాదిగ అన్నారు.

## మే 2 నుంచి 5 వరకు ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష

**హైదరాబాద్:** తెలంగాణలో ప్రవేశ పరీక్షల షెడ్యూల్ ను ఉన్నత విద్యా మండలి ఇప్పటికే ఖరారు చేసింది. ఏప్రిల్ 29నుంచి మే 5 వరకు ఈఏపీ సెట్ నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 22 నుంచి ఆన్ లైన్ లో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తాజాగా ఉన్నత విద్యామండలి ప్రకటి ంచిం ది.ఏప్రిల్ 29, 30తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలు జరగనున్నాయి. మే 2 నుంచి 5 వరకు ఇంజినీరింగ్ ప్రవేశాల కోసం ఈఏపీ సెట్ జరగనుంది. ఈఏపీ సెట్ పరీక్షలు జేఎన్టీయూ నిర్వహిస్తోంది.




# ఆరుగురు ఎస్సీ గురుకుల పాఠశాల విద్యార్థులు అదృశ్యం




**సూర్యాపేట :** సూర్యాపేట జిల్లాలో ఆరుగురు విద్యార్థుల అదృశ్యం కలకలం రేపుతుంది. అసలు విద్యార్థులు ఎటు వెళ్లారా అని ఉపాధ్యాయులు వెతుకుతున్నారు. అసలు విద్యార్థులు వెళ్లిపోవడానికి గల కారణాలపై ఉపాధ్యాయులు ఆరా తీశారు.అసలు విషయం తెలిసి వారికి ఏం చేయాలో పాలు పోవడం లేదు. వివరాల్లోకి వెళ్తే.. కోదాడ మండలం దోరకుంట సమీ పంలోని నెమలిపురిలోని ఎస్సీ గురుకుల పాఠశాలలో ఆరుగురు విద్యార్థులు కనిపించడం లేదు.రెండు రోజుల క్రితం పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు వీడ్కోలు పార్టీ నిర్వహించారు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## కాంగ్రెస్ ప్రభుత్వంపై
# విసుగొచ్చింది





- తక్షణమే ఆరు గ్యారెంటీలు అమలు చేయాలి
- బీఆర్ఎస్ నాయకులు
- సిద్దిపేట నియోజకవర్గంలో పల్లె పల్లెనా గులాబీ జెండా



**సిద్దిపేట :** కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు విసుగు వచ్చిందని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. మాజీ మంత్రి హరీశ్ రావు పిలుపుమేరకు సోమవారం సిద్దిపేట నియోజకవర్గంలో పల్లె పల్లెనా గులాబీ జెండా కార్యక్రమం నిర్వహించారు. నంగునూరు మండలంలోని అక్కెన పల్లి, గట్లమల్యాల, సంతోష్ నగర్, నారాయణరావుపేట మండల ంలోని జక్కాపూర్, గోపులాపూర్, సిద్దిపేట అర్బన్ మండలంలోని వెల్కటూరు గ్రామాల్లో జెండా పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు హామీఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు, మహిళలు, యువత, వ్యాపారులను మోసాగించిన కాంగ్రెస్ ను ఎండగట్టాలని పిలుపుని చ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, శ్రీకాంత్ రెడ్డి, సోమిరెడ్డి,లింగం గౌడ్,రమేష్ గౌడ్,ముత్యాల కనకయ్య, చంద్రం, మహీపాల్ రెడ్డి,బాలమల్లు,పద్మ,పర్శరాం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట లో ఎమ్మెల్సీ కవిత కు
# ఘన స్వాగతం







- బాగున్నారా అంటూ ఆత్మీయంగా పలకరించిన కవిత

**సిద్దిపేట :** రామగుండంలో పలు వివాహ వేడుకల్లో పాల్గొనేందుకు వెళుతున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బీఆర్ఎస్ నాయకులు సిద్దిపేటలో ఘన స్వాగతం పలికారు. నర్సాపూర్ డబుల్ బెడ్ రూంలో సమీపంలో బీఆర్ఎస్ నాయకులు తడిసిన సుమన్ రెడ్డి, నాగమణిల ఆధ్వర్యంలో మహిళలతో కలిసి ఎమ్మెల్సీ కవితకు స్వాగతం పలికారు. పుష్పగుచ్చాలు ఇచ్చి శాలువాలతో సన్మానించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్సీ కవిత అందరూ బాగున్నారా అంటూ ఒక్కొక్కరిని ఆప్యాయంగా పలకరిం చారు. అందరితో కలివిడిగా ఉంటూ ఒక్కొక్క రిని పలకరిస్తూ ఫోటోలు దిగారు. మళ్లీ వస్తా కలుద్దామంటూ తిరిగి రామగుండం వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షులు పర్వతనేని శ్రీధర్ రావు,బీఆర్ఎస్ నాయకులు తిరుపతి,శ్రీనివాస్,సంతోష్ పాల్గొన్నారు.

## దక్షిణాది రాష్ట్రాలపై బీజేపీది
# సవతితల్లి ప్రేమ

- ఎనిమిది మంది బీజేపీ ఎంపిలు కలిసి తెచ్చింది గుండు సున్న
- తెలంగాణ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి
- డీసీసీ అధ్యక్షుడు తుంకుంట నర్సారెడ్డి
- సిద్దిపేటలో నరేంద్ర మోడీ, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ దిష్టిబొమ్మలు దగ్ధం





**సిద్దిపేట :** కేంద్ర ప్రభుత్వం దక్షిణాది రాష్ట్రాలపై సవతి తల్లి ప్రేమ చూపుతుందని డీసీసీ అధ్యక్షుడు తూముకుంట నరసారెడ్డి విమర్శించారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు నిధులు కేటాయించక పోవడాన్ని నిరసిస్తూ సిద్దిపేటలో కాంగ్రెస్ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. సిద్దిపేట అంబేద్కర్ సర్కిల్ వద్ద ప్రధాని నరేంద్ర మోడీ, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ దిష్టిబొ మ్మలు దగ్ధం చేశారు. రోడ్డుపై బైఠాయిం చి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం సిద్దిపేట నియోజకవర్గ ఇన్ చార్జి పూజల హరికృష్ణ, మక్సుద్ తో కలిసి ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రజలు ఎనిమిది మంది బీజేపీ ఎంపీలను గెలిపిస్తే వారు రాష్ట్రాని కి తెచ్చింది ఏమీ లేదని మండిపడ్డారు. తోటి తెలుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ కు, తెలంగాణ కు కేటాయించిన నిధులను చూస్తే తెలంగాణపై బీజేపీ వైఖరి ఏంటో ప్రజలకు అర్థమవుతుం దన్నారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి బడ్జెట్ లో తెలంగాణపై వివక్ష చూపుతోం దని, అధికారంలో ఉన్నప్పుడు కేంద్ర ప్రభు త్వాన్ని ఏమీ అడగని బీఆర్ఎస్ ఇప్పుడు విమ ర్శలు చేయడం ఏంటని ప్రశ్నించారు. గత పది సంవత్సరాల లో బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు ఎన్ని నిధులు కేటాయించిందో చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్ర బడ్జెట్ ను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్ర మాలు చేపట్టడం జరిగిందన్నారు.

ఇకనైనా తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్రం ప్రత్యేక నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్, కౌన్సిలర్లు పయ్యావుల ఎల్లం, సాకి ఆనంద్,అలకుంట మహేందర్, బుచ్చిరెడ్డి, రియాజ్,నాయకులు, తాడూరు శ్రీని వాస్ గౌడ్,బొమ్మల యాదగిరి, జిల్లా అధ్యక్షు రాలు ముద్దం లక్ష్మీ,సనా,కవిత, కలీం,గోపి, గూడూరు శ్రీనివాస్,తప్పెట శంకర్, అక్బర్,గా యాజ్,సందీప్, నాయకులు పాల్గొన్నారు.

## ఈ నెల 8న సిద్దిపేటలో
# జాతీయ వార్షిక సదస్సు



- "తెలుగు సాహిత్యం-అంబేద్కర్ ప్రభావం"అంశంపై సదస్సు
- ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక ప్రతినిధుల వెల్లడి
- సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో కరపత్రం ఆవిష్కరణ

**సిద్దిపేట :** సిద్దిపేటలోని విపంచి అడిటోరియంలో ఈ నెల 8, 9వ తేదీలలో జాతీయ వార్షిక సదస్సు నిర్వహిస్తున్నామని ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక ప్రతినిధులు అనిశెట్టి రజిత, కాత్యాయని విద్మహే, రామలక్ష్మి, శాంతి ప్రబోధ, షహనాజ్ బేగం లు తెలిపారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో సోమవారం కార్యక్రమం కరపత్రికను వేదిక ప్రతినిధులు ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక రెండు తెలుగు రాష్ట్రాలను కలుపుకొని రచయితలను సమీకరించి జ్ఞాన చైతన్యాల విస్తరణకు అవసరమైన అధ్యయనాలు చేస్తుందని తెలిపారు. సిద్దిపేటలోని విపంచి నిలయంలో నిర్వహించే జాతీయ వార్షిక సదస్సు తెలుగు సాహిత్యం అంబేద్కర్ ప్రభావం అనే అంశం మీద జరుగుతుందన్నారు. ఈ సదస్సులో నందిని సిద్ధారెడ్డి, అల్లం నారాయణ, ఆచార్య మధు జ్యోతి, జిలకర శ్రీనివాస్ లతో పాటు రెండు రాష్ట్రాల ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక నాయకులు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా కవి సమ్మేళనం, గేయాలు, ఉపన్యాసాలు ఉంటాయని, సాహితీవేత్తలు, అంబేద్కర్ వాదులు, సామాజికవేత్తలు, విలేకరులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# కాంగ్రెస్‌లో పరిణామాలపై ఇప్పుడే చెప్పలేను

## సమయం వచ్చినప్పుడు వెల్లడిస్తా: జగ్గారెడ్డి



**హైదరాబాద్,ఫిబ్రవరి 3:** తెలంగాణ రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాలపై సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్యేలు మీటింగ్ పెట్టినట్టు వార్తలు వచ్చాయి.. కొన్ని విషయాలు ఇప్పుడే షేర్ చేయలేను.. సమయం సందర్భం వచ్చినప్పుడు చెప్తాను అన్నారు. పరిస్థితి చూస్తే ఇబ్బంది అనిపించినా బయటకు చెప్పలేనని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ చెప్పినప్పటి నుంచి పార్టీ అంతర్గత విషయాలు మాట్లాడటం లేదు.. ఇక, కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రులకు స్వేచ్ఛ ఎక్కువ ఉంటుంది.. ఇంపా÷-టŋ÷ంట్ అయితే, సీఎం జోక్యం చేసుకుంటారు అని ఆయన వెల్లడించారు. మంత్రులకు స్వేచ్ఛ ఇవ్వాలనే ఆలోచనతో సీఎం ఉన్నట్టు ఉంది.. ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి వచ్చినా ఇలాంటి ఇబ్బందులు ఉంటాయి.. నేను నిర్ణయం తీసుకునే ప్రోటోకాల్ పరిధిలో లేను.. కేవలం పార్టీ పరిధిలో ఉన్నాను అని జగ్గారెడ్డి తేల్చి చెప్పారు. ఇక, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ దీపా దాస్ కి కానీ, పీసీసీ చీఫ్ కి కానీ సలహాలు ఇచ్చే ప్రోటోకాల్ లో లేను అని జగ్గారెడ్డి తెలిపారు. ప్రభుత్వం బద్నాం కావొద్దు.. పార్టీ ఇబ్బంది పడొద్దు.. ఇంకా నాలుగేళ్ల సమయం ఉంది మాకు.. ఏ పార్టీ అధికారంలో ఉన్నా.. చిన్న చిన్న సమస్యలు వస్తుంటాయి.. ప్రభుత్వంలో ఏ పార్టీ ఉన్నా.. పాలనతో పాటు ఎమ్మెల్యేలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఎమ్మెల్యేలను ప్రభుత్వం కాన్ఫిడెన్స్ లోకి తీసుకోవాలి.. ఓడిపోయిన వాళ్ళను పార్టీ నాయకత్వం చూసుకోవాలి అని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి కోరారు.

# ఫిబ్రవరి 14న స్కూల్స్ కు సెలవు



**హైదరాబాద్ :**షబ్-ఎ-బరాత్ సందర్భంగా తెలంగాణ సర్కారు ఫిబ్రవరి 14న సెలవు ప్రకటిం చింది. ఇస్లామిక్ క్యాలెండర్ లో ఎనిమిదవ నెల అయిన షాబాన్ 15వ తేదీన జరుపుకునే షబ్-ఎ-బరాత్ కు తెలంగాణ ప్రభుత్వం సెలవు ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వం తన క్యాలెండర్ లో ఫిబ్రవరి 14న షబ్-ఎ-బరాత్ కు సెలవు ప్రకటించినప్పటికీ.. దానిని సెలవుదినంగా కాకుండా ఆప్షనల్ హాల్ డే కింద చేర్చింది. షబ్-ఎ-బరాత్ అనేది ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లింలందరికీ పవిత్రమైన రోజు. చంద్రుడు ఇప్పటికే కనిపించినందున వచ్చే శుక్రవారం(ఫిబ్రవరి 14) సెలవు దినంగా పాటించనున్నారు.షబ్-ఎ-బరాత్"క్షమాపణ రాత్రి" అని కూడా పిలువబడే షబ్-ఎ-బరాత్‌ను ప్రపంచవ్యాప్తంగా ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారు. ఈ రోజున మసీదులను దీపాలతో అలంకరిస్తారు. రాత్రంతా జాగారాలు చేస్తూ ప్రార్థనలు చేస్తారు. సాయంత్రం వేళల్లో చాలా మంది తమ ప్రియమైన వారి సమాధులను సందర్శిస్తారు. కొందరు షబ్-ఎ-బరాత్ రోజున ఉపవాసం ఉంటారు.ఫిబ్రవరిలో సెలవుల జాబితాఆప్షనల్ హాలిడేస్ ఏంటంటే.. వసంత పంచమి (ఫిబ్రవరి 3), షబ్-ఎ-బరాత్ (ఫిబ్రవరి 14) కాగా..

ఫిబ్రవరి 26న మహాశివరాత్రి సందర్భంగా ఒక సాధారణ హాలిడే ఉంది. శివరాత్రి రోజున పాఠశాలలకు సెలవు ఇవ్వ బడుతుంది. సాధారణంగా, తెలంగాణలోని మైనారిటీ విద్యా సంస్థలు షబ్-ఎ-బరాత్ తర్వాత రోజు సెలవును పాటిస్తాయి.

# చేనేత కార్మికులకు గుడ్ న్యూస్
## తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం



**హైదరాబాద్ :**తెలంగాణ రాష్ట్ర సర్కారు చేనేత కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కొత్త పథకాన్ని ప్రవేశపెట్టేందుకు సన్నాహాలు చేస్తున్నట్లుగా తెలిసింది. "వర్కర్ టూ ఓనర్" పేరుతో ఈ పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. ఇటీవల రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ ఈ పథకం అమలుపై హైదరాబాద్ లో ప్రత్యేకంగా సమావేశమై చర్చించారు. ఈ పథకంలో భాగంగా గతంలో నిర్మించిన వీవింగ్ షెడ్లలో పవర్ లూమ్స్ ను ఏర్పాటు చేసి అర్హులైన లబ్ధిదారులకు అందజేయనున్నారు. తొలుత ఈ పథకాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేసేందుకు సిరిసిల్ల జిల్లాను ఎంచుకున్నారు. ఆ జిల్లాలో 5 వేల మంది నేత కార్మికులు ఉండగా.. 2 వేల మంది పేదరికంలో ఉన్నట్లుగా అధికారులు గుర్తించారు.తొలి దశలో 1,104 మంది కార్మికులను ఎంపిక చేసి వారిని ఓనర్లుగా మార్చేందుకు ప్రణాళికలను రూపొందించారు. ఇందులో ఒక్కో యూనిట్ విలువ రూ.8లక్షలు ఉండగా.. అందులో 50 శాతం సబ్సిడీ, 40 శాతం బ్యాంక్ లోన్, 10శాతం లబ్ధిదారుడు చెల్లించేలా ప్రణాళికలు రూపొందించాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించినట్లుగా తెలుస్తోంది.ఎన్నికల కోడ్ ముగిశాక "వర్కర్ టూ ఓనర్" పథకాన్ని ప్రారంభించే అవకాశం ఉందని టెస్కో జనరల్ మేనేజర్ అశోక్ రావు వెల్లడించారు. ప్రభుత్వ ఆదేశాలతో కార్మికుల ఎంపిక ప్రక్రియ వేగంగా జరుగుతున్నట్లు తెలిపారు. పవర్ లూమ్స్ సరఫరా కోసం ప్రభుత్వం కొన్ని కంపెనీలతో ప్రభుత్వం చర్చలు జరుపుతోందన్నారు. మరో వారంలో ఈ విషయంపై పూర్తిస్థాయిలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# వీడిన గురుకుల విద్యార్థుల మిస్సింగ్ మిస్టరీ



**సూర్యాపేట జిల్లా :**తెలంగాణ రాష్ట్రంలోని సూర్యాపేట జిల్లా కోదాడ మండలం దొరకుంట సమీపంలోని నెమలిపురి సాంఘీక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో ఆరుగురు పదవ తరగతి విద్యార్థులు అదృశ్యమైన ఘటన కలకలం రేపింది. విద్యా సంవత్సరం ముగింపు సందర్భంగా గురుకులంలో ఉపాధ్యాయులు వీడ్కోలు పార్టీ నిర్వహించారు. ఈ సందర్భంగా కొందరు విద్యార్థులు మద్యం సేవించి పార్టీకి హాజరయ్యారు. వారి ప్రవర్తనతో తోటి విద్యార్థులతో గొడవ జరిగింది. ఈ విషయాన్ని ఉపాధ్యాయులు గమనించి వారిని మందలించారు.ఉపాధ్యాయుల మందలింపుతో మనస్థాపానికి గురైన ఆరుగురు విద్యార్థులు పాఠశాల నుంచి అదృశ్యమయ్యారు. ఈ ఘటనపై భయాందోళనకు గురైన గురుకుల సిబ్బంది స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు పట్టణంలోని సీసీ కెమెరాలను పరిశీలించారు. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా విద్యార్థులు విజయవాడకు వెళ్లినట్లు గుర్తించారు.విద్యార్థుల ఆచూకీ గుర్తించిన పోలీసులు వెంటనే విజయవాడకు వెళ్లి, అదృశ్యమైన భాను ప్రకాశ్, నాగ వంశీ, వికాస్, జగన్, యువరాజ్, అజయ్‌లను క్షేమంగా పాఠశాలకు తిరిగి తీసుకొచ్చారు. అనంతరం విద్యార్థులకు ప్రత్యేక కౌన్సిలింగ్ అందించి, వారి మానసిక పరిస్థితిని మెరుగుపరిచే చర్యలు చేపట్టారు. విద్యా ర్థులను తిరిగి ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల సంరక్షణలో అప్పగించడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

# కూటమి నేతలపై ఈసీకి వైసీపీ ఫిర్యాదు..

**ఎన్టీఆర్ జిల్లా :**మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో పదవుల కోసం జరుగుతున్న ఎన్నికల్లో కూటమి నేతలు అరాచకాలు సృష్టిస్తున్నారని వైసీపీ పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్, ప్లానింగ్ కమిషన్ మాజీ ఉపాధ్యక్షుడు మల్లాది విష్ణు, విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి లు ఆరోపించారు. ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా నాయకులను ప్రలోభ పెడుతూ, మాట వినని వారినిభయపెట్టి పదవులు కైవసం చేసుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలపై దాడులు జరుగుతుంటే పోలీసులు మాత్రం మౌనంగా ఉండడం దారుణమన్నారు. తిరుపతి, హిందూపురం, నెల్లూరు మున్సిపల్ ఎన్నికల్లో వైయస్ఆర్‌సీపీ కార్పొరేటర్లపై దాడికి తెగబడ్డారని, దాంతో ఏడు మున్సిపాలిటీలు, మూడు కార్పొరేషన్‌లో జరుగుతున్న ఎన్నికలను వాయిదా వేయాలని వైయస్ఆర్‌సీపీ నేతలు కోరారు.విజయవాడ బందర్ రోడ్‌లోని రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యాలయంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్నిని కలిసిన ఎన్టీఆర్ జిల్లా వైయస్ ఆర్‌సీపీ అధ్య క్షుడు దేవినేని అవినాష్,



మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి అంకంరెడ్డి నారాయణమూర్తి తదితరులు వినతిపత్రాన్ని అందజేశారు.ఈసందర్భంగా దేవినేని అవినాష్ మాట్లాడుతూ తిరుపతిలో ఎన్నికలు జరగకుండా టీడీపీ నేతలు దాడి చేసారని ఆరోపించారు. ఎన్నికల్లో ప్రత్యేక అధికారిని నియమించాలని ఇటీవల ఎన్నికల కమిషనర్ ను కలిసి ఫిర్యాదు చేసామని, భయపెట్టి, బతిమాలి, ప్రలోభపెట్టి ఎన్నికల్లో గెలవాలని టీడీపీ నేతలు చూస్తున్నారని విమర్శించారు. టెంపుల్ సిటి తిరుపతిలో ఇలాంటి ఘటనలు జరగడం దురదృ ష్టకరమన్నారు. తిరుపతిలో ప్రభుత్వ వైఫల్యం వల్ల జరిగిన మరణాల ఘటన మర్చిపోకముందే దాడుల సంస్కృతిని తెరపైకి తెచ్చారన్నారు. ఎన్నికలు జరుగుతున్న చోట భద్రత కల్పించాలని డీజీపీని ఆదేశించాలనన్నారు.

# ధరణిలో పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలి : ట్యాంక్ ఎక్కి రైతుల నిరసన

**కేసముద్రం, ఫిబ్రవరి 03:** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం నారాయణపురం రైతులకు ఎంజాయిమెంట్ సర్వే ప్రకారం 'ధరణి'లో పట్టాదారు పాస్ పుస్తకాలు ఇప్పించాలంటూ సోమవారం కేసముద్రం తహసీల్దార్ కార్యాలయం ఆవరణలోని వాటర్ ట్యాంక్ ఎక్కి రైతులు నిరసన తెలిపారు.నారాయణపురం రైతులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నారాయణపురం గ్రామంలో 60ఏళ్లుగా సాగుచేస్తున్న వ్యవసాయ భూములను కొత్త రెవెన్యూ గ్రామంగా 31, మేలో కేసముద్రం మండలం 2018లో ఏర్పడిన సమయంలో భూ రికార్డుల ప్రక్షాళనలో 43 సర్వే నెంబరులో మొత్తం 1827 ఎకరాలుండగా, అందులో 222 ఎకరాలు పట్టా భూమినీ, 1605 ఎకరాల భూమి రిజర్వు ఫారెస్ట్ గా పేర్కొంటూ అప్పటి రైతుల పట్టాలను రద్దు చేశారు. 2021 ఫిబ్రవరి 9న అటవీశాఖ తమ భూములకు క్లియరెన్స్ ఇచ్చారు. 2021, జూన్ లో గత ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో సర్వే నెంబర్లు 145 నుండి 185 వరకు ఉన్న 1639 ఎకరా భూముల్లో ఎంజాయిమెంట్ 'ధరణి'లో చేర్చాలని సీసీఎల్ఎకు



లేఖలు రాసినప్పటికీ స్పందించకపోతే నారాయణపురం రైతులందరూ 13, సర్వేను నిర్వహించగా 9, జూన్, 2021-18, ఆగస్టు, 2021 జిల్లా కలెక్టరు నారాయణపురాన్ని ఏప్రిల్, 2022న ధరణిలో తమ గ్రామాన్ని చేర్చాలని నిరవధిక రిలే నిరాహార దీక్షలు చేపట్టామన్నారు.మిగిలిన సుమారు 1000 ఎకరాల్లోని 700మంది రైతులకు ఎంజాయ్ మెంట్ సర్వే ప్రకారం పట్టాదారు పాస్ పుస్తకాలు రావాల్సిఉంది.ఇటీవలే రాష్ట్ర సచివాలయం ముట్టడికి నారాయణపురం రైతులు వెళ్లగా, రెవెన్యూ శాఖ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పందించి రైతు పేరు, తండ్రి పేరు అడవి గా నమోదు చేసిన వివరాలను జీవో నెంబర్ 94ను జారీ చేసి తొలగింపజేశారు. దీంతో శేత్వార్ తగ్గి పట్టాపాస్ పుస్తకాలు జారీ చేసేందుకు అవకాశం ఏర్పడింది.ఇటీవలె అసెంబ్లీలో నారాయణపురం భూ సమస్యను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రస్తావిస్తూ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. నెలలు గడుస్తున్నప్పటికీ జారీ చేసే అవకాశం ఉన్నప్పటికీ సీసీ ఎల్ల కమిషనర్, ప్రిన్సిపల్ సెక్రటరీ, జిల్లా కలెక్టర్ ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదన్నారు. ఏడు సంవత్సరాలుగా పట్టాపాస్ పుస్తకాలు జారీ చేయడంలో జాప్యం చేయడం వల్ల ఈసారితో కలిపి 12సార్లు రైతుబంధు రూ.15కోట్లు నష్టపోయామన్నారు. ఇప్పటికైనా తమరు ప్రత్యేక చొరవ తీసుకొని ఎంజాయిమెంట్ సర్వే నివేదిక ప్రకారం పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేసి, రైతుబంధు, రైతు భీమా పథకాలను వర్తింపజేయాలని కోరుతున్నామన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో పెరిగిన ఎండలు
## శివరాత్రి తర్వాత ఇక చుక్కలే

**హైదరాబాద్ :**సంక్రాంతి పండగవేళ చలి గజగజా వణికిస్తుంది... కానీ ఈసారి మాత్రం వాతావరణం సాధారణంగానే వుంది. జనవరిలో అత్యంత తక్కువ ఉష్ణోగ్రతలేం నమోదు కాలేదు... ఇకపై నమోదయ్యే అవకాశాలు లేవు. సాధారణంగా ఫిబ్రవరిలో మెల్లగా చలి తగ్గుతూ వచ్చి వేడి పెరుగుతుంది... శివరాత్రికి తర్వాత అంటే మార్చ్ లో వేసవి ప్రారంభం అవుతుంది. కానీ తెలంగాణలో మరీముఖ్యంగా హైదరాబాద్ లో ఇప్పుడే వేసవి వాతావరణం కనిపిస్తోంది. హైదరాబాద్ లో ఉష్ణోగ్రతలు రోజురోజుకు మరింత పెరుగుతున్నారు. ఫిబ్రవరిలోనే పగటిపూట సూర్యుడు భగభగమంటున్నాడు... దీంతో ప్రజలు భయట తిరిగేందుకు భయపడుతున్నారు. ఇక రాత్రి సమయంలో ఉక్కపోత పెరిగింది... ఏసి, కూలర్లు, ఫ్యాన్ల వినియోగం పెరిగిపోయింది. ఇప్పుడే పరిస్థితి ఇలావుంటే నడి వేసవిలో ఎండలు ఇంకే స్థాయిలో వుంటాయోనని ప్రజలు భయపడిపోతున్నారు.తెలుగు రాష్ట్రాల్లో అప్పుడే సూరీడు ఎరుపెక్కడం ప్రారంభించాడు... సాధారణంగా మార్చిలో మొదలయ్యే ఎండలు మేలో తీవ్రస్థాయికి



చేరుకుంటాయి. కానీ ప్రస్తుతం ఇంకా శీతాకాలం ముగియనేలేదు వాతావరణం పూర్తిగా మారిపో యింది. పగటిపూట ఎండలు మండిపోతున్నాయి. తెలంగాణతో పాటు ఆంధ్ర ప్రదేశ్ లోనూ ఇదే పరిస్థితి వుంది. తెలంగాణ రాజధాని హైదరాబాద్ లో అయితే పరిస్థితి మరీ దారుణంగా వుంది. అసలే నగరం కాంక్రీట్ జంగిల్ లా మారడం, భారీ వాహనాల రాకపోకలతో ఏర్పడే పొల్యూషన్ కారణంగా సాధారణంగానే వాతావరణం వేడిగా వుంటుంది. దీనికి తోడు ఇప్పుడు ఎండలు కూడా తొందరగానే ప్రారంభం కావడంతో రాబోయే నాలుగైదు నెలలు నగరవాసులకు ఇబ్బంది తప్పదు. పరిస్థితి చూస్తుంటే ఈసారి సన్ స్ట్రోక్ గట్టిగా తగలడం ఖాయంగా కనిపిస్తోంది. హైదరాబాద్ లో ఇప్పుడే పగటిపూట 34 నుండి 37 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు కనిపిస్తున్నాయి. రాత్రి సమయంలో 13 నుండి 22 డిగ్రీలు నమోదవుతున్నాయి. ఇది సాధారణంగా ఎండాకాలంలో నమోదయ్యే ఉష్ణోగ్రతలు. రాబోయే మూడు నాలుగు రోజులు ఎండలు మరింత పెరిగి ఉష్ణోగత్రలు 2 నుండి 3 డిగ్రీలు పెరిగే అవకాశం వుందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. వాతావరణ మార్పుల నేపథ్యంలో హైదరాబాద్ లో విద్యు త్ వినియోగం మెల్లిగా పెరుగుతోంది. ఇన్నిరోజులు ఏసీలు, కూలర్లు, ఫ్యాన్లు బంద్ వుం దేవి కాబట్టి విద్యుత్ వినియోగం తక్కువగా వుండేది... కానీ ఇప్పుడు ఉష్ణోగ్రతలు పెరగడంతో వాటి వాడకం పెరిగింది. దీం తో విద్యుత్ వినియోగమే చెబుతోంది.

# మానస సరోవర్ టూర్ యాత్రకు
## సన్నాహాలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

**భారత్-చైనా :**భారతీయులు ప్రతిష్ఠాత్మకంగా భావించే కైలాస మానస సరోవర్ యాత్ర మళ్లీ ప్రారంభం కాబోతోంది. దీనికి సంబంధించి భారత్-చైనా కలిసి ఓ నిర్ణయం తీసుకున్నాయి. కరోనా కారణంగా కైలాస మానస సరోవర్ యాత్ర ఆగిపోయింది. ఆ తర్వాత.. రెండు దేశాల మధ్య సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులతో ఇన్నేళ్ల పాటు ఈ పవిత్ర యాత్రను నిర్వహించ లేదు. అయితే.. కొన్నేళ్లుగా భారత్-చైనా మధ్య నెలకొన్న వివాదాలు.. ఈ మధ్యకాలంలో తగ్గుముఖం పడుతున్నాయి. దాంతో.. రెండు దేశాల మధ్య మళ్లీ స్నేహపూర్వక సంబంధాలు బలపడుతున్నాయి. ఈ క్రమంలోనే.. భారత్-చైనా మధ్య కీలక నిర్ణయాలు కొలిక్కి వచ్చాయి. రాబోయే వేసవిలో కైలాస మానస సరోవర్ యాత్రను తిరిగి ప్రారంభించాలని రెండు దేశాలు నిర్ణయించాయి. అయితే.. హిమాలయాల్లో కొలువైన కైలాస పర్వతానికి ఎలా చేరుకోవాలి? సాక్షాత్తూ ఆ శివుడే కొలువై ఉన్నాడని నమ్మే ప్రదేశాన్ని ఎలా దర్శించుకోవాలి? దేవతలు స్నానమాచరిస్తారని భావించే.. పవిత్ర మానస సరోవర్ సరస్సుకి ఎలా చేరుకోవాలి? అనేది మరోసారి చర్చనీయాంశంగా మారింది.అడుగడుగునా ఆధ్యాత్మికత..చార్ ధామ్ యాత్ర, అమర్‌నాథ్ యాత్రల మాదిరిగానే కైలాస మానస సరోవర్ యాత్రకు కూడా దేశంలో ఎంతో ప్రాముఖ్యత ఉంది. ముఖ్యంగా ఇది హిందువులు, బౌద్ధులు, జైన భక్తులకు అత్యంత



ప్రముఖమైన, గౌరవ ప్రదమైన యాత్ర. హిమాలయాల్లో నెలవైన కైలాస పర్వతం.. ఈ ప్రపంచంలోనే అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు. ఈ మొత్తం భూమికి ఆధ్యాత్మిక కేంద్రంగా కైలాస పర్వతం ప్రసిద్ధి చెందింది. ప్రపంచవ్యాప్తంగా అనేక మంది యాత్రికులు, యోగులు దీన్ని సందర్శిస్తారు. పూజిస్తారు. ముఖ్యంగా ఆ పరమశివుని మోక్షానికి అత్యంత పవిత్రమైన యాత్రగా పరిగణిస్తారు. కైలాస పర్వతం కొలువైన ప్రాంతం మొత్తం ఆధ్యాత్మిక శక్తితో నిండిపోయి ఉంటుందని నమ్ముతారు. ..అది సాధారణ శిఖరం కాదు..భారత ప్రజలకు కైలాస పర్వతం ఓ సాధారణ శిఖరం కాదు. ప్రధానంగా హిందువులంతా కైలాస పర్వతాన్ని శివుని నివాసంగా భావిస్తారు. శివపార్వతులు అక్కడే ఉంటారని నమ్ముతారు. అందుకోసమే.. హిందూ మతంలో కైలాస పర్వతానికి ఇంతటి ప్రాముఖ్యత ఉంది. జైన మతం ప్రకారం తొలి జైన తీర్థంకరుడు మోక్షం పొందిన ప్రదేశం కైలాసం. బౌద్ధమతంలో కైలాస పర్వతంపైనే బుద్ధుడు నివసిస్తుంటాడని నమ్ముతారు. టిబెట్‌లో బౌద్ధమతానికి పూర్వం ఉన్న బాన్ మతం కూడా.. ఈ ప్రాంతం మొత్తం ఆధ్యాత్మిక శక్తికి స్థానం అని నమ్ముతుంది. అందుకోసమే.. కైలాస పర్వతాన్ని నాలుగు మతాల వారు అత్యంత పవిత్రమైన స్థలంగా భావిస్తారు. సముద్ర మట్టానికి 22 వేల అడుగుల ఎత్తులో..సముద్ర మట్టానికి 22 వేల అడుగుల ఎత్తులో ఓ రాతి పిరమిడ్‌లా కనిపించే శిఖరమే కైలాస పర్వతం. ఎప్పుడూ మంచుతో కప్పి ఉండే ఈ పర్వతం అచ్చం శివలింగంలా కనిపిస్తుంటుంది. ఈ పర్వతం.. స్వయంభువు అని నమ్ముతారు. ఈ పర్వతాన్ని దర్శించుకునేందుకు వెళ్లే యాత్రికులు అక్కడ కైలాస పరిక్రమ్ ఆచారాన్ని పాటిస్తారు. ఈ శిఖరం చుట్టూ చేసే ప్రదక్షిణనే కైలాస పరిక్రమ్‌గా పిలుస్తారు. ఈ ప్రదక్షిణ పూర్తి చేసేందుకు 2 నుంచి 3 రోజులు పడుతుంది.అదృష్టం, దేవుని ఆశీస్సులు లభిస్తాయని..కైలాస పరిక్రమ్ పూర్తి చేయడంతో జీవితంలో అదృష్టం, ఆ దేవుని ఆశీస్సులు లభిస్తాయని భక్తులు నమ్ముతారు. దీన్ని ఆనుకొనే మానస సరోవరం సరస్సు ఉంటుంది. ఇది.. స్వచ్ఛతకు, మోక్షానికి మూలంగా పరిగణిస్తారు.

# కనకదుర్గమ్మ ఆలయంలో పూర్ణాహుతి

**విజయవాడ :** శ్రీ క్రోధి సంవత్సర మగశుద్ధి పంచమి సందర్భంగా సరస్వతి దేవి అలంకరణలో కనకదుర్గమ్మ వారు భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ పంచమి సందర్భంగా సోమవారం విజయవాడలోని అందరికీలాద్రిపై ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో కొలువైయున్న కనకదుర్గమ్మ సరస్వతీ దేవిగా ప్రత్యేక అలంకరణలో భక్తులను కనువిందు చేశారు. జ్ఞానప్రదాయని వాగ్దేవి అయిన సరస్వతి దేవిని పూజిస్తే జ్ఞాన సిద్ధి కలిగి చైతన్యవంతులవుతారని వేదాలు చెబుతున్నాయి.సరస్వతి దేవి అలంకరణలో ఉన్న కనకదుర్గమ్మను దర్శించుకునేందుకు సాధారణ



భక్తులతో పాటు విద్యార్థులు పెద్ద ఎత్తున కొండకు తరలివచ్చారు. స్కూల్, కళాశాల యూనిఫాంలో వచ్చిన విద్యార్థులకు దేవస్థానం అధికారులు ఉచితంగా దర్శనభాగ్యాన్ని కల్పించారు. వీరి కోసం ప్రత్యేక క్యూలైన్లను సైతం ఏర్పాటు చేశారు. అమ్మవారి దర్శనం అనంతరం విద్యార్థులకు పెన్ను, అమ్మవారి ప్రతిమ, రక్ష, లడ్డు ప్రసాదాన్ని ఉచితంగా అందజేశారు.దేవస్థానంలో కొత్తగా నిర్మించిన యాగశాలలో రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్, ఆలయ కార్యనిర్వహణ అధికారి రామచంద్ర మోహన్ ఆధ్వర్యంలో పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india
News9India_
news9telugudaily

## రాష్ట్ర దళిత సంఘాల నాయకులు మంది పాల్ వెంకట్ ఆధ్వర్యంలో మందిపాల్ గ్రామ నూతన ఎమ్మార్పీఎస్ కమిటీ ఎన్నిక



**వికారాబాద్ జిల్లా ఫిబ్రవరి 3 పరిగి :** చౌడాపూర్ మండల పరిధిలోని మందిపాల్ గ్రామంలో రాష్ట్ర దళిత సంఘాల నాయకులు వెంకట్, చౌడపూర్ మండల ఎమ్మార్పీఎస్ కమిటీ అధ్యక్షుడు మొగుళ్ళపల్లి మొగులయ్య,మండల అంబేద్కర్ యువజన సంఘాల అధ్యక్షులు పరిగి అశోక్ మండల ప్రధాన కార్యదర్శి కుమార్ ఆధ్వర్యంలో మందిపాల్ గ్రామ నూతన ఎమ్మార్పీఎస్ కమిటీ అధ్యక్షుడిగా కోస్గి మొగులయ్యను, ఉపాధ్యక్షుడిగా భవాని కుమార్ ను,ప్రధాన కార్యదర్శిగా పుట్టపాటి నరసింహులును కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకున్నా మందిపాల్ ఎమ్మార్పీఎస్ కమిటీ అధ్యక్షుడు మొగులయ్య మాట్లాడుతూ లక్ష డప్పులు వెయ్యి గొంతుకల సభను భారీ ఎత్తున చౌడాపూర్ మండల కేంద్రం నుంచి తరలివెళ్లి విజయవంతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ఎమ్మార్పీఎస్ కమిటీ అధ్యక్షులు పండుగ నరసింహులు,మల్కాపూర్ తిరుపతయ్య,కొత్తపల్లి వెంకటయ్య, చాకల్ పల్లి మాసయ్య, శ్రీనివాస్,మొగుళ్ళపల్లి వెంకటేష్,లింగంపల్లి జగదీష్, చౌడాపూర్ ప్రభు,భరత్,వీరాపూర్ మల్కయ్య, మందిపాల్ అంబేద్కర్ యువజన సంఘాల సభ్యులు శివకుమార్,శ్రీనివాస్,రాజు,వివిధ గ్రామాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తులూరులోఘనంగా బోనాలు



**నారాయణఖేడ్ డివిజన్ రిపోర్టర్ పెద్ద శంకరంపేట ఫిబ్రవరి 3.** పెద్ద శంకరంపేట మండలంలోని ఉత్తులూరు గ్రామంలో గౌడ సంఘ ఆధ్వర్యంలో సోమవారం ఎల్లమ్మ తల్లికి ఘనంగా బోనాలు నిర్వహించారు మండలంలోని ఉత్తులూరు గ్రామంలో ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం బోనాల పండుగను వైభవంగా నిర్వహించారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో ఇంటింట్లో నుంచి మహిళలు బోనాలను ఊరేగించారు. డప్పు వాయిద్యాలు, శివసత్తుల నృత్యాల నడుమ ఊరేగింపు కోలాహలంగా జరిగింది. అనంతరం ఎల్లమ్మ ఆలయానికి బోనాలు, తీసుకెళ్లి ప్రదక్షిణలు చేసి అమ్మవారికి సమర్పించారు. మహిళలు ప్రత్యేక పూజలు చేసి ఒడిబియ్యాలు సమర్పించారు. ఈ కార్యక్రమాల్లో గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.లోని ప్రియాంక కాలనీలో నూతనంగా నిర్మించిన పోచమ్మ తల్లి దేవాలయం ఆలయానికి ఆదివారం సాయంత్రం ఘనంగా మహిళలు బోనాలు సమర్పించారు.. ఈ సందర్భంగా మహిళలు బోనాలు నెత్తిన ఎత్తుకొని భాజా భజంత్రీలతో కాలనీలో ఊరేగింపుగా వచ్చి నూతనంగా నిర్మించిన పోచమ్మ తల్లి అమ్మవారికి బోనాలను సమర్పించారు.. పలువురు మహిళలు భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం.. తదితర సామాగ్రిని సమర్పించారు.. అమ్మవారికి ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కాలనీవాసులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి శిశు మందిరంలో సామూహిక అక్షరాభ్యాసం



**నారాయణఖేడ్ డివిజన్ పెద్ద శంకరంపేట ఫిబ్రవరి 03':** వసంత పంచమి పురస్కరించుకుని మండల కేంద్రమైన పెద్ద శంకరంపేట సరస్వతి శిశు మందిరం తో పాటు అంగ న్వాడీ కేంద్రాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని అధ్యాపక బృందం ఘనంగా నిర్వహి ంచారు సోమవారం చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. శిశు మందిర్ పాఠశా ల ఆవరణలో హోమం నిర్వహించిన వేద పండితులు సరస్వతి మాతను ఆవాహింపజేసి చిన్నారు లకు అక్షరాభ్యాస కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు వేద పండితుల సమక్షంలో నిర్వహించారు. పాఠశాలకు తల్లిదండ్రులు చిన్నారులను తీసుకువచ్చి అక్షరాభ్యాసం చేయించారు. వేద పండితులు చిన్నారుల చిట్టి చేతులతో అక్షరాలు దిద్దించారు. గతంలో ఎన్నడు లేని విధంగా మండల పరిధిలోని గ్రామాల నుండి చిన్నారులను తీసుకొని వారి తల్లిదండ్రులు అక్షరాభ్యాసానికి విచ్చేశారు , చిన్నారులతో పాఠశాల సందడిగా మారింది. అనంతరం వేద పండితులు అక్షరాభ్యాసం చేయించిన తల్లి దండ్రులకు తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో సరస్వతి శిశు మందిర్ ప్రధాన చారి వీరప్ప పాఠశాల కమిటీ అధ్యక్షులు గంగాధర్ తాజా మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీలు సుభాష్ గౌడ్ దత్తు విశ్రాంత ప్రధానో పాధ్యాయులు రామచంద్రాచారి వీరోచపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణమూర్తి జంగం రాఘవులు పున్నయ్య రాజన్ గౌడ్ తో పాటు పాఠశాల అధ్యాపకు బృందం పాల్గొన్నారు

## ప్రజా వాణి కి 40 పిర్యాదులు



నాగర్ కర్నూల్

ప్రజావాణి కార్యక్రమానికి 40 ఫిర్యాదులు లి ఫిర్యాదులను స్వయంగా స్వీకరించిన కలెక్టర్ బాదావత్ సంతోష్ లి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించిన కలెక్టర్ బాదావత్ సంతోష్ లి ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు అమరేందర్ ,దేవసహాయం, చంద్రశేఖర్ తో పాటు వివిధ శాఖల జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# జీవితకాలం మీడియా సమావేశాలకు పరిమితమవుతున్న - పరిగి ఎమ్మెల్యే

**- ప్రశ్నించే వారిని విమర్శించడమే పనిగా పెట్టుకున్నాడు - కాంగ్రెస్ ఎమ్మెల్యే**
**- అసమర్థ కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రజలు ఆగం**
**- పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ శివానోళ్ల భాస్కర్**

**వికారాబాద్ జిల్లా ఫిబ్రవరి 3 పరిగి :** బీఆర్ఎస్ సదేళ్ల పాలనలో తెలంగాణను ప్రగతిపథంలో నడిపించారు మా పార్టీ రాతసారథి కెసిఆర్ సబ్బండ వర్ణాల సంక్షేమమే లక్ష్యంగా ఎన్నో విప్లవాత్మక పథకాలకు శ్రీకారం చుట్టారు కానీ ఏడాది కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని పదేళ్ల వెనక్కి నెట్టారని రాష్ట్రంలో జరుగుతున్న మోసాలను రేవంత్ రెడ్డి అరాచక పాలనపై ప్రశ్నించిన కేటీఆర్ పై విమర్శలు చేస్తారా అంటూ కాంగ్రెస్ నాయకుల పై మండిపడ్డారు పరిగి మండల పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ శివనోళ్ల భాస్కర్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ... కేటీఆర్ వికారాబాద్ జిల్లాకు వస్తున్నాడు అంటే ఇక్కడి స్థానిక ఎమ్మెల్యేకు ఎందుకు అంత వణుకు ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలపై ప్రశ్నిస్తే విమర్శిస్తారా.. కేటీఆర్ నిజాలు మాట్లాడితే రాజకీయమనడం సిగ్గుచేటు అన్నారు.రాజ్యాంగాన్ని రాసి రచించిన రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహావిష్కరణకు హాజరై విగ్రహావిష్కరణ అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగన్ని ఉద్దేశించి కేటీఆర్ మాట్లాడుతున్న.. సమయంలో అక్కడున్న ఓ రైతు... మాకు రైతుబంధు పడడం లేదు అంటూ... చెప్పడంతో రాష్ట్రంలో మీ ప్రభుత్వం చేస్తున్న అవినీతి అక్రమాలపై అరాచకాలపై ప్రజలకు వివరించారే తప్ప.. మీరు చేసిన పనులను తప్పని చెప్పలేదు. ఆయన అన్నారు.

**- దేశానికి వెన్నముక్కైన రైతుకు కాంగ్రెస్ ప్రభుత్వం వెన్ను పోటు**

తెలంగాణ రాష్ట్ర ముఖచిత్రాన్ని తెలంగాణ ప్రజల బతుకు చిత్రాన్ని సమూలంగా, సమున్నతంగా మారి దేశంలోనే ఒక ఆదర్శ రాష్ట్రంగా అగ్రగామి రాష్ట్రంగా కెసిఆర్



తీర్చిదిద్దారన్నారు.దేశానికి వెన్నుముక అయిన రైతుకు తెలంగాణలోని రేవంత్ సర్కారు వరుస వెన్నుపోట్లు పొడుస్తోంది. రైతు భరోసా కింద 15 వేలు ఇస్తామని నమ్మబలికి ఏడాదిపాటు ఊరించిఊరించ చివరికి 6 వేలే ఇస్తామని ఉసూరుమనిపించింది. చివరికి వానాకాలం పెట్టుబడి సాయం ఎగ్గొట్టి రైతులను మళ్లీ అప్పుల పాలు చేసింది. ఎరువులు, విత్తనాల కోసం మళ్లీ క్యూలైన్లు, వేళాపాళా లేని కరెంట్ కోతలు, వరికి 500 బోనస్ పేరిట బోగస్ మాటలు, ఇవన్నీ కపట కాంగ్రెస్ పాలనలో ఏడాది కాలంలో రైతన్నకు ఎదురైన చేదు అనుభవాలు, ఓవైపు రుణమాఫీ మోసం వీటన్నిటిని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు కాంగ్రెస్ నాయకులపై తిరగబడే రోజులు దగ్గర పడ్డాయి అంటూ ఆయన అన్నారు.

**- ఆడబిడ్డల పెళ్ళికి ఇస్తామన్న తులం బంగారం ఏది**

కాంగ్రెస్ సర్కారు. మరోవైపు మహిళలకు ఇచ్చిన హామీలను కూడా తుంగలో తొక్కింది. ప్రతినెలా మహిళలకు రూ.2500 ఇస్తామని, కల్యాణలక్ష్మి తో పాటు తులం బంగారం అందిస్తామని మోసం చేయడంతో ఆడబిడ్డలు రగిలిపోతున్నారు. వృద్ధులు, వితంతువుల పింఛన్లు 4 వేలకు పెంచుతామని నమ్మబలికి ఏడాదైనా ఉలుకూ పలుకూ లేని సర్కారు తీరుపై ప్రజలు దుమ్మెత్తిపోస్తున్నారు. యువతకు 2 లక్షల ఉద్యోగాల హామీని, జాబ్ క్యాలెండర్ వాగ్దానాన్ని మొత్తంగా ముఖ్యమంత్రి గంగలో కలిపేశారు. చివరికి బీఆర్ఎస్ ప్రభుత్వం నింపిన ఉద్యోగాలను తన జేబులో వేసుకునే నీచ రాజకీయాలకు తెరతీశారు. యువత భవితను అంధకారంలోకి నెట్టి క్షమించలేని పాపాన్ని మూటగట్టుకున్నారు. కాలంలో ఒక్క ఫ్రీ బస్సు తప్ప మరో ఒక్కటంటే ఒక్క వాగ్దానాన్ని కూడా 420 రోజులైనా సరిగా అమలుచేయని ఈ కాంగ్రెస్ సర్కారు మోసాలు రోజురోజుకూ మితిమీరిపోతున్నాయి.అన్నారు.

**- ప్రతిపక్ష నాయకుల పై విమర్శలు మానుకొని పాలనపై దృష్టి**

పెట్టండివారికి ఎమ్మెల్యే ఇప్పటికైనా ప్రతిపక్ష నాయకులపై విమర్శలు మానుకొని పాలనపై దృష్టి పెట్టాలన్నారు. రాష్ట్రంలో రుణమాఫీ పై రైతు భరోసాపై ఇచ్చిన 420 హామీలపై ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మీ అబద్ధపు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి హామీలు అమలు నెరవేర్చమని చెప్పండి పదేపదే మీడియా సమావేశాలు పెట్టి ప్రతిపక్ష నాయకుల పై బురద చల్లడమే పనిగా పెట్టుకుని సోషల్ మీడియాలో హైలెట్ అవుదామన్న మీ ప్రయత్నం గతంలో మీరు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు పరిగి మీదగా ట్రైన్ తీసుకొస్తాన్నని పరిగి ప్రజలను మోసం చేశావు. పాలమూరు ఎత్తిపోతల ప్రాజెక్టు పూర్తి చేయించి పరిగి సాగునీరు తీసుకొస్తానని గ్రామాలలో బ్యానర్లు కట్టించుకున్నావు.మీ హామీలన్నీ సోషల్ మీడియాలో హైలెట్ కావడానికి తప్ప అమలుకు నోచుకోవని తెలంగాణ ప్రజలకు అర్థమైపోయింది.అని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా మా టిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టడానికి తెలంగాణ ప్రజలు రెడీగా ఉన్నారని ఆయన అన్నారు.

## నాగర్ కర్నూల్ లో ఘనంగా శివ స్వాముల పూజలు



**నాగర్ కర్నూల్ :** నాగర్ కర్నూల్ పట్టణంలోని వీరభద్ర సన్నిధానం సుబ్రహ్మణ్యస్వామి కాలనీలో అంజి శివ స్వామి స్వగృహములో సోమవారంనాడు శివాభిషేక ప్రత్యేక అర్చన పూజలు నిర్వహించారు.ఈ పూజా నిర్వాహణలో శివనామ స్మరణతో శివునికి అభిషేకాలు చేస్తూ స్వాముల కీర్తనలతో ముంచెత్తారు.అనంతరం స్వామివారికి నైవేద్యాలు సమర్పిస్తూ తీర్థప్రసాదాలు సేవించారు.ఈ కార్యక్రమపూజలో శివ స్వాములు వినోదు,బొజ్జన్న, కొండ కింది మాధవరెడ్డి,శివ స్వామి,మూర్తి, రాముడు, రామ్ కొండ నాయక్, సురేష్, శరత్ గౌడ్ సతీష్,శ్రీకాంత్, నిరంజన్,వెంకటేష్,శివ స్వామి, నాగరాజు తోపాటు శివస్వాములు పాల్గొన్నారు.

## పి ఎస్ ఎస్ సి ఎస్ చైర్మన్ పి సతీష్ రెడ్డి పరామర్శించిన స్థానిక ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి



**పూడూరు మండల ఫిబ్రవరి 3:** పూడూరు మండల కేంద్రంలో సొసైటీ ఛైర్మెన్ సతీష్ రెడ్డి నానమ్మ శ్రీమతి పట్లొల్ల పార్వతమ్మ స్వర్గస్తులైనారు.ఈ విషయం తెలుసుకున్న వికారాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి నివాళు లర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది.

## హలో బీసీ చలో వరంగల్ పోస్టర్ విడుదల ఎమ్మెల్యే బాలు నాయక్

**కొండమల్లేపల్లి.** కొండమల్లేపల్లి లో బీసీ ఉమ్మడి నల్గొండ జిల్లా బీసీ సమాజ్ ఆధ్వర్యం లో ఎమ్మెల్యే బాలు నాయక్ చేతుల మీదుగా పోస్ట ర్ ఆవిష్కరణ జరిగింది.బీసీ హక్కులసాధన, సా మాజిక న్యాయం,రాజకీయ ప్రాతినిధ్యం పెంపు ల క్ష్యంగా బీసీ ఉమ్మడి నల్గొండ జిల్లా బీసీ సమాజ్ ఆధ్వర్యంలో హలో బీసీ చలో వరంగల్ పోస్టర్‌ను దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ చేతుల మీదు గా విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మె ల్యే బాలు నాయక్ మాట్లాడుతూ బీసీల ఐక్యతే బల



మని,రాజకీయంగా బీసీలను మరింత బలోపేతం చేయడం కోసం ప్రతి ఒక్కరూ చలో వరంగల్ కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చా రు.బీసీ సామాజిక న్యాయం,బీసీలకు గౌరవప్రధమై న ప్రాతినిధ్యం కోసం ప్రతి ఒక్కరూ కదిలిరావాలని, ఈ ఉద్యమం బీసీ భవిష్యత్‌కు కీలకమైనదని ఎ మ్మెల్యే బాలునాయక్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమం దేవరకొండ నియోజకవర్గ కుమ్మరి సంఘం అధ్య క్షుడు తోటపల్లి కిరన్, తెలంగాణ కుమ్మరి సంఘం యువజన అధ్యక్షులు వెలిమినేటి సాయి, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్,మాజీ వైస్ ఎంపీ పీ కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ కుంభం శ్రీని వాస్ గౌడ్,జరీన్ కాలేజ్ ప్రిన్సిపాల్ మోర వెంకట య్య,మాడుగుల యాదగిరి, కాంసెట్టి సైదయ్య, వరి కుప్పల శ్రీను, కొణిదల వెంకటయ్య, బొడిగ శంకర్ గౌడ్, మేడిపల్లి జంగయ్య బీసీ నాయకులు, కుల సంఘ ప్రతినిధులు, యువజన నాయకులు తది తరులు పాల్గొన్నారు.

# రాహుల్ వ్యాఖ్యలు సత్యదూరం

## మండిపడ్డ విదేశాంగమంత్రి జై శంకర్

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 3:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ విమర్శలు గుప్పించారు. డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవం విషయంలో తన పర్యటనపై రాహుల్ చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. ట్రంప్ ప్రమాణ స్వీకారానికి ముందు గతేడాది డిసెంబరులో జైశంకర్ అమెరికా పర్యటన చేసిన సంగతి తెలిసిందే. ఈ పర్యటనను ఉద్దేశిస్తూ రాహుల్ గాంధీ లోక్‌సభలో కీలక వ్యాఖ్యలు చేశారు. 'డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రధాని మోదీని ఆహ్వానించాలని అమెరికాను కోరేందుకు జైశంకర్ వెళ్లి ఉంటారు. ఆహ్వానం కోసం మూడు నుంచి నాలుగు సార్లు ఆయనను అక్కడి పంపారు' అంటూ కాంగ్రెస్ నేత వ్యాఖ్యానించారు. దీనిపై తాజాగా స్పందించిన విదేశాంగ మంత్రి మండిపడ్డారు. రాహుల్ గాంధీ చెప్పేవి అవాస్తవమని కొట్టిపారేశారు. 'కొద్ది రోజుల క్రితం నా అమెరికా పర్యటనపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు. నేను జో బైడెన్ అడ్మినిస్ట్రేషన్‌లోని సెక్రటరీ, ఎన్ఎస్ఏను కలిసేందుకు అక్కడి వెళ్లాను. అదేవిధంగా మన కాన్సుల్స్ జనరల్ సమావేశానికి అధ్యక్షత వహించాను. అంతేగానీ, ప్రధాని మోదీకి ఆహ్వానం అందించడం గురించి ఎలాంటి చర్చలు జరపలేదు' అని జైశంకర్ 'ఎక్స్' (ట్విటర్) వేదికగా స్పష్టతనిచ్చారు. 'సాధారణంగా మన ప్రధాని ఇలాంటి కార్యక్రమాలకు హాజరుకారనే విషయం అందరికీ తెలిసిందే. అయినప్పటికీ రాహుల్ గాంధీ అవాస్తవాలు మాట్లాడుతున్నారు. ఆయన రాజకీయంగా ఇలాంటి ప్రకటనలు చేస్తున్నారు. దేశ, విదేశాల్లో భారత్ ప్రతిష్ఠకు భంగం కలిగించేందుకు ప్రయత్నిస్తున్నారు' అని మండిపడ్డారు. మరోవైపు, కేంద్రమంత్రి కిరణ్ రిజిజు.. రాహుల్ వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మన దేశ ప్రధాని మోదీ గురించి ఆయన నిరాధారమైన ప్రకటనలు ఎలా చేస్తున్నారు?రెండు దేశాల మధ్య సంబంధాలపై రాహుల్ ఈ విధంగా ఎలా మాట్లాడగలుగుతున్నారు' అని దుయ్యబట్టారు.



## వాలీబాల్ టోర్నమెంట్ లో మొదటి బహుమతి సాధించిన - సల్మాన్ టీం

**వికారాబాద్ జిల్లా ఫిబ్రవరి 3 :** పరిగి పట్టణ మున్సిపల్ పరిధిలోని 6 వ వార్డు ఎర్రగడ్డ పల్లి కాలనీ వాసులు నిజాముద్దీన్,, మహమ్మద్,హమీద్,సయ్యద్ మౌలానా,రహీం,ఎండి బురాన్, యూసుఫ్,జావేద్,జావేద్ ఆటో,ఇమ్రాన్,ల ఆధ్వర్యంలో ఆదివారం మొత్తం 6 టీం లకు వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించగా ఫైనల్ మ్యాచ్ లో రహీం భాయ్ టీం పై ఆడిన సల్మాన్ టీం... విన్నర్ గా నిలిచారు. ఈ సందర్భంగా నిజమద్దీన్ కాలనీ పెద్దల ఆధ్వర్యంలో సల్మాన్ టీమ్ కు మొదటి బహుమతి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అఖిల్ టీం సర్వార్ టీం అల్తాఫ్ టీం జావేద్ టీం సల్మాన్ టీం రహీం టీం, కాలనీ పెద్దలు,యువకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పరపల్లి గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడికి తీవ్ర గాయాలు



**తాటి చెట్టు ఎక్కుతుండగా మోకు జారిపడ్డ మండ నరేందర్ గౌడ్ మళ్లీ తన వృత్తిని కొనసాగించలేదని నిర్ధారించిన వైద్యులు**

**చెన్నారావుపేట: 3 ఫిబ్రవరి**
వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం, ఉప్పరపల్లి గ్రామానికి చెందిన కల్లు గీత కార్మికుడు మండ నరేందర్ గౌడ్ ప్రమాదవశాత్తు తాటిచెట్టు ఎక్కుతుండగా జారిపడ్డాడు. వివరాల్లోకి వెళితే సోమవారం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు మండ నరేందర్ గౌడ్ ఉదయం ఏడు గంటల సమయంలో రోజువారి లాగానే వృత్తి రిత్య తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు మధ్యలోనే మోకుజారి పొలంలో పడ్డాడు. గమనించిన తోటి గీత కార్మికులు నరేందర్ ని గ్రామానికి చేర్చి గ్రామంలో ప్రథమ చికిత్స అందించి 108 అంబులెన్స్ ద్వారా వరంగల్ లోని స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. నరేందర్ ని పరీక్షించిన వైద్యులు ఉన్నత వైద్యం కోసం హైదరాబాద్ లోని నాంపల్లి ఉదయ్ ఓమ్ని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో నరేందర్ గౌడ్ తీవ్రంగా గాయపడ్డాడని, నడుము, వెన్నుముక తీవ్రంగా దెబ్బతినిందని, తలకు సైతం గాయాలయ్యాయని, త్వరగా కోలుకోలేని స్థితిలో ఉన్నాడని, మరియు తన గీత వృత్తిని కొనసాగించలేదని కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రమాదానికి గురైన మండల నరేందర్ కు వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం ఆదుకోవాలని, మరియు ప్రభుత్వం గీత కార్మికుల కోసం ఇస్తానన్న కాటమయ్య రక్షణ కిట్లు వెంటనే అందించాలని గీత కార్మికులు డిమాండ్ చేశారు.

# రోజు దినదిన గండంగా కల్లు గీత కార్మికుడి జీవనశైలి



**ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు అందిస్తానన్న కాటమయ్య రక్షణ కిట్లు, ప్రమాదానికి గురైన మండ నరేందర్ గౌడ్ కు వైద్య ఖర్చు నిమిత్తం లక్ష రూపాయలు అందించాలి-మోకు దెబ్బ రమేష్ గౌడ్**

**నర్సంపేట నియోజకవర్గం: 3** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం, ఉప్పరపల్లి గ్రామానికి చెందిన మండ నరేందర్ గౌడ్ వృత్తి రీత్యా తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవపాత్తు జారిపడ్డాడు. సోమవారం రోజువారి లాగానే నరేందర్ గౌడ్ తాటి చెట్టు ఎక్కుతుండగా మోకు జారీ కింద పడడంతో తోటి గీత కార్మికులు రక్షించారు. కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం వరంగల్ లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించగా.నరేందర్ గౌడ్ ను పరీక్షించిన హాస్పిటల్ వైద్యులు అతని పరిస్థితి విషమంగా ఉన్నదనంతో హైదరాబాద్ కు తరలించారు. హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న నరేందర్ గౌడ్ ను గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ: నరేందర్ గౌడ్ కు వెన్నుముక, నడుముకు తీవ్రంగా దెబ్బతిన్నాయని, ప్రభుత్వం వెంటనే గాయపడిన నరేందర్ గౌడ్ కు హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం వెంటనే లక్ష రూపాయలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు అందిస్తానన్న కాటమయ్య రక్షణ కిట్లు వెంటనే అందించి గీత కార్మికులను రక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండలం మోకు దెబ్బ అధ్యక్షులు లింగాల వెంకన్న గౌడ్, బీరబోయిన శ్రీనివాస్ గౌడ్, మండ ప్రశాంత్ గౌడ్, దూపాటి ప్రకాష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, బీరబోయిన గోపి గౌడ్, మండ యాకయ్య గౌడ్, కలాం పౌండేషన్ అధ్యక్షులు బాషామియా, మండ యాకయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు పాల్వాయి గ్రామ క్రీడాకారుడు ఎంపిక



**గుర్రంపోడు: ఫిబ్రవరి 3**
:ఈనెల 4 నుంచి 7 వరకు ఆదిలాబాద్ లో నిర్వహిస్తున్న 71వ తెలంగాణ సీనియర్ కబడ్డీ రాష్ట్రస్థాయి పోటీలకు నల్గొండ జిల్లా తరఫున వివేకానంద కబడ్డీ స్పోర్ట్స్ క్లబ్ నుండి పాల్వాయి గ్రామానికి చెందిన కబడ్డీ క్రీడాకారుడు మేకల శరత్ కుమార్ ఎంపికైనట్టు క్లబ్ ప్రెసిడెంట్ వడ్డపల్లి మల్లేష్ తెలిపారు. గ్రామ క్రీడాకారుని ఎంపికపట్ల మాజీ ఎంపీపీ మంచి కంటి వెంకటేశ్వర్లు , మాజీ సర్పంచ్ గట్టుపల్లి నిర్మల మణిపాల్ రెడ్డి , సముద్రాల వెంకటేశ్వర్లు , కండె రామకృష్ణ, నేలపట్ల రమేష్ ,గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేశారు.

## వసంత పంచమి.. భక్తజనసంద్రంగా మహాకుంభమేళ 20 రోజుల్లో 33 కోట్ల మంది పుణ్య స్నానానికి తరలివచ్చారు



**ప్రయాగ్ రాజ్ : ఫిబ్రవరి 3,** :ఉత్తరప్రదేశ్లోని ప్రయాగ్జ్ మహాకుంభ మేళలో భక్తజనసంద్రంగా మారింది. నేడు వసంత పంచమి సందర్భంగా చివరి అమృత్ స్నానాన్ని ఆచరించేందుకు నాగా సాధవులు, స్వామీజీలు, అఖాడాలు భారీగా తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే చలినిసైతం లెక్కచేయకుండా పుణ్యస్నానాలు చేస్తున్నారు. ఇప్పటివరకు 17 లక్షల మందికిపైగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారని సమాచారం. కాగా, వసంత పంచమిని పురస్కరించుకుని 4 నుంచి 6 కోట్ల మంది భక్తులు వస్తారని ప్రభుత్వం అంచనా.ప్రయాగ్జ్ మహా కుంభమేళాకు భారీగా భక్తుల పోటెత్తారు.
జనవరి 13న కుంభమేళా ప్రారంభం కాగా.. ఫిబ్రవరి 1 వరకు సుమారు 33కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరించినట్లు యూపీ ప్రభుత్వం అంచనా వేసింది. వసంత పంచమి పురస్కరించుకొని సోమవారం నాడు 4 నుంచి 6కోట్ల మంది రానున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో మరోసారి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది.

# ఏపీ రాష్ట్రంలో మరో జల విమాన విహారం



**అమరావతి : ఫిబ్రవరి 3, :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో పర్యాటకులకు కొత్త అనుభూతి కల్పించేలా జలవిమాన (సీప్లేన్) విహారాన్ని పూర్తిస్థాయిలో నిర్వహించేందుకు కసరత్తు జరుగుతోంది. రాష్ట్రంలో అనుకూల ప్రదేశాలపై విమానయానసంస్థలు అధ్యయనం చేస్తున్నాయి. ఇటీవల విశాఖ, అల్లూరి సీతారా మరాజు, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లాల్లో స్పైస్ జెట్ సంస్థ ప్రతినిధులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇప్పటికే విజయవాడ ప్రకాశంబ్యారేజి నుంచి శ్రీశైలంవరకు సీ ప్లేన్ విహారం పరిశీలన విజయవంతంగా నిర్వహించిన విషయం తెలిసిందే.

# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి నాలుగు అంబులెన్స్ అందించిన నటుడు సోను సూద్



**ఆంధ్రప్రదేశ్ : ఫిబ్రవరి 3,**
:నటుడు, 'సూద్ చారిటీ ఫౌండేషన్' వ్యవస్థాపకుడు సోనూ సూద్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి 4 అంబులెన్స్ లను అందించారు. సచివాలయంలో మర్యాదపూర్వకంగా తనను కలవడానికి వచ్చిన సోనూసూద్ ని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ సందర్భంగా అభినందించారు. ఆరోగ్య సంరక్షణలో మౌలిక సదుపాయాలను కల్పించడానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని, ఈ ఆశయంలో 'సూద్ చారిటీ ఫౌండేషన్' భాగస్వామి అయినందుకు కృతజ్ఞతలు అని చంద్రబాబు అన్నారు.

# ఉమ్మడి రాష్ట్ర విభజన అంశాలపై సమావేశం హాజరైన ఇరు రాష్ట్రాల చీఫ్ సెక్రటరీలు




**ఢిల్లీ : ఫిబ్రవరి 3,** :ఉమ్మడి ఏపీ విభజన అంశాలపై కేంద్రహోంశాఖ కార్యాలయంలో కీలక సమావేశం జరిగింది. హోంశాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి ఏపీ, తెలంగాణ సీఎస్ లు, ఇతర అధికారులు హాజరయ్యారు. ఇరు రాష్ట్రాల మధ్య ఇంకా పరిష్కారం కాని ప్రధానాంశాలపై అధికారులు చర్చిస్తున్నారు. విభజన చట్టం ప్రకారం కేంద్రం నుంచి రావాల్సిన నిధులపైనా ఈ భేటీలో చర్చ జరుగుతున్నట్లు సమాచారం

# పిల్లల తెలివితేటలు పెరగాలంటే.. పేరెంట్స్ ఇలా చేస్తే చాలు!

ఏ పేరెంట్స్ అయినా పిల్లలు ఆరోగ్యంగా, తెలివిగా ఎదగాలని కోరుకుంటారు. కానీ అందుకోసం ఏం చేయాలో చాలామందికి తెలీదు. రోజూ ఉదయాన్నే కొన్ని మంచి అలవాట్లు నేర్పించడం ద్వారా పిల్లల్లో తెలివితేటలు పెరుగుతాయట. అవెంటో తెలుసుకోండి.తల్లిదండ్రులు తమ పిల్లలు తెలివిగా, చురుకుగా ఉండాలని కోరుకుంటారు. పిల్లలు తెలివిగా ఉంటేనే వారికి చదువు, స్కిల్స్ మంచిగా అబ్బుతాయి. పిల్లలకు మంచి భవిష్యత్ ఇవ్వడం పేరెంట్స్ బాధ్యత కాబట్టి వారికి మంచి అలవాట్లను చిన్నప్పటి నుంచే నేర్పించడం మంచిది.పిల్లలను ఉదయం వ్యాయామం చేసేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలి. దానివల్ల వారి మెదడుకు రక్త ప్రసరణ పెరుగుతుంది. రోజంతా శక్తివంతంగా ఉంటారు. మానసికంగా, శారీరకంగా చురుగ్గా ఉంటారు. కాబట్టి పిల్లలు యోగా, జాగింగ్ వంటి చిన్న చిన్న వ్యాయామాలు చేసేలా అలవాటు చేయాలి ఆరోగ్యకరమైన బ్రేక్ ఫాస్ట్:పిల్లలకు ఇచ్చే బ్రేక్ ఫాస్ట్ ఆరోగ్యంగా ఉంటే అది వారి మెదడుకు శక్తిని అందించడమే కాకుండా, జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది. కాబట్టి పోషకమైన ఆహారంతో పిల్లల రోజును ప్రారంభించాలి. దీనికోసం వారికి ఓట్స్, గోధుమలు వంటి తృణధాన్యాలు, ప్రోటీన్లు ఎక్కువగా ఉండే



ఆహారాన్ని ఇవ్వవచ్చు. ఇది వారిని శక్తివంతంగా ఉంచుతుంది.పిల్లలకు ప్రతిరోజూ ఉదయం చదవడం అలవాటు చేయాలి. పిల్లలకు ఇష్టమైన నవల, పుస్తకం ఏదైనా సరే, చదవడం వారి దినచర్యలో భాగం చేయాలి. దీనివల్ల చదవడంపై వారికి ఇష్టం పెరుగుతుంది.
ధ్యానం:పిల్లలను ధ్యానం చేసేలా ప్రోత్సహించాలి. ఈ వ్యాయామం పిల్లల ఒత్తిడిని తగ్గించడంలో చాలా ఉపయోగపడుతుంది. ప్రతిరోజూ ఉదయం కొన్ని నిమిషాలు ధ్యానం చేయడం వల్ల పిల్లలు రోజంతా చురుగ్గా, ఉత్సాహంగా ఉంటారు.సాధారణంగా సంగీతం వినడం వల్ల మెదడు చురుగ్గా పనిచేస్తుంది. మానసిక స్థితి మెరుగుపడుతుంది. జ్ఞాపకశక్తి కూడా పెరుగుతుందని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. పిల్లలు ఉదయం ప్రశాంతమైన సంగీతం వినేలా ప్రోత్సహించండి. దీనివల్ల వారు రోజంతా శక్తివంతంగా ఉంటారు.ప్రకృతితో గడపడం:పిల్లలు ఉదయం కొంత సమయం ప్రకృతితో గడిపితే అనేక ప్రయోజనాలు కలుగుతాయి. దీనికోసం వారిని పార్కుకు తీసుకెళ్లవచ్చు. లేదా ఇంటి తోట చుట్టూ తిరిగేలా చూడవచ్చు. దీనివల్ల వారిలో ఆసక్తి పెరుగుతుంది. ఎక్కువ విషయాలు నేర్చుకుంటారు.పిల్లల తెలివితేటలు పెంచడానికి, ఉదయాన్నే వారిని మొబైల్ ఫోన్, టీవీ వంటి వాటికి దూరంగా ఉంచండి. ఇవి వారి దృష్టిని మళ్లిస్తాయి.

# టీ పొడి పాడైపోయిందని ఎలా తెలుసుకోవాలి?



టీ తాగకపోతే చాలా మందికి డే స్టార్ట్ కాదు. టీ ఇచ్చే కిక్కు అలాంటిది మరీ. రోజుకు ఎన్నిసార్లు టీ ఇచ్చినా నో చెప్పని వాళ్లు కూడా చాలామంది ఉంటారు. టీకి అంత రుచినిచ్చేది టీ పొడి. మరి అలాంటి టీ పొడి బాగుందా? లేక పాడైపోయిందా? అని ఎలా తెలుసుకోవాలంటే..టీ చాలా మందికి ఇష్టమైన డ్రింక్. మంచి టీ.. శరీరానికి, మనసుకు ఉత్తేజాన్నిస్తుంది. ఇంక వర్క్ మధ్యలో టీ తాగడం వల్ల చాలా ఉత్సాహంగా ఉంటారు. అల్లం టీ, యాలకుల టీ లాంటివి రుచితో పాటు ఆరోగ్యానికి మేలు కూడా చేస్తాయి. కానీ టీ పొడి పాడైపోతే, దాని రుచి, ఆరోగ్య ప్రయోజనాలు ఉండవట. ఇంతకీ టీపొడి పాడైపోయిందో లేదో ఎలా గుర్తించాలో ఇక్కడ తెలుసుకుందాం.పాడైన టీ పొడి:టీ నాణ్యతను దాని వాసన, రుచి, రంగు ద్వారా తెలుసుకోవచ్చు. టీ పొడి పాడైపోతే దాని రంగు, వాసన, రుచి మారిపోతాయి. టీ చేసేటప్పుడు బలమైన వాసన లేకపోతే, అది పాడైపోయి ఉండవచ్చు. ఎందుకంటే ఆకులలోని ముఖ్యమైన నూనెలు ఆవిరైపోతే దాని రుచి పోతుంది. వాసన కూడా ఉండదు.
టీ పొడి పాడైపోయిందో లేదో తెలుసుకోవడానికి సులభమైన మార్గం రుచి పరీక్ష. కొద్దిగా నీటిలో టీ ఆకులను వేసి మరిగించాలి. దాన్ని వడగట్టి తాగేటప్పుడు మంచి టీ తాగిన అనుభూతి రావాలి. అలా వస్తే అది పాత టీ పొడి కానట్టే. రంగును బట్టి కూడా టీ పొడి నాణ్యతను తెలుసుకోవచ్చు.
అన్ని వస్తువుల మాదిరిగానే టీ పొడికి కూడా గడువు ఉంటుంది. ఆ టైం లోపే దాన్ని వాడుకోవాలి. ఒకసారి గడువు దాటిపోతే రుచి పోతుంది. నాణ్యత తగ్గిపోతుంది. దాంతో తయారు చేసిన టీ బాగోదు.టీ ఆకులు పాడయ్యే అవకాశం ఉంటుంది. కాబట్టి వాటిని జాగ్రత్తగా నిల్వ చేయాలి. ఎక్కువ తేమ ఉన్న ప్రదేశంలో టీ పొడిని ఉంచకూడదు. ఎక్కువ తేమ టీ పొడిని గడ్డకట్టేలా చేస్తుంది. గాలి చొరబడని సీసాలలో నిల్వ చేస్తే మంచిది.టీ పొడి పాడైపోతే దాన్ని ఇంకో రకంగా వాడవచ్చు. బట్టలకు రంగు వేయడానికి, మొక్కలకు ఎరువుగా వాడవచ్చు. కొందరు వాసన, రుచి కోల్పోయిన టీని సూప్‌లు లేదా కూరల్లో వాడతారు. ఫేస్ ప్యాక్ గా కూడా వేసుకుంటారు. ముఖాన్ని తేమగా, ప్రకాశవంతంగా ఉంచే ఫేస్ స్ప్రే తయారు చేయడానికి టీ పొడిని ఉపయోగిస్తారు.

# ఫిబ్రవరి 14న లవర్స్ డే

## స్కూళ్లు, కాలేజీలకు సెలవు



ఫిబ్రవరి 14న ప్రేమికుల దినోత్సవం... ఈరోజు తమకు ఇష్టమైన వారితో హాయిగా గడపాలని యువతీయువకులు కోరుకుంటారు. ఇలా వాలంటైన్స్ డే సందర్భంగా కలుసుకోవాలనుకునే యువతీయువకులకు గుడ్ న్యూస్. ఆ రోజు తెలంగాణ ప్రభుత్వం ఆప్షనల్ హాలిడేగా ప్రకటించింది. సెలవుకు కారణం వేరే అయినప్పటికీ ఇది ప్రేమికులకు కలిసివస్తోంది. ఈ ఫిబ్రవరి 14 ముస్లింలకు ఎంతో పవిత్రమైన రోజు. ఈ రోజున షబ్-ఎ-బరాత్ పర్వదినాన ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేస్తుంటారు... ప్రత్యేకంగా రాత్రి సమయంలో చేస్తుంటారు. ఈ ప్రార్థన ద్వారా అల్లాను క్షమాపణలు కోరతారు... ఈరోజు చేసే ప్రార్థనల వల్ల తప్పులన్నింటిని క్షమించి మోక్షం ప్రసాధిస్తాడని ముస్లింలు నమ్ముతారు. ఈరోజు కుటుంబసభ్యులతో కలిసి ఆనందంగా గడుపుతారు. ఇలా ముస్లింల పవిత్రమైన రోజు కాబట్టి ఈ షబ్-ఎ-బరాత్ సందర్భంగా ఫిబ్రవరి 14న ఆప్షనల్ హాలిడే ఇచ్చింది తెలంగాణ ప్రభుత్వం. అంటే విద్యాసంస్థల యాజామాన్యాలు ఈ రోజున సెలవు ఇవ్వవచ్చు... లేదంటే కొనసాగించవచ్చు. తుది నిర్ణయం వారిదే. ఈ ఏడాది(2025) తెలుగు రాష్ట్రల్లో విద్యాసంస్థలకు సెలవులే సెలవులు వస్తున్నాయి. న్యూ ఇయర్ ఆరంభమే సెలవుతో జరిగింది... జనవరి 1న స్కూళ్లు, కాలేజీలకు సెలవు వచ్చింది. ఇక ఈ నెలలో సంక్రాంతికి భారీగా సెలవులు వచ్చాయి. ఆ తర్వాత జనవరి 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా మరో నేషనల్ హాలిడే వచ్చింది... కానీ ఇది సండే రావడంతో సాధారణ సెలవుతో కలిసిపోయింది. ఇక జనవరి 28న షబ్-ఎ-మేరాజ్ సందర్భంగా ఆప్షనల్ హాలిడే ఇచ్చింది తెలంగాణ ప్రభుత్వం. ఈరోజున ముస్లి మైనారిటీ విద్యాసంస్థలు సెలవు పాటించాయి. అలాగే హైదరాబాద్ పాతబస్తీ ప్రాంతంలోని అన్ని విద్యాసంస్థలు సెలవు ఇచ్చాయి. అలాగే ముస్లిం మైనారిటీలు ఎక్కువగా వుండే ఇతర ప్రాంతాల్లోని విద్యాసంస్థలకు సెలవు ఇచ్చారు.
ఇలాగే ఈ నెలలో ఫిబ్రవరి 3న అంటే ఇవాళ వసంత పంచమి సందర్భంగా ఆప్షనల్ హాలిడే ఇచ్చారు.ఇక ఫిబ్రవరి 14న కూడా మరో ఆప్షనల్ హాలిడే వస్తోంది. షబ్-ఎ-బరాత్ సందర్భంగామరో ఆప్షనల్ హాలిడే వస్తోంది. ఈరోజున ముస్లిం మైనారిటీ విద్యాసంస్థలు సెలవు పాటించనున్నాయి. ఫిబ్రవరి 14న ప్రపంచ వ్యాప్తంగా వాలంటైన్స్ డే జరుపుక ంటారు... ఇండియాలో ప్రేమికుల రోజుగా జరుపు కుంటారు. ఈరోజు ఒకరంటే ఒకరు ఇష్టపడే యువతీయువకులు ప్రేమను వ్యక్తం చేసుకో వడం... ఇప్పటికే ప్రేమలో వున్నవారు సరదాగా గడిపేందుకు ఇష్టపడతారు. ఇలా లవర్స్ డే ను ఇండియాలో కూడా జరుపుకుంటారు. అయితే ప్రేమికుల రోజుల తెలం గాణలోని కొన్ని విద్యాసంస్థలకు సెలవు వస్తోంది. ఇది ప్రేమికులకు కలిసివచ్చే అంశం. ఆరోజు తమకు ఇష్టమైన వారితో చెట్టాపట్టాలేసుకుని షికారు కొట్టవచ్చు. ఇలా యువతీయువకులు

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# పలు సమస్యలతో నరక యతన
## పడుతున్న రాంపూర్ గ్రామస్తులు



**కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా :**సిర్పూర్ నియోజకవర్గం రాంపూర్ యువకులు, గ్రామస్తులు మీడియాతో మాట్లాడుతూ అనేక సమస్యలతో బాధ పడుతూ నరక యతన పడుతున్నామని, దహెగాం మండలం పరిధిలోని రాంపూర్ గ్రామ పంచాయతీ చుట్టూ గ్రామాలు దట్టమైన అడవి ప్రాంతం గుట్టలు, పచ్చని పర్యావరణం, పావురాలగుట్ట పర్యాటక ప్రాంతం, గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాలకు అత్యవసర పరిస్థిలో ఎటు వెళ్లాలన్న నెట్ వర్క్ సౌకర్యం లేదు. చదువుకున్న యువకులు నిరుద్యోగులగా ఉన్నామని, కనీసం జీవనోపాధి కోసం మీ సేవ, జీరాక్స్ సెంటర్ పెట్టాలన్న ఫోన్ సౌకర్యం లేదని,గత 6సంవత్సరాల క్రితం ఎయిర్టెల్, జీవో 2 టవర్లు నిర్మించారు. కానీ శంకుస్థాపన చేసి కనక్షన్ మరిచారు. టవర్ యాజమాన్యలకు తెలిపిన కెనక్షన్ ఇస్తామంటూ కాలయాపన చేస్తున్నారు. ఇట్టి విషయం పై ఉన్నతధి కారులకు ప్రజా ప్రతినిధులకు గ్రామస్తులు పలు మార్లు చెప్పిన ఫలితం లేదని, అత్వవసర సమయంలో అంబులెన్సు కి ఫోన్ చేయాలన్న సిగ్నల్ ఉండవని, మాకు గుట్టలు, లేదా చెట్లు పై ఎక్కి ఫోన్ చేయవలసి వస్తుందని, రోడ్డు సౌక్యర్యం సరిగా లేదని, బస్ ఒకే సమయంలో వస్తుందని, కనీసం రెండు సార్లు అయినా వచ్చేలా సౌక్యర్యం కల్పించాలని, వర్ష కాలం చాలా కష్టం ఉంటుందని ఆవేదన వ్యక్తం చేసారు. టవర్లు ఉన్న ఫలితం లేదని, బాహ్య ప్రపంచం కు దూరంగా ఉన్నామని., 5జీ సేవలు అందుబాటులో ఉన్న నెట్ వర్క్ లేనందున ఫోన్ సౌక్యర్యం నోచుకోలేదని, మా సమస్యలు ఎవరికీ చెప్పినపట్టించుకోవడం లేదని వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందిబచి వెంటనే 2 టవర్లు కనక్షన్ లు ఇప్పించి మాకు ఇబ్బందులు తొలగించాలని, రోడ్లు, విద్య, వైద్య, సిగ్నల్, నెటవర్క్ లేనందున,ఫోన్ సమస్యలు సౌక్యర్యం కల్పంచాలని గ్రామస్తులు యువకులు వేడుకొంటున్నారు.

# వైరస్ తో కోళ్లు మృత్యువాత



**ఖమ్మం జిల్లా, కల్లూరు: ఫిబ్రవరి 3,**
వైరస్ కారణంగా 50 వేల బాయిలర్, నాటు కోళ్లు మృతి చెందిన ఘటన కల్లూరు మండలంలో చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. కల్లూరుతో పాటు యజ్ఞనా రాయ ణపురం, వెన్నవల్లి, నారాయణపురం, పేరు వంచ, కొర్లగూడెం, పెద్దకోరుకొండి, పాయపూర్ తదితర ప్రాంతాలలో ఫారాల్లో పెంపకాలు చేపట్టారు. గాలి నుంచి సోకిన వైరస్ తో కోళ్లు మృతి చెందినట్లు నిర్వహకు లు కృష్ణ, భుక్యా శివ, లక్ష్మీ నరసింహాలు తెలిపారు. భారీగా నష్టం వాటిల్లిందని వాపోయారు.

# ఖమ్మం జిల్లా: వేంసూరు లో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కామెంట్స్



**ఖమ్మం: ఫిబ్రవరి 3,** 20 ఏళ్లు శాసనసభ్యుడిగా ఉన్న రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయలేదు.సవాల్ విసిరి బిఆర్ఎస్ నాయకులను తెల్లవారుజామున అరెస్ట్ చేయటం కరెక్ట్ కాదన్నారు.తమ వద్ద ఉన్నవన్నీ చెపితే తట్టుకోలేరు.ప్రతిపక్షం తరుపున గొంతు ఎత్తుతాం.క్యాబినెట్ మినిస్టర్ తుమ్మల సైతం గతం లో అధికారిక సభలో సత్తుపల్లి కల్చర్ ఇలాంటి కాదని,కోడి పందేలు పెట్టవద్దని హెచ్చరించారు.గంగారం లో కోడి పందేల లో పట్టుబడ్డ వారు, హైద్రాబాద్ లో గంజాయిలో పట్టుబడ్డ వారెవరో అందరికీ తెలుసు.బిఅర్ఎస్ నేతల అరెస్ట్ తో మిస్ ఫైర్ అయిందని గ్రహించిన పోలీస్ లు డ్రామా ఆడుతూ కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేశారు.తామేప్పుడు భౌతిక దాడులకు పాల్పడలేదు.. ప్రజాస్వామ్య బద్ధంగానే పోరాటాలు, విమర్శలు ఉంటాయి.సవాల్ విసిరి మమ్మల్ని అరెస్ట్ చేయించటం కరెక్ట్ కాదు.అరెస్ట్ చేయమన్న నాయకత్వమే పోలీస్ వారిని ప్రశ్నించటం ఏంటో పోలీస్ వారే అర్థం చేసుకోవాలి.గ్రామ సభలను ప్రజలే అడ్డుకున్నారు.ఫ్లెక్సీ ల ద్వారా ఎదిగిన నాయకులం కాదు.

# సాలూరు ఫ్రెండ్స్,గ్రీన్ వరల్డ్ ఆద్వర్యం లో ఆహార పంపిణీ



**పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు ఫిబ్రవరి 3,**అన్నదానం మహాదానం అనే స్పూర్తి తో ఆహార పంపిణీ, వంటి సేవా కార్యక్రమాలు చేపట్టారు.శ్రీ చైతన్య ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ ఏజియం సతీష్ కుమార్ సందర్భంగా సిగడాపు కుమారస్వామి గవర్నమెంట్ హాస్పిటల్ లో 60మంది పేషెంట్స్ సహాయకులకు భోజనం ఏర్పాట్లు చేశారు. గ్రీన్ వరల్డ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు సంతోష్ కుమార్ శర్మ పాణిగ్రహి ఆధ్వర్యంలో రొట్టెలు, పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు.

# మైసమ్మ దేవాలయం ప్రథమ వార్షికోత్సవం లో పాల్గొన్న కార్పొరేటర్ పల్లంపద్మ.రవి



**వరంగల్ జిల్లా: ఫిబ్రవరి. 3. :** వరంగల్ తూర్పు నియోజకవర్గం 32 డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ - రవి. కరీమాబాదులోని గత సంవత్సరం నిర్మించిన మైసమ్మ దేవాలయం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా గోనె రాంప్రసాద్. సహకారంతో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొనీ అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తో పాటు స్థానిక ముఖ్య నాయకులు, కార్యకర్తలు, దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రెస్కోలో అవినీతి అవాస్తవం అయితే అప్పటి చైర్మన్ పై చర్యలు ఎందుకు

### అంటే బోగస్ కేసు పెట్టారా
### తెలుగు నాడు విద్యుత్ కార్మిక సంఘం
### నేతలు సమాధానం చెప్పాలి




**కుప్పంబీ ఫిబ్రవరి 03** :కుప్పం రెస్కోలో అవినీతి జరగలేదని తమ నియామకాలన్నీ సక్రమంగా జరిగాయని తెలుగు నాడు సంఘం ప్రకటించుకుంది. అయితే గత పాలకవర్గం చైర్మన్ సెందిల్ పై ఎందుకు విచారణ నిర్వహి ంచారు. పోలీసు కేసులు ఎందుకు నమోదు చేశారు. ఆ సంఘం వినియోగదారులకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది.గతంలో వైసిపి అధికారంలో ఉన్నప్పుడు సెంథిల్ చైర్మన్గా వ్యవహరించేవారు. ఆ సమయంలో రేస్కోలో ఉద్యోగ నియా మకాలు చేతులు తడిపిన వారికే ఇచ్చారని అభియోగాలు వచ్చాయి. పత్రికల్లో ఈ విషయంపై వార్తలు ప్రముఖంగా రావ డంతో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఈ విషయంపై సమగ్ర విచారణ నిర్వహించాలని అప్పటి పాలకవర్గానికి ఈ నియా మకాల్లో ఏమైనా సంబంధాలు ఉన్నాయా అనే కోణంలో విచారణ నిర్వహించాలని టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అధికారులను ఆదేశించారు. ఆదిశగా విచారణ నిర్వహించిన అధికారులు అక్రమాలు జరిగినట్టు గుర్తించారని అనంతరంమాజీ చైర్మన్ సెంథిల్ అరెస్టు చేసి నట్టు వార్తలు వచ్చాయి. అనంతరం అధికారంలోకి వచ్చిన టిడిపి కూటమి ప్రభుత్వం తన అనుబంధ సంఘమైన తెలుగు నాడు విద్యుత్ కార్మిక సంఘం పేరుతో కొంతమంది కార్మికులు ఏమాత్రం అన్యాయం జరగలేధని.. అలాంటి ఏమైనా చర్యలు జరిగి ఉంటే శాఖపరమైన శిక్షలకు తాము సిద్ధంగా ఉంటామని ప్రకటించుకోవడం విడ్డూరంగా అనిపిస్తుందని కుప్పంలో చర్చ జరుగుతుంది.రెస్కోలో సిబ్బంది నియామకాల్లో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ నిర్వహించాలని వినియోగదారులు, రాజకీయ నేతల నుండి అనేక విన్నపాలు వచ్చిన తర్వాత ఇలాంటి ప్రకటన రావడం దురదృష్టకరం. అయ్యా ఘనత వహించిన రాజకీయ నేతలారా మారుమూల ప్రాంతమైన కుప్పం లో విద్యుత్ వెలుగులు నింపాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన రెస్కోను రాజకీయ ఉపాధిగా మార్చుకోవడం నేతలకే చెల్లిందని వినియోగదారులు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ప్రజల ప్రయోజనం కోసం ఏర్పాటు చేసిన సంస్థను పత్రికల్లోకి లాగి పబ్బం కదుపుకోవాలని చూస్తున్న నేతలారా వినియోగదారులకు మెరుగైన నాణ్యమైన సేవలు అందించడంలో రెస్కో చేస్తున్న కృషిని మరింత పెంచి వేగవంతమైన సేవలు అందించాల్సిన సంస్థ, అందులో పని చేస్తున్న ఉద్యోగులు అందరూ సమిష్టిగా ఆలోచిస్తేనే ఫలితాలు మెరుగ్గా ఉంటాయని వినియోగదారులు సూచిస్తున్నారు. ఇప్పటికైనా ఒకరిపై ఒకరు బురద చల్లుకునే కార్యక్రమం పక్కనపెట్టి నాణ్యమైన విద్యుత్తును వినియోగదారులకు అందించి ఒక ఉత్తమ సంస్థగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉద్యోగులు అధికారులపై ఉందని గుర్తుంచుకోవాలని సూచిస్తున్నారు.

# సైబర్ క్రైమ్ మోసాలపై అవగహన కార్యక్రమం

### పోలీసులు, బ్యాంక్ అధికారుల సూచనలు పాటించాలి
### సమాచార హక్కు రక్షణ చట్టం 2005 రాష్ట్ర ఉపాధ్యక్షులు కమలాకర్

**ఆదిలాబాద్ రూరల్ : ఫిబ్రవరి 3,** ఆదిలాబాద్ జిల్లా ఆదిలాబాద్ రూరల్ మండలం రాములుగూడ గ్రామంలో సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసైటీ ఆధ్వర్యంలో సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించగా సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కమలాకర్ హాజరయ్యారు. ఈ సంధర్భంగా కమలాకర్ మట్లాడుతూ సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజల అమాయకత్వాన్ని, భయాన్ని ఆసరా చేసుకుని సైబర్ మోసగాళ్ళు నేరాలకు పాల్పడుతూన్నరని అన్నారు. సైబర్ నేరగాళ్ల మోసాలు రోజు రోజుకు పెరుగుతు న్నాయని, ప్రతి ఒక్కరూ జాగ్రత్త గా ఉండాలన్నారు. తెలియని వ్యక్తుల ఫోన్లకు, మెసేజ్ లకు స్పందించవద్దని తెలిపారు. బ్యాంక్ ఖాతా, ఆధార్ కార్డు, ఏటీఎం కార్డ్ పిన్ వంటి వ్యక్తిగత వివరాలు ఎవరికి చెప్పవద్దని సూచించారు. సైబర్ మోసాలను అవగాహన కలిగి ఉండడం వల్లనే అరికట్ట వచ్చని అన్నారు. పోలీస్ అధికారుల, బ్యాంక్ అధికారుల, ప్రభుత్వ యంత్రాంగం సలహాలు, సూచనలను ప్రతి ఒక్కరు పాటించాలని తెలిపారు. సైబర్ మోసాలు నివారించడానికి ప్రభుత్వ అధికారుల సలహాలు సూచనలు ఎంతో కీలకమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల అభివృద్ధి, శ్రేయస్సు కొరకు చేపడుతున్న కార్యక్రమాలను ఆసరా చేసుకొని వాట్సాప్ లింకుల ద్వారా మోసాలకు ప్రయత్నిస్తున్నారన్నారు. వాట్సాప్ కు వచ్చే లింకులను, ఏపీకే ఫైల్స్, కేవైసీ ఫైల్స్, రివార్డ్ ఫైల్స్, యాప్స్ తో జాగ్రత్తగా ఉండాలన్నారు. ఇంట్లో పిల్లలకు సెల్ ఫోన్ ఇచ్చినప్పుడు జాగ్రత్త వహించాలన్నారు. సైబర్ మోసగాళ్లు రోజుకు ఒక కొత్త పద్ధతి అవలంబిస్తూ నేరాలకు పాల్పడుతున్నారన్నారు. ఒకవేళ ఎవరైనా మోసపోయరని ఎలాంటి అనుమానం వచ్చినా స్థానిక పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930కు సంప్రదించాలన్నారు. %ఎఎవతీఎతీఱఎవ.స్రశీజ.ఱఅ% పోర్టల్ నందు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.



# బిజెపి నూతన జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన ధోని శ్రీశైలం



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా : ఫిబ్రవరి 3,**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బిజెపి నూతన అధ్యక్షులుగా చింతల మానేపల్లి మండలం డబ్బా గ్రామానికి చెందిన ధోని శ్రీశైలం ఎన్నికయ్యారు. అనంతరం ధోని శ్రీశైలం సిర్పుటీలోని టోంకిని సిద్ధి హనుమాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అధ్యక్షులు మాట్లాడుతూ నాపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన బిజెపి ప్రభుత్వానికి ఎల్లవేళలా కష్టపడుతూ, జిల్లాలోని బిజెపి పార్టీకి కట్టుబడి,పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆర్మీ శివ, పాల్వాయి సుధాకర్, రాజేందర్ గౌడ్, కొప్పుల శంకర్, వసిఉల్లా ఖాన్, బిజెపి కార్యకర్తలు ఉన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్సీ దండే విఠల్



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా : ఫిబ్రవరి 3,**
పెంచికల్పేట్ మండల కేంద్రంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅ తిథిగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ క్రీడలతో పాటు చదువులో రాణించాలని, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలనిసూచించారు.ఈ కార్యక్రమంలో పెంచికలపేట మాజీ జెడ్పిటిసి సముద్రాల సరిత- రాజన్న, దహేగాం మండల జడ్పిటిసి రామారావు, రాచకొండ కృష్ణ, శంకర్ గౌడ్, ఇలియాస్, శ్రీనివాస్,రాజు తదితరులు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలకు ఇచ్చిన మాటను నిలుపుకోవాలి
### లక్షల డప్పులు వేల గొంతుల మహాసభకు మాదిగలు అధిక సంఖ్యలో తరలిరావాలి

**సుప్రీంకోర్టు తీర్పు మేరకు ఎస్సీవర్గీకరణ అమలు చేయాలి**
**ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతాబాబుమాదిగ**



**కోదాడ : ఫిబ్రవరి 3** : వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతా బాబు మాదిగ అన్నారు . ఆదివారం కోదాడ పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరిగే లక్షల డప్పులు , వేలగొంతుల మహాసభకు సంబంధించిన కరపత్రాన్ని ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న నాయకత్వంలో వర్గీకరణ సాధించుకొనుటకై మందకృష్ణ మాదిగ తలపెట్టిన మహాసభకు తమ మద్దతు తెలిపామని ప్రతి ఒక్క మాదిగ బిడ్డ సంకనా డప్పు వేసుకొని హైదరాబాదులో జరగబోయే సభకు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు . 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం మేరకు తక్షణమే ప్రభుత్వాలు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి , కోదాడ ఇన్చార్జి బాణాల అబ్రహం , పట్టణ అధ్యక్షులు ఏర్పుల చిన్ని మాదిగ , జిల్లా నాయకులు పిడమర్తి బాబురావు , కందుకూరి నాగేశ్వరరావు , బల్లె పంగు స్వామి , కుడుముల చిన్న వెంకయ్య , సంజీవ్ రావు , కొత్తపల్లి శ్రీను , లింగారావు , కుడుముల కళ్యాణ్ , పంది వెంకటేశ్వర్లు , శ్రీను , శ్రావణ్ ,సోమపంగు శ్రీను , కర్ల మనోజ్ తదితరులు పాల్గొన్నారు .

# బీసీ జనాభాపై ప్రభుత్వం తప్పుడు సర్వే లెక్కలు మానుకోవాలి

### బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులులి కుంటిగొర్ల లింగయ్య యాదవ్



**గుర్రంపోడు : ఫిబ్రవరి 3**
:గుర్రంపోడ్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుంటిగొర్ల లింగయ్య యాదవ్ మాట్లాడుతూ, ప్రభుత్వం బీసీలపై సవితి తల్లి ప్రేమ చూపిస్తుందని, రాష్టంలో అధికంగా ఉన్న బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చిన విషయం కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తుంచుకోవాల్లన్నారు. గతంలో బి ఆర్ యస్ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం బీసీ జనాభా 52%గా ఉంటే,ప్రస్తుత కుల గణనలో 46% చూపిస్తున్నారని,గతంలో ఓసీల జనాభా 10%లోపు అని చెపుతుండంగా, ఇప్పుడు 15% పెరిగిందని, అలాగే ఎస్సీ,ఎస్టీల జనాభా శాతం పెరిగితే, 50లక్షల మంది బీసీల జనాభా ను తక్కువ చేసి చూపడంలో ప్రభుత్వ వైఖరి ఏమిటో అర్థం కావడంలేదు అని అన్నారు.ఇప్పటికే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ పేరుతో బిసి లకు తీవ్ర అన్యాయం జరుగుతుంది అని, మళ్ళీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పు కునేందుకు కుల గణన సర్వే ను ఉపయోగించుకొని బిసి లను తక్కువ చూపి అన్యాయం చేస్తుందని, బీసీలను అన్యాయం చేస్తే రాష్ట్ర బీసీలు అందరూ కలిసి వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడం ఖాయం అని తెలిపారు.బీసీలను అణచివేస్తేతే సహించేదిలేదని,బీసీ జనాభా తగ్గింపుపై తక్షణమే సమగ్ర సమీక్ష జరపాలని,లేకపోతే రాష్ట్ర వ్యాప్త బిసి ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మోదాల రాంబాబు,జానపాటి శంకర్ యాదవ్, పుట్టపాక వెంకటేశ్వర్లు యాదవ్, పొగాకు రవి, శ్రీను, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# గుర్రంపోడు :మైనార్టీ గురుకులాల్లో నాణ్యమైన విద్య

**గుర్రంపోడు : ఫిబ్రవరి 3** :మైనార్టీ గురుకులాల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని మైనార్టీ



గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ ఫారూక్ అన్నారు. మండలంలోని పిట్టలగూడెం గ్రామంలో గల మైనార్టీ గురుకుల కళాశాలలో విద్యార్థులకు కాస్మోటిక్ కిట్లు, ప్లేట్లు, షూస్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మస్న వేణుగోపాల్, అతియా అంజుం, శ్రీలత, హెల్త్ సూపర్వైజర్ చిరుమర్తి శ్రీనయ్య, డిప్యూటీ వార్డెన్ షేక్ సయ్యద్ మియా, రాజు, మర్రెడ్డి శ్రీలత ఉన్నారు.

# మరో యూవీ దొరికాడోచ్ ఆ వారసత్వం కంటిన్యూ



ఇంగ్లాండ్‌తో అయిదు టీ20ల సిరీస్‌లో టీమిండియా జైత్రయాత్ర సాగింది. 4-1 తేడాతో విజయదుందుభి మోగించింది. యంగ్ క్రికెటర్ల సత్తా చాటిందీ సిరీస్. ఐపీఎల్ ఆడిన అనుభవంతో రెచ్చిపోయారు ఈ సిరీస్ మొత్తం. పిడుగుల్లాంటి షాట్లతో విరుచుకుపడ్డారు. బౌలర్లకు చుక్కలు చూపారు.భారత జట్టు ప్లేయర్ల విశ్వరూపానికి అద్దం పట్టింది.. ముంబై వాంఖెడే స్టేడియంలో ఆదివారం రాత్రి జరిగిన చివరి టీ20 గేమ్. తొలుత బ్యాటింగ్, ఆ తరువాత బౌలింగ్‌లో ప్రత్యర్థికి ముచ్చెమటలు పట్టించారు. ఊపిరాడనివ్వకుండా కట్టి పడేశారు. మ్యాచ్ మొత్తం పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించారు.తొలుత బ్యాటింగ్‌కు దిగిన భారత్.. నిర్ణీత 20 ఓవర్లల్లో 9 వికెట్ల నష్టానికి 247 పరుగులు చేసింది. దీన్ని అందుకునే ప్రయత్నం కూడా చేయలేకపోయింది ఇంగ్లాండ్. కనీసం వంద పరుగులు కూడా చేయలేకపోయిందంటే మన బౌలింగ్ ప్రతాపం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. 97 పరుగులకే కుప్పకూలింది. 150 పరుగుల తేడాతో మట్టికరిచింది.

బ్యాటింగ్‌లో అభిషేక్ శర్మ చెలరేగాడు. బౌలర్లపై మెరుపుదాడి చేశాడు. 17 బంతుల్లో హాఫ్ సెంచరీ.. ఆ తరువాత ఇంకో 20 బంతుల్లో సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. 13 భారీ సిక్సర్లు, ఏడు బుల్లెట్ల వంటి ఫోర్లతో 135 పరుగులు చేశాడు. ఈ క్రమంలో అతను ఎదుర్కొన్నది 54 బంతులు మాత్రమే.అతని బ్యాటింగ్ స్టైల్.. లెజెండరీ బ్యాటర్ యువరాజ్ సింగ్‌ను గుర్తుకు తెచ్చింది. అతని తరహాలోనే లెఫ్ట్ హ్యాండర్ అభిషేక్ శర్మ. అతని స్టాన్స్, షాట్ సెలెక్షన్, ఫుట్ వర్క్ మొత్తం యూవీని మరిపించేలా సాగింది. ఇదివరకు అభిషేక్ శర్మకు మెంటార్‌గా వ్యవహరించాడు యువరాజ్. దాన్ని అందిపుచ్చుకున్నాడు అభిషేక్.గురువులాగే ఇంగ్లాండ్‌పై ఫాస్టెస్ట్ 50 చేసిన బ్యాటర్‌గా పేరు లిఖించుకున్నాడు. గతంలో టీ20 మ్యాచ్‌లో ఇంగ్లాండ్‌పై 12 బంతుల్లోనే హాఫ్ సెంచరీ చేశాడు యువరాజ్ సింగ్. ఇప్పుడు ఆ వారసత్వాన్ని శిష్యుడు కొనసాగించాడు. అదే ఇంగ్లాండ్‌పై 17 బంతుల్లోనే అర్ధసెంచరీ చేశాడు. ఇంగ్లాండ్‌పై ఫాస్టెస్ట్ 50 చేసిన రెండో టీమిండియా బ్యాటర్ అభిషేక్ మాత్రమే.

# భారీ నష్టాల్లో స్టాక్ మార్కెట్లు

## సెన్సెక్స్ 700 పాయింట్లు పతనం



దేశీయ స్టాక్ మార్కెట్లు ఈరోజు భారీ నష్టాల్లో ట్రేడ్ అవుతున్నాయి. ఉదయం సెషన్లలోనే సెన్సెక్స్ 700 పాయింట్లు కోల్పోయి 76,791 కి పడిపోయింది. నిఫ్టీ 236పాయింట్లు తగ్గి 23,246కి క్షీణించింది. సూచీల క్షీణతతో బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ విలువ రూ.424 లక్షల కోట్ల నుంచి రూ.419 లక్షల కోట్లకు క్షీణించింది. ఇన్వెస్టర్ల సంపద రూ.5లక్షల కోట్లు ఆవిరైంది. ఈరోజు మార్కెట్ల నష్టాలకు ముఖ్యంగా 5 కారాణాలున్నాయని నిపుణులు చెబుతున్నారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యవహార శైలి అంతర్జాతీయ మార్కెట్లపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతోంది. కెనడా, మెక్సికో, చైనా పై టారిఫ్లు పెంచుతామని ఆయన చేసిన ప్రకటనతో ఆసియా మార్కెట్లు సోమవారం నెగిటివ్ గా ట్రేడ్ అవుతున్నాయి. జపాన్ నిక్కీ సూచీ, కోరియా కోస్పిసూచీలు 3 శాతం తగ్గాయి. చరిత్రలోనే తొలిసారి డాలర్ తో పోల్చితే రూపాయి మారకం విలువ రూ. 87 కు క్షీణించింది. ట్రంప్ టారిఫ్లు విధిస్తానని చేస్తున్న ప్రకటనలో డాలర్ విలువ అంతకంతకూ బలపడుతోంది.ఈ క్రమంలోనే ఫారెన్ ఇన్వెస్టర్లు అమ్మకాలు జరుపుతుండటంతో రూపాయి రోజురోజుకు పతనమవుతోంది. బడ్జెట్ పై ఇప్పటికే స్పష్టత వచ్చింది. పన్ను భారం తగ్గించడం రిలీఫ్ ఇచ్చింది. అయితే ఇప్పుడు ఆర్బీఐ ఎంపీసీ మీటింగ్ పై ఇన్వెస్టర్ల దృష్టంతా ఉంది. వడ్డీ రేట్లు 25 బేసిస్ పాయింట్లు తగ్గుతాయనే అంచనాలున్నాయి.

ఫిబ్రవరి 7న దీనిపై ప్రకటన ఉంటుంది. ఈ నేపథ్యంలో ఇన్వెస్టర్లు కాస్త జాగ్రత్తపడుతున్నారు. వడ్డీ రేట్లపై అధికారిక ప్రకటన వచ్చిన తర్వాతే నిర్ణయం తీసుకోనున్నారు.ఫారెన్ ఇనిస్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు భారత ఈక్విటీల నుం ఓచి పెట్టుబడులు ఉపసంహరించుకుంటూనే ఉన్నారు. జనవరిలో దాదాపు రూ. 70 వేల కోట్లు వెనక్కి తీసుకున్నారు. ఆక్టోబర్ 1 నుంచి ఫిబ్రవరి 1 వరుకు చూసుంటే ఏకంగా రూ. 2.7 లక్షల కోట్లు విలువ చేసే ఈక్విటీలను విక్రయించారు. దీంతో సూచీలు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి.

# 'కంకషన్'లో భారత్ పక్షపాతం..

## ఇంగ్లిష్ రిఫరీ బలుపు వ్యాఖ్యలు



ఇంగ్లిష్ మీడియానే కాదు.. ఇంగ్లిష్ క్రికెటర్లూ ఒకప్పుడు భారత్ లేదా ఆసియా దేశాలంటే చిన్నచూపు చూసేవారు. వారి జట్టు గెలిస్తే తమ ప్రతిభ అనేవారు.. ఓడిపోతే అవతలి జట్టుకు పరిస్థితులు అనుకూలించాయని వ్యాఖ్యానించేవారు. అయితే, ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) వచ్చాక ఈ తీరు తగ్గింది. పాత తరం ఇంగ్లిష్ వారిలో మాత్రం 'చిన్నచూపు' పోలేదు. తాజాగా ఇంగ్లండ్ తో జరిగిన ఐదు టి20ల సిరీస్ లో కంకషన్ వివాదమే దీనికి నిదర్శనం.ఇంగ్లండ్ తో ఐదు టి20ల సిరీస్ ముగిసినా.. నాలుగో మ్యాచ్ సందర్భంగా తలెత్తిన 'కంకషన్' గొడమ మాత్రం ముగియలేదు. పుణెలో గత శుక్రవారం జరిగిన మ్యాచ్ లో భారత మిడిలార్డర్ బ్యాటర్ శివమ్ దూబె హెల్మెట్ కు ఇంగ్లండ్ పేసర్ జోఫ్రా ఆర్చర్ వేసిన బంతి తగిలిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ అతడు బ్యాటింగ్ కొనసాగించాడు. ఫీల్డింగ్ కు మాత్రం రాలేదు. పేస్ బౌలింగ్ ఆల్ రౌండర్ అయిన హర్షిత్ రాణాను కంకషన్ సబ్ స్టిట్యూట్ గా ఆడించారు. దీనిపైనే దుమారం రేగుతోంది.మీడియం పేస్ వేయగల బ్యాటింగ్ ఆల్ రౌండర్ అయిన శివమ్ దూబె స్థానంలో పేస్ బౌలింగ్ వేసే ఆల్ రౌండర్ అయిన హర్షిత్ ను ఆడించేందుకు మ్యాచ్ రిఫరీ జవగళ్ శ్రీనాథ్ అంగీకరించడంపై విమర్శలు వచ్చాయి. శ్రీనాథ్ టీమ్ ఇండియా మాజీ పేసర్ అనే సంగతి తెలిసిందే. దీంతో ఇదే అదనుగా ఇంగ్లండ్ మాజీలు విమర్శలకు దిగుతున్నారు. మాజీ బ్యాట్స్ మన్ కెవిన్ పీటర్సన్ ఏకంగా శ్రీనాథ్ తన పొరపాటును ఒప్పుకోవాలని పోస్టు పెట్టాడు.బ్రాడ్.. బ్యాడ్ కామెంట్.రిఫరీ శ్రీనాథ్ నిర్ణయంపట్ల ఇంగ్లండ్ కే చెందిన సీనియర్ రిఫరీ క్రిస్ బ్రాడ్ మరింత తీవ్ర వ్యాఖ్యలు చేశాడు. ఏకంగా ఐసీసీపైనే విరుచుకుపడ్డాడు. "పక్షపాతం - అవినీతిమయమైన పాత రోజులకు ఎందుకు తీసుకెళ్తున్నారంటూ" వ్యాఖ్యానించాడు. "స్వతంత్రంగా వ్యవహరించే అధికారులనే రిఫరీలుగా నియమించాలంటూ" పరోక్షంగా శ్రీనాథ్ ను టార్గెట్ చేశాడు. మ్యాచ్ ఆడే దేశాలకు చెందనివారినే రిఫరీలుగా నియమించాలని సూచించాడు.భారత్ కు అవసరమా..?వాస్తవంగా చెప్పాలంటే శివమ్ దూబె స్థానంలో హర్షిత్ రాణాను ఆడించడం తప్పే. 'లైక్ ఫర్ లైక్' నిబంధన ప్రకారం దూబె లాంటి ఆటగాడినే మైదానంలోకి దించాలి. హర్షిత్ పూర్తిస్థాయి పేసర్. బ్యాటింగ్ అరకొరనే. మ్యాచ్ లో దూబె చివరి ఓవర్ వరకు బ్యాటింగ్ చేశాడు. రెండు బంతులు ఉన్నాయనగా బంతి హెల్మెట్‌ను తాకింది. అప్పటికి కంకషన్ కాలేదు. కాబట్టి తర్వాత కంకషన్ సబ్ స్టిట్యూట్ ను అనుమతించడం సరికాదని అంటున్నారు భారత దిగ్గజం సునీల్ గావస్కర్. ఒకవేళ కంకషన్ సబ్ స్టిట్యూట్ ను తీసుకున్నా ఫీల్డింగ్ కే పరిమితం చేయాల్సిందన్నాడు. దూబె స్థానంలో రాణా సరైన భర్తీ కాదని.. ఒకటే ఎత్తు ఉన్నంతమాత్రన సరిపోదని పేర్కొన్నాడు. అందుకే ఇంగ్లండ్ ఫీల్ కావడంలో తప్పు లేదన్నాడు. అయినా.. భారత్ వంటి అద్భుతమైన జట్టు ఇలాంటివాటితో గెలవాల్సిన అవసరం ఏముందని గావస్కర్ చివరగా సమర్థించాడు.

# భారీగా తగ్గిన గోల్డ్ ధరలు



దేశంలో బంగారం, వెండి ధరలు తగ్గాయి. ఇంట్లో ఏ చిన్న శుభకార్యం జరిగినా తెలుగు రాష్ట్రాల్లోని మహిళలు బంగారానికి అధిక ప్రాధాన్యతలను ఇస్తుంటారు. బంగారు ఆభరణాలు ధరించి అందరిలో తామే అందంగా ఉండాలని భావిస్తుంటారు. ఇక బంగారం ధరలు తగ్గితే మాత్రం కొనుగోలు చేసేందుకు షాపుల్లో ఎగబడుతుంటారు. అయితే ఈ మధ్య కాలంలో బంగారం ధరల్లో హెచ్చు తగ్గులు కనిపిస్తున్నాయి.ఇక ఏడాది లోనైనా తగ్గుతాయని మహిళలు భావించారు. కానీ, ఒక రోజు తగ్గినా ఇంకో రోజు అమాంతం పెరుగుతున్నాయి. ఇక, నేడు పసిడి ధరలు భారీగా తగ్గాయి. ప్రధాన నగరాలైన హైద్రాబాద్, విజయవాడలో నిన్నటి ధరల మీద పోల్చుకుంటే 22 క్యారెట్ల బంగారం ధర రూ. 400 కు తగ్గి రూ.77,050 ఉండగా.. అలాగే 24 క్యారెట్ల బంగారం ధర రూ. 440 కు తగ్గి రూ.84,050 గా ఉంది. వెండి ధరలు కిలో రూ. 1,07,000 గా ఉంది.

# వెయిట్ లిఫ్టింగ్ లో ఏపీ అథ్లెట్ల హవా

## 87 ప్లస్ కేజీల విభాగంలో సత్యజ్యోతికి కాంస్యం




ఉత్తరాఖండ్ వేదికగా జరుగుతున్న 38వ జాతీయ క్రీడల్లో ఏపీకి చెందిన మరో క్రీడాకిరిణి ప్రతిభచాటింది. 87 ప్లస్ కిలోల కేటగిరీలో ఏపీ వెయిట్ లిఫ్టర్ టి.సత్యజ్యోతి కాంస్యం సాధించింది. ఇప్పటికే పురుషుల విభాగం 67 కిలోల కేటగిరీలో నీలం రాజు, మహిళల 71 కిలోల విభాగంలో పల్లవి స్వర్ణ పతకాలు సాధించారు.కాగా, టి.సత్యజ్యోతి కాంస్య పతకం సాధించటం పట్ల సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్
సోషల్ మీడియాలో స్పందిస్తూ అభినందనలు తెలిపారు.వెయిట్ లిఫ్టింగ్ క్రీడలో 87 ప్లస్ కిలోల కేటగిరీలో కాంస్యం సాధించిన సత్యజ్యోతికి అభినందనలుముమ్ముందు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాను అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు.విజయనగరంకు చెందిన సత్యజ్యోతి జాతీయ క్రీడల వెయిట్ లిఫ్టింగ్ క్రీడాంశంలో కాంస్యం సాధించినందుకు అభినందిస్తున్నాను అంటూ మంత్రి లోకేశ్ కూడా ట్వీట్ చేశారు.

# అభిషేక్ వీర బాదుడు..నితీశ్ ఊర మాస్

17 బంతుల్లో హాఫ్ సెంచరీ చేసిన అభిషేక్.. తన మెంటార్ యువరాజ్ సింగ్ రికార్డుకు (12 బంతుల్లో) దగ్గరగా వచ్చాడు. అయితే, భారత్ తరఫున ఇదే రెండో ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీ.ఫస్ట్ క్లాస్ క్రికెట్ లో సగటు పెద్దగా ఏమీ లేదు.. ఐపీఎల్ ప్రదర్శనతోనే టీమ్ ఇండియాలోకి.. ఆపై దూకుడైన ఆటతో దుమ్మురేపుతున్నాడు.. భారత క్రికెట్ లో సంచలనంగా మారాడు.. అతడే యువ ఓపెనర్ అభిషేక్ శర్మ. ముఖ్యంగా ఐదో టి20లో ఆదివారం ముంబైలో ఇంగ్లండ్ పై అభిషేక్ చెలరేగిన తీరు మరో రోహిత్ శర్మను చూసిన ఫీలింగ్ కలిగించింది. కేవలం 37 బంతుల్లోనే సెంచరీ కొట్టేశాడు. వాస్తవానికి అభిషేక్ దూకుడు చూస్తే అత్యంత వేగవంతమైన టి20 సెంచరీ (35 బంతుల్లో) రికార్డును బద్దలుకొడతాడు అనిపించింది. కానీ, ఇంగ్లండ్ స్పిన్నర్ రషీద్ బౌలింగ్ లో నెమ్మదించాడు. అయినప్పటికీ 37 బంతుల్లో సెంచరీ కొట్టేశాడు. 17 బంతుల్లో హాఫ్ సెంచరీ చేసిన అభిషేక్.. తన మెంటార్ యువరాజ్ సింగ్ రికార్డుకు (12 బంతుల్లో) దగ్గరగా వచ్చాడు. అయితే, భారత్ తరఫున ఇదే రెండో ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీ.ఈ





క్రమంలో టి20లో అత్యధిక సిక్సులు (13) కొట్టిన బ్యాటర్ గా రికార్డులకెక్కాడు. 10 సిక్సులతో రోహిత్ పేరిట ఉన్న రికార్డును చెరిపేశాడు. బౌలింగ్ లోనూ రెండు వికెట్లు తీసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అయ్యాడు. అభిషేక్ కు తనలాగే ఎడమచేతి బ్యాటింగ్, బౌలింగ్ చేసే టీమ్ ఇండియా మాజీ డాషింగ్ ఆల్ రౌండర్ యువరాజ్ సింగ్ మెంటార్. యువీని స్ఫూర్తిగా తీసుకునే అభిషేక్ క్రికెట్లోకి వచ్చాడు. కాగా, మరో ఎడమచేతి బ్యాటర్ అయిన హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ కూ అభిషేక్ పై ప్రత్యేక శ్రద్ధ ఉంది. వీరిద్దరి ఆకాంక్షను నెరవేర్చినందుకు తాను ప్రయత్నించినట్లు మ్యాచ్ అనంతరం అతడు తెలిపాడు. భారత్ తరఫున టీ20ల్లో అత్యధిక వ్యక్తిగత స్కోరు నమోదు చేసిన బ్యాటర్ గా అభిషేక్ శర్మ (135: 54 బంతుల్లో 7 ఫోర్లు, 13 సిక్స్‌లు) నిలిచాడు. శుబ్ మన్ గిల్ 125 పరుగుల రికార్డును అధిగమించాడు. దీంతో ఇప్పుడు దేశాన్నే అభి'షేక్' చేస్తున్నాడు.

కాగా, టి20ల్లో అభిషేక్ కు టీమ్ ఇండియా సహచరుడైన తెలుగు కుర్రాడు నితీష్ కుమార్ రెడ్డి అతడి తాజా ప్రదర్శనపై వెరైటీగా ప్రశంసించాడు. అభిషేక్ శర్మపై ఇన్ స్టా గ్రామ్ లో ఊర మాస్ కామెంట్ పెట్టాడు. "మెంటల్ నా కొడుకు" అంటూ పోస్టు చేశాడు.సలార్' మూవీ క్లైమాక్స్ లో ప్రభాస్ కత్తితో ఉన్న ఫొటోతో పాటు కింద అభిషేక్ ఫొటోను జత చేశాడు. అంతే.. క్షణాల్లోనే ఇన్ స్టా స్టోరీ వైరల్ అయింది. కొందరు నెటిజన్స్ ఏంటీ బ్రో అంత మాటన్నావ్ అంటూ కామెంట్ చేస్తున్నారు. మరికొందరు అభిషేక్ నిజంగానే తలచుకుంటున్నారు.

# అభిషేక్ శర్మతో ఇంగ్లాండ్ బలి..

## టీ20ల్లో భారత్ మరో రికార్డు




ఐదు మ్యాచ్ ల టీ20 సిరీస్ లో చివరి, 5వ టీ20 మ్యాచ్ ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరిగింది. భారత ఓపెనర్ అభిషేక్ శర్మ ఇంగ్లాండ్ బౌలర్లపై ఆరంభం నుంచి దూకుడుగా బ్యాటింగ్ చేశాడు. ఏ బౌలర్ ను వదలకుండా అటాక్ చేస్తూ వాంఖడేలో పరుగుల సునామీ సృష్టించాడు. తొలుత 17 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న అభిషేక్ శర్మ.. ఆ తర్వాత దానిని సెంచరీగా మార్చాడు. కేవలం 37 బంతుల్లోనే సెంచరీ సాధించాడు. ది భారత్ తరఫున రెండో వేగవంతమైన సెంచరీగా నిలిచింది. ఈ మ్యాచ్ లో అభిషేక్ శర్మ 54 బంతులు ఆడి 135 పరుగుల ఇన్నింగ్స్ లో 7 ఫోర్లు, 13 సిక్సర్లు బాదాడు. ముంబైలో జరిగిన ఐదో, చివరి టీ20లో నమోదు చేసింది.

# యువరాజ్ సింగ్ కోరిక అదే.. సెంచరీ తర్వాత పెద్ద రహస్యం చెప్పాడు !

ముంబైలోని వాంఖడే స్టేడియంలో ఇంగ్లాండ్ తో జరిగిన ఐదవ, చివరి %20×%లో భారత స్టార్ ఓపెనర్ అభిషేక్ శర్మ 54 బంతుల్లో 135 పరుగులతో సునామీ ఇన్నింగ్స్ ఆడాడు. ఫోర్లు, సిక్సర్లు బాదుతూ గ్రౌండ్ ను హోరెత్తించాడు. టీ20 క్రికెట్ లో రెండో వేగవంతమైన సెంచరీ కొట్టిన భారత ప్లేయర్ గా నిలిచాడు.అలాగే, ఒక ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన భారత ఆటగాడిగా రికార్డు సాధించాడు. అంతకుముందు ఈ రికార్డు కలిగిన రోహిత్ శర్మ, సంజూ శాంసన్ ను అధిగమించాడు. ఈ ఇన్నింగ్స్ లో 7 ఫోర్లు, 13 సిక్సర్లు బాదాడు అభిషేక్ శర్మ.ఇంగ్లాండ్ తో జరిగిన ఐదవ టీ20 మ్యాచ్ లో తన సూపర్ సెంచరీతో భారత్ కు విజయాన్ని అందంచడమే కాకుండా పలు రికార్డులు సాధించిన అభిషేక్ శర్మ.. తాను భారత కోచ్, కెప్టెన్ ధనాధన్ బ్యాటింగ్ వైఖరితో ఆటను కొనసాగించాలని ఆశిస్తున్నట్లు చెప్పాడు. అదే విధంగా తన ఆగను ముంబైలో కొనసాగించానని తెలిపాడు. ఈ క్రమంలోనే అభిషేక్ ఒక పెద్ద రివీల్ చేసాడు.

తన కోచ్ భారత మాజీ స్టార్ ఆల్ రౌండర్ యువరాజ్ సింగ్ ఎప్పటినుంచో ఇలాంటిది కోరుకున్నాడనీ, ఈ రోజు తాను దాన్ని చేశానని అభిషేక్ శర్మ చెప్పాడు. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అభిషేక్ ఇన్నింగ్స్ 54 బంతుల్లో 135 పరుగులు చేయడంతో భారత జట్టు 9 వికెట్లు కోల్పోయి 247 పరుగులు చేసింది. ఆ తర్వాత భారత బౌలర్ల విజృంభణతో ఇంగ్లాండ్ కేవలం 10.3 ఓవర్లలో 97 పరుగులకే ఆలౌట్ అయింది. భారత్ 150 పరుగుల భారీ విజయాన్ని అందుకుంది. భారత్







తరఫున టీ20 క్రికెట్ అతిపెద్ద ఇన్నింగ్స్ ఆడిన అభిషేక్ శర్మ తన రికార్డు సెంచరీపై మాట్లాడుతూ.. 'ఈ రోజు నా రోజు, కాబట్టి నేను మొదటి నుంచి బంతిపై అటాక్ చేయడం ప్రారంభించాను. నా ఆటతీరుకు మద్దతుగా నిలిచిన కోచ్‌కి, కెప్టెన్‌కి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నా నుంచి వారు అదే వైఖరిని ఆశిస్తున్నారు. వారు ఎప్పుడూ నాకు మద్దతుగా ఉన్నారు. అలాగే, యూవీ ఎప్పుడూ తన వెంటే ఉన్నారని' చెప్పాడు. అభిషేక్ తన ఇన్నింగ్స్‌లో 13 సిక్సర్లు కొట్టాడు, ఇది భారత్ తరఫున 20 అంతర్జాతీయ ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన రికార్డు. 'ఇది ప్రత్యేకం, దేశం బాగా రాణిస్తుందన్న భావన ఎప్పుడూ ప్రత్యేకమే' అని అన్నారు. ఇంగ్లాండ్ ఫాస్ట్ బౌలర్ జోఫ్రా ఆర్చర్‌పై సులువుగా సిక్సర్ కొట్టడం గురించి అడిగినప్పుడు, 'ప్రత్యర్థి జట్టు బౌలర్లు 140 లేదా 150 (గంటకు కిలోమీటర్లు) కంటే ఎక్కువ వేగంతో బౌలింగ్ చేస్తున్నప్పుడు, మీరు కొంచెం ముందుగానే సిద్ధం కావాలి. అటువంటి పరిస్థితిలో, బంతికి స్పందించి మీ షాట్ ఆడండి. మీరు ప్రపంచ స్థాయి బౌలర్‌ను (ఆర్చర్) కవర్‌పై కొట్టినప్పుడు చాలా గొప్పగా అనిపిస్తుంది. అయితే, ఆదిల్ రషీద్‌పై షాట్‌లు కూడా నాకు బాగా నచ్చాయని' చెప్పాడు. తన మెంటార్, భారత దిగ్గజ బ్యాట్స్‌మెన్ యువరాజ్ సింగ్ అభిషేక్ చెప్పాడు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# 'కన్నప్ప' నుంచి ప్రభాస్ లుక్ రిలీజ్, ఇదేందయ్యా ఇలా ఉంది..!



మంచు విష్ణు ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తూ , నటిస్తోన్న సినిమా 'కన్నప్ప'. సుమారు రూ.100 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. విష్ణు.. తిన్నడు పాత్ర పోషించారు. ఈ సినిమా షూటింగ్ అధిక భాగం న్యూజిలాండ్‌లో జరిగింది. కన్నప్ప భక్తి చిత్రం మాత్రమే కాదని, అదొక చరిత్ర అని మంచు విష్ణు తెలిపారు. ఈ సినిమా టీజర్ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ ప్రదర్శితమైన సంగతి తెలిసిందే. ఇప్పటికే విడుదలైన టీజర్ ఆకట్టుకుంది. ప్రభాస్, అక్షయ్ కుమార్, శివరాజ్ కుమార్ లాంటి స్టార్స్ ఇందులో అతిథి పాత్రల్లో కనిపించనున్నారు. కాజల్, మోహన్ బాబు, శరత్ కుమార్ తదితరులు కూడా నటించారు. తాజాగా ఈ సినిమాలోని ప్రభాస్ లుక్‌ను చిత్ర యూనిట్ రిలీజ్ చేశారు. తొలుత ఈ సినిమాలో ప్రభాస్ శివుడి పాత్రలో కనిపిస్తారనే ప్రచారం జరిగింది. కానీ ఆ పాత్రను బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్ కుమార్ పోషించారని తెలుస్తోంది. సినిమాలోని కీలక పాత్రలో ప్రభాస్ నటించారు. ప్రభాస్ ఈ సినిమాలో రుద్ర అనే పాత్రలో కనిపించనున్నారు. దీనికి సంబంధించిన లుక్‌ను చిత్ర యూనిట్ విడుదల చేశారు. ప్రళయ కాల రుద్రుడు! త్రికాల మార్గదర్శకుడు !! శివాజ్ఞా పరిపాలకుడు!!! అంటూ ప్రభాస్ పోస్టర్‌ను 'కన్నప్ప' యూనిట్ విడుదల చేశారు. అయితే ప్రభాస్ లుక్స్‌పై నెటిజన్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది బాగుందని కామెంట్స్ చేస్తుంటే, మరికొందరు గుస్సిస్తున్నారు.

# మహేష్‌బాబు అల్లు అరవింద్ కాంబినేషన్‌లో మిస్సయిన బ్లాక్‌బస్టర్



నిర్మాతలకు, దర్శకులకు పూర్తిగా సహకరించే మహేష్ బాబు లాంటి హీరోతో సినిమా చేయాలని ప్రతి ఒక్కరూ భావిస్తుంటారు. అయితే ఆచితూచి సినిమాలు చేస్తే మహేష్ బాబుతో కాంబినేషన్ సెట్ అవ్వాలంటే ఎంతో కష్టమని అందరికీ తెలిసిన విషయమే. ప్రస్తుతం రాజమౌళి దర్శకత్వంలో దుర్గా ఆర్ట్స్ పతాకంపై డాక్టర్ కె.ఎల్.నారాయణ నిర్మిస్తున్న పాన్ వరల్డ్ సినిమాలో నటిస్తున్నారు. ఈ సినిమా రెండు భాగాలుగా రాబోతోంది. గతంలో ఎంతోమంది దర్శకులు మహేష్ బాబును దృష్టిలో పెట్టుకొని కథలను రాసుకునేవారు. ఇప్పుడు కూడా అదే చేస్తున్నారుకానీ కొన్ని కథలను ప్రిన్స్ అంగీకరించడంలేదు. మారుతున్న కాలానికి అనుగుణంగా తీస్తారుఎందుకంటే కథల్లో క్యారెక్టర్ పరంగా ఆహార్యాన్ని మార్చుకోవాల్సి ఉంటుంది. తాను అలా మారితే ప్రేక్షకులు ఆదరించరని, ఇలా ఉంటేనే చూస్తారని చెప్పి తనదగ్గరకు వచ్చిన కథలకు ఏ హీరో అయితే బాగుంటాడో చెప్పి వారి దగ్గరకు పంపించేవారు. అయితే నిర్మాతలు కూడా ప్రిన్స్ తో సినిమాలు తీయాలని భావించేవారు. అందులో గీతా ఆర్ట్స్ అధినేత అల్లు అరవింద్ కూడా ఒకరు. ఎప్పటికప్పుడు ఆయన మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రేక్షకుల ఆలోచనలను పసిగడుతూ అందుకు అనుగుణంగా సినిమాలు తీస్తూ వస్తున్నారు. వాటితో హిట్ కొడుతున్నారు.

# అస్సలు తగ్గేదేలే డ్యాన్స్ షో.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే?



డ్యాన్స్ ప్రియులకు అదిరిపోయే న్యూస్. డ్యాన్స్ లవర్స్ ను ఉర్రూతలూగించిన డ్యాన్స్ ఐకాన్ సీజన్ 1 కు కొనసాగింపుగా డ్యాన్స్ ఐకాన్ సీజన్ 2 : వైల్డ్ ఫైర్ పేరుతో సిద్ధమైంది. ఫిబ్రవరి 14 రాత్రి 7 గంటలనుంచి ప్రముఖ ఓటీటీ ఫ్లాట్ ఫామ్ 'ఆహా' వేదికగా ప్రీమియర్స్ కు రెడీ అవుతోంది. ఈ షోకు ఓంకార్, జాతిరత్నాలు బ్యూటీ ఫరియా అబ్దుల్లా, ప్రముఖ కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్ హోస్టులుగా వ్యవహరించనున్నారు. ఈ మేరకు ఈ షో ఆదివారం అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ఒక్కో జడ్జి, మెంటార్ గ్రాండ్ గా ఎంట్రీ ఇచ్చారు. ఎనర్జిటిక్ డ్యాన్స్ పర్ఫామెన్స్, ఈళలు, కేరింతల మధ్య ఈ షో ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమంలో హోస్ట్ ఓంకార్ మాట్లాడుతూ.. డ్యాన్స్ ఐకాన్ సీజన్- 2 కేవలం డ్యాన్స్ కాంపిటీషన్ మాత్రమే కాదు.. ఇది ఓ అద్భుతమైన, అందమైన అనుభూతి. ఈ షోలో సీజన్ 1 కు మించిన ట్విస్టులు ఉంటాయి. అత్యద్భుతమైన డ్యాన్స్ పర్ఫార్మెన్స్ లు ఉండనున్నాయని తెలిపారు. ఈ సీజన్ వైల్డ్ రైడ్ గా సాగబోతోందని చెప్పారు. మరోవైపు ఫరియా అబ్దుల్లా మాట్లాడుతూ.. మనం ఇప్పటివరకూ చూసిన టాలెంట్ అసాధారణం. కంటెస్టెంట్లు అందరూ స్టేజీని వైల్డ్ ఫైర్ ను హీటెక్కించేందుకు రెడీగా ఉన్నారు. ఈ సీజన్ మరచిపోలేని ఘట్టంగా నిలవనుందని తెలిపారు. శేఖర్ మాస్టర్ మాట్లాడుతూ.. ఈ సీజన్ మరో లెవెల్ గా ఉండబోతోందన్నారు. ఈ డ్యాన్స్ పర్మామెన్స్ లు వ్యూయర్స్ అందిస్తాయని అన్నారు.

# నా బాడీలోని ప్రతీ పార్ట్ టచ్ చేసి ఎంజాయ్ చేస్తాను

## తమన్నా బోల్డ్ కామెంట్స్

హీరోయిన్ తమన్నా అందం రోజు రోజుకు పెరుగుతుందా అంటే అవుననే సమాధానం వస్తోంది. ఇటీవల ఫుల్ గ్లామర్ ట్రీట్‌తో ఈ పాల బుగ్గల సుందరి అదరగొడుతోంది. ఆమె తెలుగు సినిమాల్లో కనిపించి చాలాకాలం అయినప్పటికి తెలుగు స్టార్ హీరోయిన్స్ లిస్ట్‌లో తమన్నా పేరు ఇప్పటికి టాప్‌లోనే ఉంటోంది. తమన్నా క్రేజ్ ఏమాత్రం చెక్కు చెదరలేదు. ఇండస్ట్రీకి వచ్చి 20 ఏళ్లు కావస్తోన్న తమన్నాలో ఎటువంటి మార్పు లేదు. తమిళ, తెలుగు, హిందీ భాషల్లో నటించిన తమన్నా ఫుల్ పాపులారిటీని సంపాదించుకుంది. ముఖ్యంగా తమన్నా తెలుగు సినిమాల ద్వారానే బాగా ఫేమస్ అయింది. తెలుగు స్టార్ హీరోల అందరితోనూ నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. తమన్నా ప్రస్తుతం సినిమాల కన్నా వెబ్ సరీస్‌ల్లోనే ఎక్కువుగా నటిస్తోంది. తన తోటి హీరోయిన్లు కాజల్, నయనతార, రకుల్, సమంత వంటి వారంతా పెళ్లి చేసుకోగా, తమన్నా మాత్రం ఇంకా సినిమాల్లో నటిస్తునే ఉంది. ఆ మధ్య తమన్నాకు ఆఫర్లు తగ్గినప్పటికీ తిరిగి పుంజుకుని వరుస సినిమాల్లో నటిస్తోంది. ముఖ్యంగా బాలీవుడ్ సినిమాలతో పాటు, వెబ్ సిరీస్‌ల్లో నటిస్తూ బిజీగా హీరోయిన్‌గా మారిపోయింది. తమన్నా ఇటీవల కొన్ని ఐటం సాంగ్స్ చేసింది. జైలర్, స్త్రీ2 వంటి సినిమాల్లో ఐటెమ్ సాంగ్స్‌లో తన డ్యాన్స్, ఫిజిక్‌తో కుర్రకారుకు చెమటలు పట్టించింది. తమన్నా తాజాగా తన అందం గురించి చేసిన కామెంట్స్ నెట్టింట



వైరల్‌గా మారాయి. తమన్నా తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ..నా శరీరంలోని ప్రతీ పార్ట్‌ను టచ్ చేసి థ్యాంక్స్ చెబుతాను. అన్నింటినీ తట్టుకుని నా కోసం నిలబడుతున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతాను. నా శరీరాన్ని చూసుకుని నేను ఎంతో మురిసిపోతాను, ఆనందిస్తాను, ఆరాధిస్తానని చెప్పి బోల్డ్ కామెంట్స్ చేసింది తమన్నా. ప్రస్తుతం ఈ కామెంట్స్ నెట్టంట వైరల్‌గా మారాయి. ఇక తమన్నా విషయానికి వస్తే..ఆమె ప్రస్తుతం గాఢమైన ప్రేమలో ఉన్న విషయం అందరికి తెలిసిందే. బాలీవుడ్ నటుడు విజయ్ వర్మతో తమన్నా ప్రేమలో ఉంది. వీరిద్దరూ చాలా రోజుల నుంచి డేటింగ్‌లో ఉన్నారు. త్వరలోనే వీరిద్దరు పెళ్లి చేసుకోవడానికి రెడీ అవుతున్నారు. ఈ ఏడాది తమన్నా పెళ్లి చేసుకునే అవకాశం ఉంది.

# ప్రముఖ హీరో వీడియోలు లీక్.. పోలీసులకు హార్డ్ డిస్క్ అందజేసిన లావణ్య

కొన్ని రోజులుగా సైలెంట్ గా ఉన్న రాజ్ తరుణ్-లావణ్య వ్యవహారం మరోసారి హాట్ టాపిక్ గా మారింది. అయితే ఈ సారి రాజ్ తరుణ్ విషయంలో కాకుండా మస్తాన్ సాయి అనే వ్యక్తి దగ్గర ఏకంగా 300 వీడియోలు ఉన్నాయంటూ లావణ్య అతని బండారాన్ని బయటపెట్టింది. ప్రేమ, పెళ్లి పేరుతో యూట్యూబర్ మస్తాన్ సాయి అమ్మాయిలను లోబర్చుకుంటున్నాడని పోలీసులకు ఫిర్యాదు చేసింది. మొత్తంగా దాదాపు 300 వీడియోలను మస్తాన్ సాయి ఒక హార్డ్ డిస్క్ లో భద్రపరచగా.. దాన్ని ఆమె పోలీసులకు అందించి మస్తాన్ సాయిని అరెస్ట్ చేయించింది. లావణ్య ఇచ్చిన ఫిర్యాదుతో మస్తాన్ సాయి



దురాగతాలు వెలుగులోకి వచ్చాయి. తనపై కూడా అత్యాచారం చేసినట్లు ఆరోపించిన లావణ్య.. హార్డ్ డిస్క్ ఇవ్వనందుకు తనను చంపే ప్రయత్నం చేసినట్లు వివరించారు. మస్తాన్ సాయి హార్డ్ డిస్క్ లో ప్రముఖ హీరోకు సంబంధించిన వీడియోలు, వరలక్ష్మి టిఫిన్ సెంటర్ ఓనర్ ప్రభాకర్ రెడ్డి ప్రైవేటు వీడియోలు ఉన్నట్లు సమాచారం. ప్రముఖ హీరో మొబైల్ ఫోన్ ను మస్తాన్ సాయి హ్యాక్ చేసినట్లు తెలిసింది. ఎంతో మంది మహిళల కాల్ రికార్డింగ్స్, వాళ్లతో నగ్నంగా వీడియో కాల్స్ మాట్లాడిన వీడియోలు ఆ హార్డ్ డిస్క్ లో ఉన్నట్లు సమాచారం. లావణ్యపై అత్యాచారం చేస్తూ మస్తాన్ సాయి ఆ వీడియోను రికార్డ్ చేశాడని, తన వీడియోలు తెలుస్తోంది.

# నిర్మాత కేపీ చౌదరి ఆత్మహత్య



హైదరాబాద్ : ప్రముఖ నిర్మాత కేపీ చౌదరి (కృష్ణప్రసాద్) ఆత్మహత్య చేసుకున్నారు. కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న కేపీ చౌదరి గోవాలో బలవన్మరణానికి పాల్పడ్డారు. గోవాలోని ఆయన ఇంటి నుంచి వాసన వస్తుండటతో స్థానికులు నేడు ఫిర్యాదు చేశారు.. దీంతో పోలీసులు వెళ్లి చూసేసరికి ఆయన నిర్జీవంగా కనిపించారు. దీంతో పోలీసులు ఆత్మహత్య కేసు నమోదు చేసుకున్నారు. కబాలి నిర్మాతగా కేపీ చౌదరి పూర్తి పేరు కృష్ణప్రసాద్ చౌదరి. 2016లో సినీ రంగంలోకి ప్రవేశించాడు. సూపర్ స్టార్ రజినీకాంత్ నటించిన కబాలి సినిమా తెలుగు వర్షన్‌కు ఆయన నిర్మాతగా వ్యవహరించారు. పలు తెలుగు, తమిళ సినిమాలకు డిస్ట్రిబ్యూటర్‌గా పనిచేశారు. సర్దార్ గబ్బర్ సింగ్, అర్జున్ సురవరం, సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు వంటి పలు సినిమాలకు డిస్ట్రిబ్యూటర్‌గా పనిచేశారు. అయితే నిర్మాతగా మారిన తర్వాత కేపీ చౌదరికి కలిసి రాకపోవడంతో గోవాలో ఓమ్ పబ్‌ను స్టార్ట్ చేశాడు. అక్కడ కూడా లాస్ రావడంతో తనకు ఉన్న పరిచయాలతో సెలబ్రెటీలకు డ్రగ్స్ విక్రయాలు చేయడం మొదలుపెట్టారని అప్పట్లో వార్తలు వచ్చాయి . హైదరాబాద్‌లోని వరలక్ష్మీ టిఫిన్స్ డ్రగ్స్ కేసులోనూ కేపీ చౌదరి నిందితుడిగా ఉన్నారు.

# జూనియర్ ఎన్టీఆర్‌కు బాగా ఇష్టమైన పవన్‌కల్యాణ్ సినిమా



యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం హిందీలో వార్2 చేస్తున్నారు. దీనికి అయాన్ ముఖర్జీ దర్శకుడు. యష్ రాజ్ ఫిలింస్ పతాకంపై ఆదిత్య చోప్రా దీన్ని భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఈ సినిమా ఈ ఏడాది ఆగస్టు 15వ తేదీన విడుదల కాబోతోంది. దీనిపై అంచనాలు భారీగా ఉన్నాయి. హిందీలో మార్కెట్ ను విస్తృతం చేసుకోవాలని భావిస్తున్న ఎన్టీఆర్ తెలుగు సినిమాలతోపాటు నేరుగా హిందీ సినిమాల్లో కూడా నటించాలని నిర్ణయించుకున్నాడు. ఈ సినిమా పూర్తయిన తర్వాత ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో డ్రాగన్ సినిమా చేయనున్నాడు. దీనికి సంబంధించిన అన్ని పనులు పూర్తయ్యాయి. షూటింగ్ ప్రారంభించడమే తరువాయి. రుక్మిణి వసంత్ కథానాయికగా నటిస్తోంది. వచ్చే ఏడాది సంక్రాంతి సందర్భంగా జనవరి 9వ తేదీన విడుదల చేయబోతున్నారు. ఈ ఏడాది ఆ రెండూ విడుదల కాబోతున్నాయిఅలాగే పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు. తన పనితీరుతో అధికారులను హడలెత్తిస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లోను అవినీతి పరులను వదిలిపెట్టేది లేదని, వైసీపీ హయాంలో అక్రమాలకు పాల్పడినవారి వివరాలు తీరాల్చిందే అని స్పష్టం చేస్తున్నారు.

# చైతూపై శోభిత ఫైర్.. పెళ్లయిన కొద్దిరోజులకే ఏమైంది?

అక్కినేని యువసామ్రాట్ నాగచైతన్య, డ్యాన్సింగ్ క్వీన్ సాయిపల్లవి జంటగా నటిస్తున్న చిత్రం తండేల్. ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా ఫిబ్రవరి 7న విడుదలకు సిద్ధంగా ఉంది. చందూ మొండేటి ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. పాన్ ఇండియా స్థాయిలో రూపొందిన ఈ చిత్రం తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో రిలీజ్ కానుంది. గతంలో ఎన్నడూ చేయని సరి కొత్త పాత్రలో చైతూ, డీగ్లామర్ లుక్స్‌లో సాయి పల్లవి కనిపించనున్నారు. దేవి శ్రీ ప్రసాద్ ఈ చిత్రానికి మ్యూజిక్ అందించారు. అయితే నిన్నరాత్రి జరిగిన తండేల్ ప్రీ- రిలీజ్ ఈవెంట్ లో నాగ చైతన్య తన వ్యక్తిగత విషయాలను పంచుకున్నారు. మాట్లాడేందుకు స్టేజీపైకి వచ్చిన చౌతూకు యాంకర్ సుమ ఓ టాస్క్ ఇచ్చింది. తండేల్ మూవీలోని ఏ సాంగ్ ను కానీ డైలాగ్ కానీ మీ భార్యకు డెడికేట్ చేస్తారు?.. అని అడగ్గా.. బుజ్జితల్లి పాటను తన సతీమణి శోభితకు డెడికేట్ చేస్తానని చెప్పుకొచ్చారు. శోభితను ఇంట్లో ముద్దుగా "బుజ్జితల్లి" అని పిలుస్తాను. ఆ పేరు శోభితకు ఎంతో ప్రత్యేకం. తండేల్ మూవీలోని బుజ్జితల్లి సాంగ్ ను తనకు అంకితం చేస్తున్నాను. అయితే బుజ్జితల్లి అనే



పదాన్ని పాటలో వాడటంపై శోభిత ఫుల్ సీరియస్ అయింది." అని చైతూ తన వ్యక్తిగత విషయాలను చెప్పుకొచ్చాడు. మరోవైపు దర్శకుడు చందూ మొండేటి మాట్లాడుతూ.. "శోభిత- చైతూ మ్యారేజ్ ఈవెంట్ లో పాల్గొన్నప్పుడు నా నిక్ నేమ్ బుజ్జితల్లి అని శోభిత నాతో చెప్పింది. అదే పదాన్ని ఇక్కడ వాడామని అన్నారు.

సమంతతో విడాకుల అనంతరం చైతూ- శోభిత డేటింగ్ వార్తలు వైరల్ అయ్యాయి. ఆగస్టు 8, 2024లో వీరిద్దరూ నిశ్చితార్థం చేసుకున్నట్లు అక్కినేని నాగార్జున తెలిపారు.
డిసెంబర్ 4, 2024లో వీరి వివాహం అన్నపూర్ణ స్టూడియోస్ లో సంప్రదాయ పద్ధతిలో జరిగింది.
తండేల్ కథ ఇదే..శ్రీకాకుళం జిల్లా డి మత్స్యలేశం గ్రామంలో జరిగిన సంఘటనల ఆధారంగా ఈ చిత్రం రూపొందింది.
వేటకు వెళ్లిన పలువురు మత్స్యకారులు పాకిస్థాన్ కోస్ట్ గార్డుకు చిక్కి రెండేళ్లు జైలు శిక్ష అనుభవించిన స్టోరీ లైన్?పై ఈ సినిమా రూపొందింది. ఫిబ్రవరి 7న ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఈ సినిమా గురించి దర్శకుడు చందూ ఓ ఆసక్తికర విషయం షేర్?చేశాడు. ఈ చిత్రంలో ఓ సీక్వెన్స్?ను చిత్రీకరించేందుకు ఏకంగా రూ.18కోట్లు ఖర్చు చేశారట.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861